ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్







# యుగశక్తి గాయత్రి

ఓం వందే భగవతీం దేవీం శ్రీరామంచ జగద్గురుం
పాదపద్మే తయోః శ్రిత్వా ప్రణమామి ముహుర్ముహుః

ప్రఖర ప్రజ్ఞ

సజల శ్రద్ధ


సంకల్పం - సంరక్షణ
వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత
**శ్రీరామ శర్మ ఆచార్య**
శక్తి స్వరూపిణి
**మాతా భగవతీ దేవి శర్మ**

ప్రధాన సంపాదకులు
**డాక్టర్ ప్రణవ్ పండ్యా**
సంపాదక మండలి
డాక్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణ
ముక్కామల రత్నాకర్
డి.వి.ఆర్.మూర్తి
సాధన నరసింహాచార్య
శ్రీమతి లక్ష్మీరాజగోపాల్

సంపుటి 17 - సంచిక 08
**జనవరి 2013**
**విడిప్రతి రూ॥ 12.00**
**సం॥ చందా రూ॥ 120**
**3 సం॥ చందా రూ॥ 350**
**10 సం॥ చందా రూ॥ 1116**

పత్రిక చందా మనీ ఆర్డర్ ద్వారా కాని, డ్రాఫ్టు ద్వారా కాని పంపవలసిన చిరునామా
**"శ్రీ వేదమాత గాయత్రీ ట్రస్టు"**
**గాయత్రీ చేతనా కేంద్రము**
హెచ్.పి. రోడ్, మూసాపేట,
అశ్విని హౌస్ దగ్గర,
హైదరాబాదు - 500 018.


## క్రొత్త సంవత్సర నూతన సంభావనలు

క్రొత్త సంవత్సరములో జరుగబోయేవన్నీ క్రొత్తగానే ఉంటాయి. వేగంగా తిరిగిపోయే కాలచక్రము ప్రతిరోజు లెక్కలేనన్ని పరిస్థితులకు, సంఘటనలకు, ప్రక్రియలకు జన్మనిస్తుంది. ఇదంతా ఎంత వేగంగా ఆశ్చర్యం గొలిపేలా ఉంటుందంటే వీనిని చూచి విశ్లేషకులు విస్మయులౌతున్నారు. నిపుణులు నివ్వెరపోతున్నారు.

ఇది ప్రారంభము మాత్రమే! ప్రక్రియ సుదీర్ఘమైనది. ఎన్నో సంవత్సరాల వరకూ జరుగుతూనే ఉంటుంది. సరుకులతో నిండిన రైలుపెట్టెలవలె విప్లవాలు ఒకదాని తరువాత ఒకటి వచ్చాయి. చూస్తూ ఉండగానే పాతకాలపు చెత్తాచెదారాన్ని తమతోపాటు తీసుకుపోయాయి. ఈ సత్యాన్ని మనమే కాదు, యావత్ ప్రపంచము వీక్షించింది, సాక్షీభూతంగా నిలిచింది. వర్తమానం స్వచ్ఛమైన సుగంధభరితమైన భవిష్యత్తును నిర్మించుటలో నిమగ్నమై ఉన్నది. ప్రబలమైన, ప్రచండమైన అసురీశక్తులు ఎన్ని ఎదురైనా సరే కాలచక్రము వాటినన్నింటిని కాలరాచివేస్తున్నది.

ఈనాడు అసురీ శక్తులు (రాక్షస ప్రవృత్తులను) ఇంకా తలెత్తుతున్నాయి. వాటిని తక్షణమే నిర్మూలించటం కన్నా మరొక మార్గం లేదు. అప్పుడే విశ్వమానత్వము క్రొత్త చరిత్రను సృష్టించగలదు. కాలచక్రము యొక్క తీవ్ర వేగం నుండి జన్మించబోయే క్రొత్త సంభావనలు విశ్వపటములో ఆశ్వర్యము కలిగించే మార్పులను కలుగజేస్తాయి. ఈ క్రొత్త సంభావనలు చరిత్రకే కాదు, భూగోళానికే క్రొత్తదనాన్ని తేగలవు!

ఈ విశిష్టమైన సమయములో మహాకాలుని యొక్క సేవకులు, సహచరుల బాధ్యత కూడా విశిష్టంగానే ఉంటుంది. నిర్మాణాత్మకమైన తమ పనులను తీవ్రమైన రీతిలో వేగవంతము చేయటమేగాక, ప్రస్తుత కాలములో కఠోరమైన తపస్సాధనలను చేయటం ద్వారా ప్రచండమైన ఆత్మబలమును సంపాదించుకొనవలసి ఉంటుంది. ఆత్మబల సంపన్నులు, తపోధనులైన వారి ఆత్మలు మాత్రమే ప్రస్తుత కాలములో అంతరిక్షములో ఘనీభూతమవుతున్న అలజడులను తమ అంతశ్చేతనత్వములో అనుభూతి చెందగలవు. తద్వారా క్రొత్త సంవత్సరపు నవీన సంభావనలను సాకారము చేయుటలో తమ వంతు సహకారమును అందించగలవు.


పత్రిక అందనివారు మరియు పత్రికకు సూచనలు, సలహాలు ఇవ్వదలచినవారు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
**ఫోన్ : 040-23700722, 9949111175, 9440769798**


నమ్మకం అనేది ప్రతి మనిషిలో కొద్దో గొప్పో ఉంటుంది. దానిని పెంచుకోవాలి

# విషయ సూచిక


1. **సంపాదకీయం :** క్రొత్త సంవత్సర నూతన సంభావనలు 1
2. **విషయసూచిక-సద్గురు వచనామృతం :** అత్యాశయే దుఃఖానికి మూలం 2
3. **వేదమంత్రం :** రైతులకు మంచి స్థానం కల్పించాలి 3
4. **గాయత్రీ విద్య - 28 :** తన్మాత్ర సాధన-2 4
5. **గాయత్రీ చిత్రావళి - 7 :** ఉద్ధరించే మాత 6
6. **బాలల భవితకు బంగారుబాట - 33 :** అంతా మనమంచికే 7
7. **పరమపూజ్య గురుదేవుల సుదీర్ఘయాత్ర - 7 :** ఛపకో కి సేవ 8
8. **మస్తిష్కమే కల్పవృక్షం - 4 :** మస్తిష్కం ఒక విద్యుత్ బ్యాటరి 13
9. **యుగనిర్మాణ యోజన :** మహాకాలుని గీత-సత్సంకల్పాలు - 1 16
10. **రిపబ్లిక్ డే ప్రత్యేకం :** సాంస్కృతిక ఏకత్వమునకు చిహ్నం 18
11. **మనం - మన ఆరోగ్యం :** రోగాలకు మించిన శత్రువులు ఈ మందులే 22
12. **2013లో విశ్వమానవాళికి మహాకాలుని మలి పిలుపు** (సెంటర్‌స్ప్రెడ్ పేజి) 26
13. **జీవన విజ్ఞానం :** మనిషి హీనుడు కాడు ప్రచండ శక్తి సంపన్నుడు! 29
14. **అంతరిక్ష విజ్ఞానం :** అంతరిక్ష గ్రహాల ప్రభావం 32
15. **ఆదిశక్తి యొక్క లీలా కథలు - 31 :** సాధనకు శత్రువులైన కుసంస్కారములు నశించిపోవాలి 34
16. **బోధ కథ :** సార్థకమైన బ్రాహ్మణత్వం 37
17. **బోధ కథ :** మూడు ప్రశ్నలు 39
18. **కఠోపనిషత్తు :** భారతీయులు - అమరత్వం 40
19. **మానవ మస్తిష్కం - నేటి కంప్యూటర్** 43
20. **పూజ్య గురుదేవుల అమృతవాణి :** దేవతల రహస్యం-2 45
21. **నా వారితో నా మాట :** రండి, ఈ జ్యోతిని ఇంటింటికి తీసుకువెళ్దాం 49
22. **ఆరోగ్యమే మహాభాగ్యం-26 :** హోమియో వైద్య సేవ 51
23. **వార్తలు :** రాష్ట్రంలో జరిగిన వివిధ కార్యక్రమాలు 52




## సద్గురు వచనామృతం

### అత్యాశయే దుఃఖానికి మూలం

ప్రపంచంలో పరిమితులకు లోబడి అందరికి తినటానికి, త్రాగటానికి, ధరించటానికి, కప్పుకోవటానికి పలు విధముల శారీరిక కోరికలు తీరటానికి, సాధనాలన్నీ పుష్కలంగా ఉన్నాయి. ఎవరికి ఏ వస్తువుకు లోటు లేదు. జీవించటానికి ఆధారమైన వస్తువులు పుష్కలంగా ఉన్నాయి. ఎవరి వాటా ఎంత ఉన్నదో, ఎవరి అదృష్టం ఎంత వ్రాయబడి ఉన్నదో అది అతనికి ఇవాళో, రేపో ఖచ్చితంగా లభిస్తుంది. మరొకరి అదృష్టంలోని ధనాన్ని, సంతానాన్ని, సంపదను, భూమిని, ఐశ్వర్యాన్ని, గౌరవాన్ని, సమృద్ధిని ఎవరు అతని నించి లాక్కొనలేరు. షరతేమిటంటే-మనం మన పని చేస్తుండాలి. శ్రమించడంలో నిర్లక్ష్యం తగదు. సోమరులం కాకూడదు. ఉచితంగా డబ్బు వచ్చిపడాలని కోరుకోకూడదు. సమాజం మనకు అప్పగించిన పనిని కర్తవ్యంగా భావించి కఠోర పరిశ్రమతో, సహకారంతో పూర్తి చేస్తూ ఉండాలి. మన అవసరాలు తీరగా మిగిలిన ధనం, వస్తుజాలం భగవంతునివి అని భావించి వాటిని సమాజంలోని అవసరమున్న ఇతరులకు దానం ఇచ్చుట శుభప్రదం. అవసరాన్ని మించి ధనాన్ని మొదలైన వాటిని కూడబెట్టేవారు, ఇతరులను దోపిడి చేసేవారు మోక్షాన్ని పొందలేరు. వారు తృష్ణ అనే మాయాజాలంలోపడి అశాంతితో ఉంటారు.

ప్రపంచంలోని విషయ వాసనలలో మునిగిన వ్యక్తి పొందే దుఃఖానికి అంతే లేదు. ఒక అవసరం పూర్తైన తరువాత రెండవది దాని తరువాత మూడవది, నాలుగవది, అనంతమైన తృష్ణలు వేల సంఖ్యలో చిన్న-పెద్ద, మంచి-చెడు కోరికలు అతని శాంతిని, సుఖాన్ని, సంతులనాన్ని భంగం చేస్తూనే ఉంటాయి. ఇంద్రియాలకి ఎప్పుడు సంతృప్తి కలుగదు. వాసన ఎప్పుడు తృప్తి చెందదు. అత్యాశయే దుఃఖానికి మూలం.

*- అఖండజ్యోతి, మార్చి, 1956*

*అనువాదం: సత్యనారాయణ గుప్తా*

## పండుగలు

| | |
|---|---|
| **జనవరి 2013** | |
| 01-01-2013 | ఆంగ్ల సంవత్సరాది |
| 14-01-2013 | సంక్రాంతి |
| 26-01-2013 | రిపబ్లిక్ దినోత్సవం |
| **ఫిబ్రవరి 2013** | |
| 15-02-2013 | వసంత పంచమి |
| 17-02-2013 | రథ సప్తమి |

**ఆత్మ విమర్శ భయం అనే రోగానికి ఔషధం**

వేద మంత్రం

# రైతులకు మంచి స్థానం కల్పించాలి

**నిరాహావాన్కృణోతన సం వరత్రా దధాతమ ।**
**పిబ్బా హా అవత ముద్రిణం వయం సుషేకమను పక్షితమ్॥**
**- ఋగ్వేద 10/101/5**

**భావార్థం :** భూమి మీద ఉదరపోషణ చేసేవారు రైతులు. వారికి సమాజంలో గౌరవస్థానం లభించాలి. చదువుకొన్న వ్యక్తులే మంచి రైతులు కాగలరు.

**సందేశం :** పరమేశ్వరుడు ప్రతి ఒక్క ప్రాణికి పుట్టటానికి ముందే, పొట్ట నిండటానికి ఏర్పాటు చేసి ఉంచాడు. మొట్టమొదట తల్లిపాలు లభిస్తాయి. జీవితాంతం మనుష్యుని పొట్ట నింపటానికి, అన్నం పండించటానికి భగవంతుడు తన ప్రతినిధిగా రైతును నియమించాడు. ఈ రైతే మన అన్నదాత, పరమేశ్వరుడు. గోధుమ, శనగలు, బియ్యం, పప్పులు మాత్రమే కాక పుష్టికరమైన పండ్లు, వనస్పతులు, ఔషధులకు పనికొచ్చే వేరులు, మూలికలు ఉత్పత్తి చేస్తున్నాడు. రైతు శ్రమ వలననే పశువులకు మేత, మనకు నెయ్యి, పాలు లభిస్తున్నాయి. రైతు తన తపస్సు, సాధనల ద్వారా మన కోసం అన్నం, పండ్లు, ఔషధాలు, జలము, వాయువు, పశువులు, ధనము, సుఖసంపత్తులను భూమాత నుండి ప్రాప్తించు కుంటున్నాడు. అతడే మన ప్రాణశక్తి, జీవనాధారము, ప్రజా పాలకుడు. అతడి స్థానము ఏ విధంగాను భగవంతుని కంటే తక్కువ కాదు. అతడి సహకారము లేకుండా ప్రపంచంలో ఏ పని నెరవేరదు.

అటువంటి రైతుకు సమాజంలో సర్వశ్రేష్ఠ స్థానం లభించాలి. జనక మహారాజు స్వయంగా పొలంలో నాగలితో దున్ని రైతును గౌరవించాడు. కానీ నేటి వ్యవస్థలో అందరికంటే అధికంగా రైతు దోపిడి చేయబడుతున్నాడు. నడుం విరిగేంత శ్రమ చేసినా రైతు తన పొట్టకూడా నింపుకోలేకపోతున్నాడు. ఇలా ఎందుకు జరుగుతున్నది? మనం మర్యాదలను, నాగరిక కర్తవ్యాలను నెరవేర్చుటలో అయిష్టత చూపిస్తున్నాము. నిజం ఏమిటంటే నేడు మన ఆలోచనలు కలుషితమైనాయి. స్వార్థం, మాయ, మోహం, లోభం తెరలను దాటి మనం ఏమీ చూడలేకపోతున్నాము.

రైతులు వెనుకబడి ఉండటానికి కారణం విద్య లేకపోవడమే, ఒకరికొకరు సహకరించుకొనుట, ఎదుటివారి అనుభవాల నుండి లాభం పొందుట, ప్రాకృతిక వనరుల సముచిత సదుపయోగము - ఇవన్నీ మంచి వ్యవసాయానికి అవసరము. వర్ష జలాన్ని వృధాగా పోనివ్వకుండా కాపాడి, తగిన విధంగా నిల్వ ఉంచితే, భూమి పచ్చదనాన్ని కాపాడవచ్చు.

బ్రాహ్మణులు, విద్వాంసుల కర్తవ్యమేమంటే వారు రైతులకు తగిన మార్గదర్శకత్వం చేయాలి.

★★★

## నా ఇల్లు

ఇల్లు కట్టటానికి కావలసిన సరంజామ పోగు చేయటానికి మన జీవితమంతా వెచ్చిస్తుంటాము, కానీ మన అసలు ఇంటిని మరచిపోతున్నాం. మన ధ్యాస, శ్రద్ధాసక్తులన్నీ ఈ సిమెంటు, ఇటుక, ఇసుకతో నిర్మితమయ్యేడి అశాశ్వత మృణ్మయ ఇంటిపై ఉంచి, చేతనతో నిర్మింపబడిన చిన్మయమైన మన అసలు ఇంటిని మరచిపోయాము.

ఒకసారి నది ఒడ్డున ఇసుకలో కొంతమంది పిల్లలు ఇసుకతో ఇళ్ళను నిర్మించుటలో తలమునకలై ఉన్నారు. నా ఇల్లు బాగుందంటే, నాది బాగుందని పోటీపడుతూ, వాదులాడుకొనుచున్నారు. వాదులాటలో ఎదుటివాని ఇంటిని కూల్చుట జరిగి, దెబ్బలాటదాకా పోతున్నారు. ఇంతలో సంధ్యా సమయమయింది. చుట్టూ చీకట్లు కమ్ముకుంటున్నాయి. ఒక్కసారిగా పిల్లలకు తమ అసలు ఇళ్ళు జ్ఞప్తికి వచ్చాయి. వెంటనే అన్నీ సర్దుకుని అప్పటివరకు పంచుకున్న మమకారాన్ని త్రెంచుకొని ఆ ఇసుక ఇళ్ళను వీడి, అసలు ఇంటిముఖం పట్టారు. దీనినంతా సమీపాన ఉండి తదేకంగా ఒక ముని పుంగవుడు గమనిస్తూ ఉన్నాడు. ఒక్కసారిగా ఆ ముని పుంగవుని మదిలో వయస్సు మీరిన పెద్దలు తమ ముదిమిలో కూడా ఇసుక ఇళ్ళ వంటి ఈ భౌతిక సంపదలకై నాది, నాది అని తీవ్ర మమకారాన్ని పెంచుకొని, ఒకరితో ఒకరు కొట్లాడుకొనుట మెదిలింది. పిల్లలకి సూర్యాస్తమయం అవగానే వాళ్ళకి వాళ్ళ ఇళ్ళు గుర్తుకు వచ్చాయి. కాని ప్రౌఢులకు జీవిత సంధ్యాసమయం వచ్చినప్పటికి పరలోకంలో ఉన్న వారి ఇళ్ళు జ్ఞాపకం రావు. ఎక్కువ మంది ఇహలోక ఇళ్ళనే నీది, నాది అంటూ వదిలి వేస్తారు. పరలోకంలో ఉన్న తమ ఇళ్ళను ఎవరు గుర్తించలేరో, వారు వయస్సు మళ్ళినవారైనప్పటికి చిన్న పిల్లల కంటే అమాయకులు.

- ప్రజ్ఞాపురాణం నుండి

**ఆందోళన వలన ఏ ఉపయోగం ఉండదు**



## గాయత్రీ విద్య-28

# తన్మాత్ర సాధన-2

**రస సాధన:** ఏ పండు మీకు అత్యంత రుచిగా ఉంటుందో దానిని సాధన కొరకు తీసుకోవాలి. మీకు మామిడి పండు ఇష్టమయితే ఐదు మామిడిపండు ముక్కలు తీసుకోవాలి. ఒక ముక్కను జిహ్వా అగ్ర భాగాన ఒక నిమిషం వరకు ఉంచుకుని ఆ రుచిని స్మరించు కోవాలి; ఎలా అంటే మామిడి పండు ముక్క అక్కడి లేకపోయినా ఆ రుచి అలా ఉండిపోవాలి. రెండు నిమిషాలలో ఆ అనుభవం తగ్గిపోతుంటుంది. అప్పుడు రెండో ముక్కను నాలుక మీద ఒక నిమిషం ఉంచుకుని దానిని తీసివేసి మామిడి పండు రుచిని అనుభవంలోనికి తెచ్చుకోవాలి. ఇలా ఐదుసార్లు చేయడానికి 15 నిమిషాలు పడుతుంది.

నెమ్మది నెమ్మదిగా వస్తువును నాలుకమీద పెట్టే సమయమును తగ్గించాలి, వస్తువు ఏమీ లేకుండా దాని రసమును (రుచిని) అనుభవంలోనికి తెచ్చుకొనే సమయం పెంచుకోవాలి. కొంత కాలం తర్వాత ఏ వస్తువును కూడా నాలుక మీద పెట్టుకోకుండానే కేవలం భావనతో కావలసిన వస్తువు యొక్క రసాస్వాదన చేయవచ్చు. రససాధనలో ఒకే పండును ఒక వారం వరకు ప్రయోగించాలి.

శరీరమునకు అవసరమైన రసములన్నీ కావలసినంతగా ఆకాశంలో తిరుగుతుంటాయి. ప్రపంచములో ఎన్ని పదార్థములు ఉన్నాయో వాటి కొంత అంశ వాయురూపంలోను, కొంత ద్రవ రూపంలోను, కొంత ఘనంగాను ఉంటుంది. అన్నమును మనం ఘన పదార్థముగానే చూస్తాము. భూమిలోను, జలంలోను అది పరమాణు రూపంగా ఉంటుంది. ఆకాశంలో అన్నం యొక్క వాయు అంశం ఎగురుతూ ఉంటుంది. సాధన యొక్క సిద్ధి అయినప్పుడు ఆకాశంలో ఎగురుతూ తిరిగే అన్నమును మనోబలం ద్వారా, సంకల్ప శక్తి యొక్క ఆకర్షణ ద్వారా లాక్కుని కడుపులోకి తీసుకోవచ్చు. ప్రాచీన కాలంలో ఋషులు, దీర్ఘకాలం వరకు అన్నం, నీరు తీసుకోక తపస్సు చేస్తుండేవారు. వారు ఈ సిద్ధి ద్వారా ఆకాశం నుండే కావలసిన ఆహారమును ప్రాప్తించుకునే వారు. అందువల్ల అన్నం, నీరు లేకుండానే జీవించేవారు, వారి పనులు నిర్వహించుకునేవారు. ఈ సాధన ద్వారా సాధకులు బహు మూల్యమైన పౌష్టిక పదార్థములను, ఔషధులను, స్వాదిష్ట రసములను తమ సాధనా బలం ద్వారానే పొందగలరు. ఇంతేగాక ఇతరుల కొరకు ఆ వస్తువులను ఆకాశం నుంచి ఉత్పన్నం చేసి ఇవ్వగలరు.

**గంధ సాధన:** నాశిక యొక్క అగ్ర భాగమున త్రాటకం చేయుట ఈ సాధనలో ఆవశ్యకము. రెండు నేత్రములతో నాశిక అగ్రభాగంపై త్రాటకం చేయడం కుదరదు. అందువలన ఒక నిమిషం కుడి కంటితో, ఒక నిమిషం ఎడమ కంటితో చేయాలి. కుడి కంటికి ప్రాధాన్యత ఇచ్చి నాశిక యొక్క కుడి భాగమును తరువాత ఎడమ కంటికి ప్రాధాన్యత ఇచ్చి నాశిక యొక్క ఎడమ భాగమును గంభీర దృష్టితో చూడాలి. మొదట్లో ఒక్కొక్క నిమిషం చేస్తూ మెల్లమెల్లగా 5-5 నిమిషముల వరకు పెంచవచ్చును. ఈ విధంగా త్రాటకం చేయడం వలన నాశిక యొక్క సూక్ష్మ శక్తులు జాగృతం అవుతాయి.

ఇలా త్రాటకం చేసిన తరువాత ఏదైనా మంచి సువాసన గల అందమైన పుష్పాన్ని తీసుకోండి. దానిని నాశిక దగ్గర ఒక నిమిషం ఉంచుకుని నెమ్మది నెమ్మదిగా వాసనను ఆఘ్రాణించాలి. ఆ వాసనను గుర్తుంచుకోవాలి. ఇప్పుడు ఆ పువ్వును తీసివేసి, ఆ పువ్వు లేకుండానే దాని వాసనను రెండు నిమిషములు స్మరించుకోవాలి. దాని తర్వాత ఇంకొక పుష్పమును తీసుకుని ఇదే విధంగా చేయాలి. ఒకే రకమైన ఐదు పువ్వులతో 15 నిమిషాల పాటు ఈ ప్రయోగం చేయాలి. కనీసం ఒక వారం పాటు ఒకే పువ్వును ఇలా ప్రయోగించాలి.

ఏదైన అందమైన పుష్పాన్ని గంధ సాధన కొరకు తీసుకోవచ్చు. వేర్వేరు పుష్పములకు వేర్వేరు గుణములు ఉంటాయి. **గులాబి-ప్రేమోత్పాదకం; మల్లె-బుద్ధివర్ధకం; సంపెంగ-సౌందర్యదాయకం; బంతి-ఉత్సాహం; గన్నేరు-ఉష్ణం; ప్రొద్దు తిరుగుడు - ఓజస్సు వర్ధిని.** ప్రతి పుష్పంలోను ఎన్నో సూక్ష్మ గుణములు ఉంటాయి. ఏ పుష్పాన్ని ధ్యానించినట్లయితే దాని గుణములు వారిలో పెరుగుతాయి.

హవనం గంధ యోగమునకు సంబంధించినది. ఏ పదార్థం యొక్క సూక్ష్మ ప్రాణశక్తిని పొందాలనుకుంటే దానిని విధి పూర్వకంగా హవనం చేయాలి. ఇలా చేయడం వల్ల దాని స్థూల రూపం తగలబడిపోతుంది. కాని సూక్ష్మరూపంలో వాయువుతో నలుప్రక్కల వెదజల్లబడి దగ్గరగా ఉన్న వ్యక్తుల ప్రాణశక్తిలో

**మనిషి జీవితానికి భగవంతుడిచ్చే అతి గొప్ప వరం ప్రశాంతత**

అభివృద్ధి చెందుతుంది. సుగంధభరితమైన వాతావరణంలో అనుకూలమైన ప్రాణశక్తి అధికమవుతుంది. దానిని నాశిక ద్వారా ప్రాప్తించుకున్న అంతఃకరణం ప్రసన్నమవుతుంది.

గంధ సాధన వల్ల మనస్సు యొక్క ఏకాగ్రత పెరుగుతుంది, అంతేగాక భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను తెలుసుకోగలిగే శక్తి పెరుగుతుంది. నాశిక ద్వారా సాధన చేసే స్వరయోగం కూడా గంధ సాధన యొక్క ఒక శాఖ.

### స్పర్శ సాధన:

1. ఐస్ ముక్క లేదా ఏదైనా చల్లని వస్తువును శరీరముపై ఒక నిమిషం ఉంచి, తరువాత దానిని తీసివేసి రెండు నిమిషములు ఆ శీతలత్వమును అనుభవంలోనికి తెచ్చుకోవాలి. భరించగలిగి నంతగా ఒక రాతిని వేడిచేసి దానిని తాకి ఆ అనుభూతిని పొందుతున్నట్లుగా భావన చెయ్యాలి. ఫ్యాన్ గాలి, నున్నటి కంచు గోళమును లేదా పత్తితో చేసిన ఉండను స్పర్శించి తరువాత ఆ స్పర్శను భావన చెయ్యడం ఈ రకమైన అభ్యాసములోకి వస్తుంది. బ్రష్‌తో రుద్దడం, ఇనుప గోళమును ఎత్తడం వంటి అభ్యాసములు – ఈ రకమైన భావనలు చెయ్యవచ్చు.

2. ఒక సమతల ప్రదేశంలో బహు మెత్తని దూది పరుపుపై పడుకుని ఆ కోమలత్వమును యొక్క స్పర్శను, సుఖానుభూతిని పొందాలి. తరువాత కటిక నేలపై పడుకుని పరుపు మీద పడుకున్నప్పుడు లభ్యమైన ఆ కోమల స్పర్శను, సుఖానుభూతిని అనుభవంలోకి తెచ్చుకోవాలి. మరల పరుపు మీద పడుకుని కటిక నేల యొక్క కఠోర స్పర్శను భావన చెయ్యాలి. ఈ విధంగా విభిన్న పరిస్థితులలో విభిన్న వాతావరణముల భావన వలన తితీక్ష సిద్ధి కలుగుతుంది. స్పర్శ సాధన సఫలమయినప్పుడు శారీరిక కష్టములను నవ్వుతూ సహించే శక్తి లభిస్తుంది.

స్పర్శ సాధన వలన తితీక్ష సిద్ధి కలుగుతుంది. చలి, వేడి, వర్షం, దెబ్బలు, కురుపులు, మొదలైన వాటివలన శరీరానికి కష్టం కలుగుతుంది. దీనికి కారణము చర్మంలో వ్యాపించి ఉన్న జ్ఞాన తంతువులు (నరములు). ఈ నరములు చిన్న పెద్ద దెబ్బలను, కష్టములను మస్తిష్కం వరకు తీసుకెళ్తాయి. ఆ విధంగా మస్తిష్కానికి బాధ తెలుస్తుంది. కొకైన్ (cocain) ఇంజక్షన్ ఇచ్చి ఈ జ్ఞాన తంతువులను (nerves) శిథిలం చేస్తే ఆపరేషన్ చేసినా నొప్పి తెలియదు. కొకైన్ ఇంజక్షన్ ఇస్తే శరీరానికి హాని కలుగుతుంది. కాని స్పర్శ సాధన ద్వారా ప్రాప్తించిన జ్ఞాన తంతు నియంత్రణ శక్తి ఏ రకమైన హాని కలిగించదు. ఇంతేగాక నాడీ సంస్థానం యొక్క అనేక వికారములను దూరం చెయ్యగలదు. శారీరిక కష్టముల బాధను తెలియనివ్వదు.

భీష్మ పితామహుడు ఉత్తరాయణ సూర్యుడు వచ్చేదాక కొన్ని నెలలు బాణములతో చిల్లులు పడిన శరీరంతో వేచి ఉన్నాడు. ఆ బాధతో ఆయన ఏమి అరవలేదు. అక్కడ ఉన్నవారికి పెద్ద పెద్ద గూఢమైన విషయముల గురించి ఉపదేశం ఇచ్చాడు. ఆయన తితీక్షను సిద్ధింప చేసుకున్నాడు. కనుక అలా చేయగలిగాడు. మనకు కనుక ఒక ముల్లు లేదా సూది గుచ్చుకుంటే ఎంతో బాధ కలుగుతుంది.

జీవితం సఫలం గావించుకొనుటకు మనస్సును ఆజ్ఞాను వర్తిగా చేసుకోవడం అత్యంత అవసరం. దృష్టి కోణం ఆధ్యాత్మిక మైనదైనా, భౌతికమైనదైనా, ప్రవృత్తులు పారమార్థికమైనదైనా, స్వార్థపరమైనవైనా మనస్సుపై నియంత్రణ చాలా అవసరం. విశృంఖలమైన, చంచలమైన, అవ్యవస్థితమైన మనస్సు వల్ల ఈ లోకములోగాని, పరలోకంలోగాని, లభించేది ఏది ఉండదు. మనో నిగ్రహం ప్రతి వ్యక్తికి అవసరమే.

మానసిక అవ్యవస్థను దూరం చేసుకుని, మనోబలం ప్రాప్తి కొరకు ఇవ్వబడిన ఈ సాధనలు అత్యంత ఉపయోగకరమైనవి, సరళమైనవి, సులభమైనవి. ధ్యానం, త్రాటకం, జపం, తన్మాత్ర సాధనల వల్ల మనస్సు యొక్క చంచలత్వం దూరమవుతుంది. చమత్కారమైన సిద్ధులు కూడా లభిస్తాయి. పాశ్చాత్యయోగుల మెస్మరిజంలో చేసే సాధనలకన్నా భారతీయ యోగ పద్ధతిలో చేసే సాధనలకు ద్విగుణీకృత లాభములు కలుగుతాయి.

వశంలో ఉన్న మనస్సు వంటి మిత్రుడు వేరే ఉండదు. అది ప్రాపంచిక, ఆత్మికమైన రెండు అద్భుతమైన లాభములను నిరంతరం ప్రదానం చేస్తూనే ఉంటుంది. మానవ జీవనం ధన్యమవుతుంది. సురలోకములో ఉన్న కల్పవృక్షం క్రింద కూర్చుంటే కోరికలన్నీ తీరుతాయని చెప్తారు. మృత్యులోకంలో (భౌతిక జగత్తులో) వశంలో ఉన్న మనస్సే కల్పవృక్షము. దీనిని ప్రాప్తించుకొనుట పరమ సౌభాగ్యం. దీనితో అనంతమైన ఐశ్వర్యం యొక్క ఆధిపత్యం ప్రాప్తించినట్లు అర్థం చేసుకోండి.

నియంత్రణ లేని మనస్సు అనేక ఆపదలకు నిలయం. అగ్ని ఎక్కడ ఉంటే ఆ స్థానాన్ని మండిస్తుంది. ఏ దేహంలో సంయమం లేని మనస్సు ఉంటుందో దానిలో నిరంతరం విపత్తులు, కష్టములు, ఆపదలు కలుగుతూనే ఉంటాయి. అందువల్లనే ఆధ్యాత్మిక విద్యా విద్వాంసులు మనస్సును వశం చేసుకునే సాధనలను అత్యంత మహత్త్వపూర్ణమైనవిగా భావించారు. గాయత్రి యొక్క మూడవ ముఖం మనోమయకోశము. ఈ కోశమును సువ్యవస్థితముగా ఉంచుకొనుట మూడవ బంధనమును విప్పుకోవడమే, ఆత్మోన్నతికి మూడవ కక్ష్యము దాటడమే.

★★★

**మనిషి తన ప్రశాంతతను చేజేతులా పాడుచేసుకుంటున్నాడు**

గాయత్రీ చిత్రావళి - 7

# ఉద్ధరించే మాత




జీవితంలో కష్టాలకు, ఇబ్బందులకు కొరత లేదు. మనుష్యునికి రాబోయే రోజుల్లో కష్టాలు వస్తూనే ఉంటాయి. వీటిలో కొన్ని బాధలు వదిలించుకొనుట అసాధ్యమని అనిపిస్తాయి. మనుష్యుడు తన కొద్దిపాటి సామర్థ్యమును పరిస్థితుల భయంకరత్వముతో పోల్చుకొన్నప్పుడు ధైర్యము జారిపోతుంది. కళ్ళముందు నిరాశతో కూడిన అంధకారము కన్పిస్తుంది. ప్రపంచములో సహాయపడేవారు ఎవరు కనపడరు. భయంకర పరిస్థితులు తొలగేదారి కనపడదు. అటువంటి పరిస్థితులలో ఎవరైనా హృదయపూర్వకంగా మాతను పిలిస్తే, మొసలిబారి నుండి గజరాజును రక్షించుటకై వట్టి చేతులతో పరుగెత్తి వెళ్ళిన భగవంతునివలె, సహాయం చేయుటకు మాత తప్పక వస్తుంది. ద్రౌపది మానం కాపాడుటకు చీర ఇచ్చే శక్తి మాత వద్ద ఉన్నది.

ప్రపంచమును భవసాగరమని అన్నారు. దానిలో అదును చూచి ఒడిసిపట్టుకునేందుకు సిద్ధంగా ఉన్న మొసళ్ళు, తిమింగలాలకు కొదవలేదు. అవకాశం దొరకగానే కాలు పట్టేసుకొని, బొట్టు బొట్టు రక్తం పీల్చేస్తాయి. ఈ మహామొసళ్ళ నుండి రక్షించుకునే ప్రయత్నం మనుష్యులు చేస్తారు. అనేకసార్లు తమ ప్రాణరక్షణ కూడా చేసుకుంటారు. ఒక్కొక్కసారి చేతులు, కాళ్ళు వాచిపోతాయి. నిరాశ, కింకర్తవ్య విమూఢత ఆవరిస్తాయి. అటువంటి స్థితిలో మాత కరుణ మనలను మునిగి పోకుండా కాపాడుతుంది. ఆమె భుజాలలో ఎంత సామర్థ్యము ఉన్నదంటే భవసాగరము నుండి తన భక్తులను తేలికగా బయట పడవేయగలదు, మొసళ్ళు తిమింగలాల నుండి వారి ప్రాణాలను కాపాడగలుగుతుంది.

మనుష్యుని బలము పరిమితము. దానితో అతడు కొంత వరకు పనిచేయగలడు, ఏదోకొంత సాఫల్యము పొంద గలుగుతాడు. కానీ అతనికి గాయత్రీ మహాశక్తి బలము ప్రాప్తిస్తే, రాముని కృపతో లంకను నాశనం చేసిన వానరులవలె అతని సాహసము, బలము అనేక రెట్లు పెరిగి దుస్తరము, కఠినము అనదగిన పని స్వల్ప ప్రయత్నంతో సులువుగా అయిపోతుంది. దేవి ప్రసన్నమై స్వయంగా తనను ఒడిలోకి తీసుకున్నదని, ఆపదల నుండి కాపాడిందని అతనికి అనుభవ మవుతుంది.

ఉద్ధరించేటటువంటి మాత, తన భక్తులను మునిగి పోనివ్వదు. ఆమె శరణుజొచ్చిన వారినందరిని ఒడ్డుకు చేరుస్తుంది. ఆమె శరణాగతికి మించి, సంసార సాగరము నుండి సులువుగా తరింపచేసే మార్గము మరొకటి లేదు. ఎవరు మాత యొక్క చేయి గట్టిగా పట్టుకున్నారో వారు పతనపు గోతిలోకి పడరు, వారు ఒడ్డుకే చేరుకుంటారు.

*- అనువాదం : డా॥ తుమ్మూరి*

**మంచి భావనలు స్థిరంగా ఉన్నవారు ఎంతో ఎత్తుకు ఎదుగుతారు**



## బాలల భవితకు బంగారు బాట-33

# అంతా మన మంచికే

రాజు, మంత్రీ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ ఉన్నారు. వారి సంభాషణ ఖడ్గం త్రిప్పడంలో పద్ధతుల మీదికి పోయింది. చెప్పిన దానికన్నా చేసి చూపడమే మేలు అనిపించింది రాజుకు. గట్టిగా చప్పట్లు చరిచాడు. భటుడు రాగానే ఒక ఖడ్గం తెప్పించాడు. ఈ మధ్య రాజు ప్రాచీన గ్రంథాలను తిరగవేశాడు. వాటిల్లో ఖడ్గం త్రిప్పే పద్ధతులు చదివాడు. అవన్నీ ఒక్కొక్కటే త్రిప్పి చూపిస్తున్నాడు. పొరపాటున ఖడ్గం కాలిమీద పడింది. కాలిబొటన వ్రేలు తెగి అల్లంత దూరంలో పడిపోయింది. రాజు జరిగిన పొరపాటుకు తనను తాను నిందించుకుంటున్నాడు. తెగిన వ్రేలును చూసుకుని బాధపడుతున్నాడు. రాజవైద్యుడు వచ్చి రక్తం తుడిచి కట్టుకట్టాడు.

మంత్రి రాజును ఓదార్చాలని విచారించకండి మహారాజా! ఏది జరిగినా "అంతా మన మంచికే జరుగుతుంది" అన్నాడు. అసలే బాధతో ఉన్న రాజుకు బాగా కోపం వచ్చింది. "వేలు తెగి నేను బాధపడుతుంటే మంచికే జరిగిందంటావా" మంత్రిని జైలులో పెట్టిస్తానని బెదిరించాడు. "పరవాలేదు మహారాజా! అంతా మన మంచికే. అలాగే పెట్టించండి అన్నాడు. ఆ మాటతో రాజు గారి కోపం రెట్టింపు అయింది. "ఇంత అహంకారమా! అని హుంకరిస్తూ తక్షణమే జైలులో పెట్టించాడు.

తర్వాత ఆరుమాసాలు గడిచాయి. అడవి మృగాలు బాగా పీడిస్తున్నాయని ప్రజలు మొరపెట్టుకున్నారు. రాజు తన కర్తవ్యంగా వేటదుస్తులు ధరించాడు. మందీ మార్బలంతో వేటకు బయలు దేరాడు. మధ్యాహ్నం దాకా అందరూ వేటాడారు. ఇంతలో పెద్దగాలి దుమారం వచ్చింది. సైన్యమంతా అటూ ఇటూ చెదిరిపోయింది. కొద్దిసేపటికి గాలిదుమారం తగ్గింది. రాజు బాగా అలసిపోయాడు. మెల్లగా ఒక చెట్టు కిందకు చేరి నిద్రపోయాడు. మంచి నిద్రలో ఉండగా కొందమంది అడవి మనుషులు అటుగా వచ్చారు. మంచి వయసులో ఉన్న యువకుడిని చూశారు. ఈతనిని కొండ దేవరకు బలి ఇవ్వవచ్చని సంబరపడ్డారు. నిద్రలో ఉన్న వాడి కాళ్ళు చేతులు బంధించారు. "ఆతనికి శుభ్రంగా స్నానం చేయించి బలికి సిద్ధం చేయండి" అని ఆజ్ఞాపించాడు. పాపం రాజు ఏమీ చేయలేక నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయాడు.

అడవి మనుషులు రాజుకు స్నానం చేయిస్తూ ఉంటే ఒక పాదానికి వ్రేలు తెగిపోయిందని చూశారు. వెంటనే తమ దొరకు తెలియచేశారు. "వికలాంగుడు బలికి పనికి రాడు. కొండదేవరకు కోపం వస్తుంది. ఎక్కడి నుండి తెచ్చారో అక్కడే వదిలి రండి" అన్నాడు. వారు అలానే చేశారు. కొద్దిసేపటికి సైనికులు రాజును వెతుక్కుంటూ వచ్చారు. జరిగిందంతా చెప్పాడు రాజు. అందరూ ఆనందంగా రాజ్యానికి తిరిగి వెళ్ళారు. అప్పుడు రాజుకు మంత్రి మాటలు గుర్తుకు వచ్చాయి. వెంటనే జైలు నుండి మంత్రిని విడిపించి రప్పించాడు. జరిగిందంతా వివరించాడు.

"మంత్రివర్యా! మీ మాటలు నిజమే అయ్యాయి. ఆనాడు వ్రేలు తెగడం వల్లనే ఈనాడు ప్రాణాలతో తిరిగి వచ్చాను. నిజమే, ఒప్పుకుంటున్నాను. అది సరే మిమ్మల్ని జైలులో పెట్టించినప్పుడు కూడా "అంతా మనమంచికే" అన్నారు కదా! అది మీకెట్లా మంచి దయింది?" అని ప్రశ్నించాడు.

"అక్షరాలా నాకు మంచే జరిగింది. మహారాజా! మీరు నన్ను జైల్లో పెట్టించకపోతే నేను కూడా మీ వెంట వేటకు వచ్చి ఉండేవాడిని. ఎక్కడకు వెళ్ళినా నేను మీ వెంటే ఉంటానని మీకు తెలుసు కదా! వాళ్ళు మనలనిద్దరినీ బంధించి తీసుకుని వెళ్ళేవారు. నాకు అన్ని అవయవాలు బాగానే ఉన్నాయి. మిమ్మల్ని కాకపోతే నన్ను బలి ఇచ్చేవారు. ఇప్పుడు చెప్పండి. జరిగిందంతా మన మంచికే కదా! అంటూ తడుము కోకుండా సమాధానం ఇచ్చాడు. రాజు మంత్రి సమయస్ఫూర్తిని, అచంచల విశ్వాసాన్ని రాజు మెచ్చుకున్నాడు, తగిన బహుమానం ఇచ్చి సత్కరించాడు.

విన్నారు కదా! బాలలూ! ఈ సృష్టిలో ఎన్నెన్నో మంచి-చెడులు జరుగుతూ ఉంటాయి. భగవంతుడు ఏది చేసినా మరేదో ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకునే చేస్తూ ఉంటాడు. మంచి జరిగితే పొంగిపోవడం, చెడు జరిగితే కుంగిపోవడం సరి అయిన పద్ధతి కాదు. ఏది జరిగినా మంచికే అనుకోవాలి మరి.

*కం॥ పరమేశుని అనుమతితో*
*జరిగిన యేకార్యమైన చక చక శుభముల్*
*జరిపించుననుచు మనమున*
*మరి మరి నమ్మంగవలయు మహిలో బాలా*

– మధుర కవయిత్రి,
పొన్నూరు హైమవతీ శాస్త్రి

**జీవితంలో బ్యాలెన్స్‌డ్‌గా (సమంగా) ఉండటం నేర్చుకోవాలి**



## పరమపూజ్య గురుదేవుల సుదీర్ఘయాత్ర-7

# భపకో కి సేవ

పండిత రూపరామ్ పాఠశాలలో చదవడం, వ్రాయడం బాగా నేర్చుకున్న తర్వాత శ్రీరామ్ మనసులో దాన్ని నలుగురికి పంచాలనే ప్రవృత్తి ఉదయించింది. మాలవ్యాజీ తనకు ఉప నయనం చేసిన తర్వాత శ్రీరామ్ మిగతా పిల్లలకు జపం, ధ్యానం నేర్పడం ప్రారంభించారు. అలాగే చదవడం, వ్రాయడం కూడా ఇతరులకు నేర్పాలనే కోరిక అతడిలో పెల్లుబికింది. తండ్రిగారి నుండి శాస్త్రాలు, సంస్కృతము నేర్చుకున్న తర్వాత శ్రీరామ్‌కు కొంత సమయము మిగిలేది. ఆ సమయంలో అతడు గ్రామంలోని చావిడికి వెళ్లేవాడు. అక్కడ ఎవరో ఒకరు ఉండేవారు. నలుగురైదుగురు చేరితే లోకాభిరామాయణం సాగేది. ఏదైనా చదివి వినిపించమని శ్రీరామ్ వారిని అడిగేవాడు. కొద్దిగా అక్షర జ్ఞానం ఉన్నవారు, కొద్దోగొప్పో చదువు వచ్చినవారు అలా చదివి వినిపించేవారు. చదువురానివారు మౌనం వహించేవారు. మీరు ఎందుకు చదవడం లేదు? చదువు రాకపోతే నేర్చుకోవచ్చు కదా అని శ్రీరామ్ వారిని అడిగేవాడు. ఇప్పుడు చదువుకుని ఏమిలాభం? వయస్సు గడచిపోయింది. జీవితం ఇంకా కొద్దో గొప్పో మిగిలి ఉంటే, అదీ ఇలాగే గడచిపోతుంది – అనే సమాధానం వచ్చేది.

**విద్యా వితరణ (విద్యా దానం):**

నిరాశ కలిగించే ఈ జవాబు విని శ్రీరామ్ మొదట్లో దాన్ని ఖండించలేదు. అయితే, అందరు అదే జవాబు చెప్పేసరికి ఒక రోజున శ్రీరామ్ చదువు గురించి చర్చించకుండా ఇలా అన్నాడు – "ఊరి బయట ఒక గుహలో నేను ధ్యానం చేసుకొనేవాడిని. ఆ గుహలో ఖజానా పాతిపెట్టబడి ఉన్నది". ఖజానా మాట వినగానే అక్కడ ఉన్న వ్యక్తులందరి కళ్ళు విప్పారాయి. ఆధ్యాత్మికత పట్ల ఆ బాలకుని అభిరుచి గురించి, అతడి సాధన గురించి అందరికి తెలుసు. కనుక అతడి మాటల మీద ఎవరికి అప నమ్మకం కలగలేదు. అతడు ఏదో నవ్వులాటకు ఆ మాట చెపుతున్నాడని వారు దాన్ని కొట్టి పారేయనులేదు. వారిలా అడిగారు. "ఆ ఖజానాను వెలికి తీయడానికి ఏం చేయాలి?" శ్రీరామ్ దానికిలా జవాబిచ్చాడు. "మీరు ఆ ఖజానాను ఏమి చేసుకుంటారు? మీ వయస్సు గడచిపోయింది కదా. కొద్దోగొప్పో మిగిలితే అదీ ఇలాగే గడచిపోతుంది కదా".

శ్రీరామ్ చెప్పిన జవాబు ఆ వయోజనులకు అర్థం కాలేదు. వారు శ్రీరామ్‌తో అలా కాదు. ఖజానాను ఏ వయస్సులో అయినా ఉపయోగించవచ్చు కదా!" అని అన్నారు. శ్రీరామ్ దానికి సమాధానంగా "ఆ ధనాన్ని పొందాలంటే మీరు విద్యా ధనాన్ని సంపాదించాలి. మీరు చదువుకుంటే ఆ ధనాన్ని పొందే విధానం మీకు బోధపడుతుంది" అని అన్నారు. శ్రీరామ్ ఇలా నచ్చచెప్పిన తర్వాత వారు చదువుకోవడానికి ఒప్పుకున్నారు. ఆ తర్వాత కొందరు ఆ గుహలో వెతికారని, అందులో ఒక బండరాయి క్రింద దాచబడ్డ బంగారు నగలు వారికి దొరికాయని చెపుతారు. ఆ నగలు దాంధూ అనే బందిపోటు దొంగ లూటీ చేసి దాచుకున్నవైనా కావచ్చు. ఏది ఏమైనా శ్రీరామ్ ఆ వయోజనులలో కొందరికి చదువు చెప్పాడు. చదువుతో పాటు కొన్ని చౌపాయిలు (తులసీ రామాయణం పద్యాలు) నేర్పాడు.

అతడు వయోజనులలో శ్రద్ధావులైన కొందరికి జపం గురించి చెప్పాడు. **"నోటితో జపం చేయడం కన్నా వ్రాత ద్వారా జపం చేయడం వల్ల జీవుడు తరిస్తాడు. వ్రాత ద్వారా జపించడం వల్ల లభించిన శక్తితో సాధకుడు రాళ్ళను సైతం తరింపజేస్తాడు. లిఖిత రూపంలో జపం చేసేవారి వాణి అమోఘం అవుతుంది. వారి శాపాలు, వరాలు నిజం అవుతాయి".**

శ్రీరామ్ చేపట్టిన మొట్టమొదటి సామాజిక అనుష్ఠానం ఇది. ఒకటిన్నర సంవత్సరాలలో అతడు సుమారు 40 మందికి చదవడం, వ్రాయడం నేర్పాడు. ప్రాథమిక పరీక్షలలో ఉత్తీర్ణులు కాగలిగేటంతగా పలువురికి విద్య లభించింది.

ఆవల్‌ఖేడా చిన్న పల్లెటూరు. గ్రామంలో ఉన్నవారంతా ఒకరికొకరు బాగా తెలిసిన వారే. ఏ కుటుంబంలో ఎంత మంది ఉన్నారు? వారి బంధువులు ఎక్కడెక్కడ ఉన్నారు? ఎవరి పూర్వీకుల ప్రత్యేకత ఏమిటి? ఏ ఇంటికి ఎవరు ఎప్పుడు వచ్చారు? ఇవన్నీ అందరికి తెలిసేవి. ప్రజలు ఒకరి కష్టసుఖాలను మరొకరితో పంచుకునేవారు. తమలో తాము ముడుచుకుని కూర్చునే ప్రవృత్తి 20వ శతాబ్దపు 70వ దశకం తర్వాతనే ప్రబలింది. అంతకు ముందు ప్రజలు ఒకరి కష్టాలలో మరొకరు ఆదుకునే వారు. ఆవల్‌ఖేడాలో కూడా ఇలాంటి సత్ప్రవృత్తులు ఉండేవి. వీటితో పాటు దురాచారాలు ఉండేవి. కులాల మధ్య హెచ్చుతగ్గులు, అంటరానితనం, ఈ దురాచారాలలో ముఖ్యమైనవి. విచిత్రమైన, అర్థం కాని పరిస్థితి అది. ప్రజలు వెనుకబడ్డ కులాల వారిని

**ఇతరుల మీద విసుగు వారిని నీకు దూరం చేస్తుంది**

ద్వేషించేవారు కారు. వారి సుఖదుఃఖాల గురించి పట్టించుకునేవారు. కానీ వారిని దూరంగా ఉంచేవారు. వివాహాది శుభకార్యాలకు వారిని పిలిచేవారు. కానీ వారిని దూరంగా ఉంచి తమలో కలియనిచ్చేవారు కాదు. వారికి విడిగా స్వాగతం పలికి, వేరుగా కూర్చోబెట్టేవారు. అందరితో కాక, భోజనాలకు వేరే పంక్తి ఏర్పాటు చేసేవారు. అదే విధంగా వీడ్కోలు పలికేవారు.

వెనుకబడ్డ కులాల ప్రజలు కూడా ఒక విధంగా ఈ స్థితికి అలవాటు పడిపోయారు. వారు ఉన్నత కులాలవారి పేటలకు వెళ్ళేవారు కాదు. ఒకవేళ వెళ్ళవలసి వచ్చినా చెప్పులు, మేజోళ్ళు చేతిలో పుచ్చుకుని వెళ్ళేవారు. తలవంచుకువెళ్ళేవారు. టోపి లేక తలపాగాని తీసి చేతిలో పుచ్చుకుని వెళ్ళేవారు. అగ్రకులాల వారిని తాకడం అటుంచి, తమ నీడ సైతం వారి మీద పడకుండా చూచుకునేవారు. అగ్రకులాల వారు కూడా నిమ్న కులాల వారు తమను తాకకుండా, వారి నీడ తమ మీద పడకుండా, ఉదయమే వారి ముఖం చూడవలసి రాకుండా చూచుకునేవారు. ఈ ఆచార వ్యవహారాలకు ప్రజలు అలవాటు పడిపోయారు.

జనం ఒత్తిడికి లొంగి ఈ దురాచారాలను పాటించేవారో తమకు తాముగా పాటిస్తున్నారో తేల్చిచెప్పడం కష్టంగా ఉండేది. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఒక విషయం అర్థమయ్యేది – ఉన్నత కులాల వారు ఈ దురాచారాలను అలవాటు చేశారని. నిమ్నకులాల వారు ఎవరైనా సవర్ణులను తాకితే వారు శిక్ష అనుభవించవలసి వచ్చేది. ఈ శిక్ష కొట్టడం నుండి, పని నుంచి తొలగించడం వరకు ఉండేది. నిమ్న కులాల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండేది. వారి బ్రతుకుదెరువు ఉన్నత కులాల వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండేది. ఆ దయా దాక్షిణ్యాలు కరువై పని లేకపోతే వారి జీవితం దుర్భరంగా తయారయ్యేది.

**ఛపకోకి సేవ:**

వారిలో ఎవరికైనా రోగం వచ్చినప్పుడు జీవించడం కూడా దుర్భరం అయ్యేది. 1923 నాటి సంఘటన. ఆవల్‌ఖేడా గ్రామానికి ఓ మూల, వాస్తవానికి గ్రామానికి బయట, నాలుగైదు గుడిసెలు ఉండేవి. ఆ గుడిసెలలో జమాదార్, డోమ్ కులాలకు చెందిన నిమ్న కులాలవారు ఉండేవారు. ఆ వైపుకు ఎవరూ వెళ్ళేవారు కారు. ఆ దళిత బస్తికి చెందిన ఛపకో అనే ఒక స్త్రీ భవంతికి పాచిపని చేయడానికి వచ్చేది. పెద్దవాళ్ళు ఆమెను పేరు పెట్టి పిలిచేవారు. పిల్లలు అత్తా అని, అమ్మా అని పిలిచేవారు. ఛపకో ప్రతిరోజు క్రమం తప్పకుండా సవర్ణుల ఇళ్ళకు వచ్చేది. జబ్బు చేసినా నాగా పెట్టేది కాదు. ఒకటి రెండు రోజులు నాగా పెడితే ఆ ఇళ్ళవాళ్ళు నానా తిట్లు తిట్టేవారు. పని నుండి తొలగిస్తామని బెదిరించేవారు. ఈ భయం వల్ల జ్వరంతో ఉన్నా ఆ దళిత స్త్రీలు నాగా పెట్టేవారు కారు. ఎవరికైనా తీవ్రంగా జబ్బు చేస్తే, వారికి బదులు మరొకరు వెళ్ళేవారు.

ఛపకో జబ్బు పడడం ఎవరు చూడలేదు. తలనొప్పిగా ఉన్నదన్న మాట సైతం ఆమె నోటి నుండి వచ్చేది కాదు. ఒక రోజున ఛపకో పనికి రాలేదు. సాయంత్రం వరకు చూచారు. ఆమె రాలేదు, మరునాడు రాలేదు. ఇరుగు పొరుగు ఇళ్ళకు రాలేదు. నాలుగైదు రోజులు గడిచాయి. తనకు బదులుగా మరొకరిని పంపడానికి ఛపకో ఇంటిలో మరెవ్వరు లేరు. ఆమెకు జబ్బు చేసిందని ఎవరూ ఊహించలేదు. ఆమెకు బదులు మరొకరిని పెట్టుకోవాలని ఇంట్లో అనుకున్నారు. ఆ మాట శ్రీరామ్ చెవిన పడింది. ఛపకో అమ్మకు జబ్బు చేసి ఉండవచ్చని అతడికి అనిపించింది. ఆమెకు మందు ఇప్పించాలని తాయిజీతో అన్నాడు. ఇంటి ఆనవాయితి ప్రకారం, గ్రామం ఆనవాయితి ప్రకారం ఆమె వస్తే మందు ఇప్పించవచ్చునని అన్నది. జబ్బు నయమయితే కదా ఆమె రాగలిగేది. మందు ఇవ్వకుండా జబ్బు ఎలా నయమవుతుంది – అని శ్రీరామ్ అన్నాడు. ఆమె జబ్బు పడిందని ఎందుకు అనుకోవాలి? ఆమె ఊరు వదలి వెళ్ళిపోయి ఉండవచ్చు కదా – అని మరొకరు వెంటనే వ్యాఖ్యానించారు.

శ్రీరామ్‌కు ఆ వ్యాఖ్యానంలో ఉపేక్షా భావం కనిపించింది. అతడి మనసు అందుకు అంగీకరించలేదు. ఎందుకో కాని ఆమె జబ్బు పడిందని అతడికి తోచింది. మనం ఏమి చేయాలని అతడు తన మిత్రులను అడిగాడు. ఆమె ఇంటికి వెళ్ళి విషయం తెలుసుకోవాలన్న తన అభిప్రాయం వారికి చెప్పాడు. "మనం వాళ్ళ ఇంటికి ఎలా వెళతాం? వెళితే ఇంటిలో చావగొడతారు" – అని ఒక మిత్రుడు వెంటనే అన్నాడు. వెళితే మనలను మన ఇళ్ళలోకి రానివ్వరని మరో మిత్రుడు అన్నాడు. "ఇది మనవల్ల అయ్యేపని కాదు. పెద్దవాళ్ళు ఎవరైనా వెళ్ళి సంగతేమిటో కనుక్కోవాలి" అని మూడవ మిత్రుడు అన్నాడు. మిత్రులంతా ఏదో ఒక సాకు చెప్పి ఛపకో ఇంటికి వెళ్ళకుండా తప్పుకున్నారు.

శ్రీరామ్ ఆ విషయం ఇంక ఎవరితోను ప్రస్తావించలేదు. ఒంటరిగా ఛపకో అమ్మ ఉండే బస్తీకి బయలుదేరాడు. చెత్తకుప్పలు దాటుతూ, మురుగు కాలువలు దూకుతూ ఆ గుడిసెల వద్దకు చేరుకున్నాడు. ఆ నాలుగైదు గుడిసెలలో ఏది ఛపకో అమ్మదో కనుగొనడం అతడికి కష్టం కాలేదు. ఆ ఇంటి గుమ్మం ముందు నిలబడి కేక వేశాడు. లోపల నుండి జవాబు రాలేదు. తడిక తొలగించి లోపలికి చూచాడు. ఛపకో అమ్మ చాప మీద సొమ్మసిల్లి పడిఉంది. అడుగుల చప్పుడు విని ఆమె కళ్ళు తెరచింది.

**విసుగు వల్ల ఏ లాభం ఉండదు**

శ్రీరామ్‌ను చూచి గాబరా పడింది. లేవడానికి ప్రయత్నించింది. కాని లేవలేక పోయింది.

లేచే ప్రయత్నంలో తిరిగి వెనుకకు పడిపోతూ ఇలా అన్నది – "ఇక్కడి ఎందుకు వచ్చావు? ఇంట్లో తెలిస్తే దెబ్బలు పడతాయి". శ్రీరామ్ ఆ మాట వినిపించుకోలేదు. చెయ్యి వేసి చూచాడు. జ్వరం తీవ్రంగా ఉంది. అరచేతులు చూడాలని అనిపించింది. ఇంటిలో ఎవరికైనా జ్వరం వస్తే అరచేతులు, నాలుక చూడడం అతడికి గుర్తు వచ్చింది. అరచేతుల్లో పుండ్లు ఉన్నాయి. వాటి నుండి దుర్వాసన వస్తోంది. చీము కారుతోంది. పుండ్ల వల్ల జ్వరం వచ్చి ఉండవచ్చు.

నీకేం భయం లేదు. నేను వెళ్ళి మందు తెస్తాను – అని శ్రీరామ్ అన్నాడు. ఆమె జవాబిచ్చేలోగా గుడిసె నుండి వెలికి వచ్చాడు. ఆసుపత్రి అక్కడికి చాలా దూరం. గుడిసె నుండి బయటికి వచ్చి, ముందుగా పొరుగింటి నుంచి నీళ్ళు తెచ్చి ఆమె చేత త్రాగించాడు. పరుగున తిరిగి వెళ్ళి కట్టు కట్టే వస్తువులతో కొద్ది నిమిషాలలో వచ్చాడు. ఉతికిన బట్టతో పట్టీ తయారు చేశాడు. దానితో కట్టు కట్టాడు. ఎర్రటి మందు తెచ్చి ఆమె చేత త్రాగించాడు. ఆమె కళ్ళు అరమూత పడ్డాయి. మందు కన్నా సేవ, సానుభూతి మరింతగా పని చేశాయి. ఆమెకు నిద్ర వస్తోంది. మళ్ళీ వస్తానని చెప్పి శ్రీరామ్ వెళ్ళిపోయాడు.

మరునాటి చికిత్సకు ఏమి ఏర్పాట్లు చేయాలి? ఈ విషయాన్ని మనసులో తర్కించుకుంటూ శ్రీరామ్ భవంతికి చేరాడు. గుమ్మం వద్దనే చిన్నాన్న నిలబడి ఉండడం చూచాడు. ఆయన చేతిలో కలశం ఉంది. శ్రీరామ్ రాగానే, ఆయన ఆ కలశం నుండి నీళ్ళు తీసుకుని, దాన్ని రెండు చేతులతో నింపుకుని, మూడు సార్లు శ్రీరామ్‌పై చల్లారు. గుమ్మం బయటే స్నానం చేయమని అతడికి చెప్పాడు. బట్టలను అంతకు ముందే అక్కడ ఉంచారు. స్నానం చేసిన తర్వాత శ్రీరామ్ ఆ బట్టలు కట్టుకున్నాడు. విడిచిన బట్టలు అక్కడే వదలివేశాడు. ఈ శుద్ధీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత శ్రీరామ్ ఇంటిలోకి వచ్చాడు. అతడు ఇదంతా ఎందుకని అడగలేదు. అయినా ఇలా అన్నాడు – "గంగా జలంతో పాటు మరికొన్ని జతల బట్టలు ఇక్కడ ఉంచే ఏర్పాటు చేయండి". అతడిలో పశ్చాత్తాపం లేదు. అతడు క్షమించమని అడగలేదు. సంజాయిషి ఇవ్వలేదు. దానికి బదులు ఈ మాటలు విని ఇంటిలోని వారు కలత చెందారు. శ్రీరామ్ మరోమాట కూడా చెప్పాడు. ఛపకో అమ్మ జబ్బు నయమయే వరకు నేను రోజు అక్కడికి వెళతానని ఈ మాటలో కవ్వింపు లేదు. వ్యంగ్యం లేదు. దృఢ నిశ్చయం కానవస్తోంది. ఈ జవాబుతో అతడి మీద తిట్ల వర్షం కురిసింది. ఆ రోజు ఉపవాసం ఉండాలని అతడికి చెప్పారు.

తిట్లకు, దండనకు, ఒత్తిడికి శ్రీరామ్ లొంగలేదు. అతడు మరునాడు ఆకలితోనే సేవ చేయడానికి ఛపకో ఇంటికి వెళ్ళాడు. పుండ్లకు మందు రాసి, పట్టీ వేసి, త్రాగే మందు ఇచ్చి ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటి ముందు ఆగిపోయాడు. తాఈజీ అతడిని చూచింది. ఆమె మనసు రోదిస్తోంది. కానీ, ఆచారానికి విరుద్ధంగా నడచే సాహసం చేయలేకపోయింది. ఆవిడ స్నానానికి ఏర్పాట్లు చేసింది. పినతండ్రి తన నిర్ణయం వినిపించారు. ఛపకో ఇంటికి వెళ్ళడం మానకపోతే శ్రీరామ్ ఇంటి లోపలికి రావడానికి వీలు లేదు. ఇంటి బయట ఉన్న గదిలో ఉండాలి. అతడు అక్కడే మట్టి పాత్రలలో భోజనం చేయాలి. ఇంటికి వచ్చిన బంధువర్గం ఈ నిర్ణయాన్ని సమర్థించింది.

చేసిన సేవకు అపురూప ప్రాయశ్చిత్తం ఇలా సాగింది. తాఈజీ మట్టి పాత్రలలో రొట్టెలు, పప్పు, కూర ఉంచింది. శ్రీరామ్ ఆ భోజనం చూచాడు. రెండు రొట్టెలు, పప్పు, కూర తీసుకన్నాడు. ఛపకో ఇంటికి వెళ్ళాడు. ఛపకోను లేపి, ఆమె చేత రొట్టెలు తినిపించాడు. తన చేతితో భోజనం పెడుతున్న శ్రీరామ్, భోజనం చేస్తున్న ఛపకో – ఇద్దరు ఆనంద పరవశులైనారు. ఆ తర్వాత శ్రీరామ్ ఇంటికి తిరిగి వచ్చాడు. తనకు కేటాయించిన బయటి గదిలో భోజనం చేశాడు. రోజంతా ఆ గది నుంచి బయటకు రాలేదు. బయటకు వెళితే ఏమి ప్రయోజనం ఉండదు. శ్రీరామ్ దళితుల గుడిసె వద్దకు వెళుతున్నాడని, దళిత స్త్రీకి మందు పట్టీ వేస్తున్నాడని ఊళ్లో అందరికి తెలిసింది. అస్పృశ్యతా దోషం అతడికి చుట్టుకున్నది. కనుక ఎవ్వరు అతడితో సంపర్కం పెట్టుకోకూడదు – ఇదీ ఆ గ్రామ ప్రజల భావన. శ్రీరామ్‌తో ఆటలు ఆడవద్దని ప్రజలు తమ పిల్లలను గట్టిగా కట్టడి చేశారు.

ఏడెనిమిది రోజులు పట్టీ వేసి, మందు ఇచ్చిన తర్వాత ఛపకో పుండ్లు మానాయి. జ్వరం తగ్గింది. ఆమె వంట చేసుకోసాగింది. అప్పుడు శ్రీరామ్ ఆ దళిత బస్తీకి వెళ్ళడం మానాడు. ఈ లోగా – భాగవత పురాణం కోసం ఆల్‌వర్ వెళ్ళిన అతని తండ్రిగారు తిరిగి వచ్చారు. గుమ్మంలో అడుగు పెడుతూనే ఆయన బయట గదిలో శ్రీరామ్ చాపమీద నిద్రపోతూ ఉండడం చూచారు. ఏమి జరిగింది? శ్రీరామ్ ఎందుకు ఇక్కడ ఉన్నాడు? అని అడిగారు. ఆయన తమ్ముడు దేవలాల్ జరిగిందంతా వివరించారు. ఆచారాన్ని ఇంత కఠినంగా పాటించడం విని తన అన్నగారు సంతోషిస్తారని ఆయన అనుకున్నారు. ఆవల్‌ఖేడాలో, పరిసర గ్రామాలలో ఉన్న వ్యక్తి ఎవరు ఇంతవరకు దళిత బస్తీకి వెళ్ళి ధర్మభ్రష్టులు కాలేదు. తమ ఇంటిలో అలాంటి పరిస్థితి ఏర్పడింది. ఆ విషయంలో తాను గట్టి నిర్ణయం తీసుకున్నాడు. ధర్మాధికారిగా తన బాధ్యతను సక్రమంగా నిర్వహించాడు కనుక అన్నగారు తమను మెచ్చుకుంటారని ఆయన ఆశించాడు.

**భయం మనస్సును పురుగులా తొలిచేస్తుంది**

**ప్రాయశ్చిత్తం, బహుమతి:**

అయితే జరిగింది అందుకు పూర్తిగా విరుద్ధం. పండిట్‌జీ ఇలా అన్నారు – “దేవలాల్! నీవు అలా ఎందుకు చేశావు? ఒక వ్యక్తికి సేవ చేసినందుకై భాగవత కుటుంబంలోని వారికి ప్రాయశ్చిత్తం జరగడమా? అది ధర్మ విరుద్ధం”. పండిట్‌జీ శ్రీరామ్ వీపు తట్టి ఇలా అన్నారు – “నాయనా! భాగవత ధర్మంలోని మర్మాన్ని నీవు గ్రహించావు”.

ఈలోగా చుట్టుప్రక్కల ప్రజలు భవంతిలోకి వచ్చారు. అయితే, దేవలాల్ మీద అక్షింతలు పడడం విని వారు అక్కడే ఉండి పోయారు. పండిట్‌జీ ఇలా చెప్తున్నారు – “ఈ సంఘటన నీకు తెలియదా? సంత్ ఏకనాథ్ గంగోత్రి నుండి తెచ్చిన గంగా జలంతో రామేశ్వరంలోని శివునికి అభిషేకం చేయకుండా దారిలో ఒక గాడిద దాహం తీర్చాడు. తనకు జరిగిన అభిషేకంగా శివుడు ఆ చర్యను స్వీకరించాడు. జీవితం పరమాత్మ ఇచ్చిన దానం, దాన్ని రక్షించడానికి మించిన ధర్మం లేదు”.

కొద్దిసేపు ఆగి, పండిట్‌జీ ఇలా అన్నారు – “ఇందులో నీ తప్పులేదు. సమాజపు నమ్మకాలలోనే తికమక ఉంది. ఇదంతా ఎక్కువ రోజులు సాగదు. నెమ్మదినెమ్మదిగా అంతా మారి పోతుంది”.

పండిట్‌జీ ఆ తర్వాత కుమారునివైపు చూచి ఇలా అన్నారు – “ఒక పురశ్చరణ చేసుకున్నట్టుగా భావించి, సంతోషించు”.

తండ్రి తీసుకున్న ఈ నిర్ణయం శ్రీరామ్ ఉత్సాహాన్ని ఇనుమడింపజేసింది. భవంతి నుండి బయలుదేరి అతడు సరాసరి దళిత బస్తీకి వెళ్ళాడు. ఛపకో అమ్మ ఇంటికి వెళ్ళి బయట నుంచి ఆమె కోసం కేక వేశాడు. ‘ఇక రాను’ – అని చెప్పిన ఈ బ్రాహ్మణ యువకుడు ఇవాళ ఎందుకు వచ్చాడు? – అనుకున్నది ఛపకో అమ్మ. గ్రామ ప్రజలు ఏమి చేస్తారో అని ఆమె భయపడుతోంది. శ్రీరామ్ ఇంతవరకు నా గుడిసెలో ఉండి నాకు మందులు ఇస్తున్నాడు. ఇందుకు గ్రామ ప్రజల స్పందన ఎలా ఉంటుంది? గ్రామంలోకి వెళ్ళిన తర్వాతనే ఆ విషయం తెలుస్తుంది – ఇలా మనోవేదనలో మునిగి ఉన్న ఛపకో అమ్మ అతడి కేకతో ఉలిక్కి పడింది. గ్రామస్తుల నిర్ణయాన్ని వినిపించడానికి అతడు వచ్చి ఉంటాడని ఆమె మొదట అనుకున్నది. జరగబోయేది ఏమిటో చెప్పడానికి వచ్చాడని భావించింది. ఇలా ఆలోచనలు సాగుతున్న స్థితిలో ‘అమ్మా! అమ్మా!’ అంటూ శ్రీరామ్ లోపలికి వచ్చాడు. ఆ గొంతులో ఉల్లాసం ఉరకలు వేస్తోంది. ఏదో గొప్ప విజయం సాధించినట్లు ముఖంలో గర్వరేఖ మెరుస్తోంది.

“నాయనా! నీవు ఇక్కడికి రాకు. ఇప్పుడు నేను ఆరోగ్యంగా ఉన్నాను. నీవు ఇక్కడికి రావడం చూస్తే జనం నన్ను ఊళ్ళోకి రానివ్వరు’’ అన్నది ఆమె. అతడిలోని ఉల్లాసం, గర్వం గుర్తించడానికి కాని, గుర్తించినా వాటి మీద దృష్టి పెట్టకపోవడానికి కారణం ఏమిటో ఆమె చెప్పింది. శ్రీరామ్‌కు పరిస్థితి అర్థమయింది. అతడు ఇలా అన్నాడు – ‘నీవు చింతించవద్దు. మా పినతండ్రి చెప్పిన ప్రాయశ్చిత్తానికి మా తండ్రిగారు అంగీకరించలేదు. నేను నీకు సేవ చేయడం మంచిపని అంటూ ఆయన నన్ను ఆశీర్వదించారు”.

ఛపకో తన చెవులను తాను నమ్మలేకపోయింది. ‘నేను చెప్తున్నది నిజమే’ – అని అతడు గట్టిగా చెప్పాడు. ఆ మాట విన్న ఆమె ముఖంలో సంతృప్తి, నిశ్చింత, సంతోషం కలగలసి ప్రతిబింబించాయి. తన భావాలను వ్యక్తపరుస్తూ ఆమె రెండు చేతులు ఎత్తి అతడిని ఆశీర్వదించింది. ఇక ఎలాంటి అనుమానము పెట్టుకోవద్దు – అని చెప్పి శ్రీరామ్ అక్కడి నుండి తమ ఇంటికి బయలు దేరాడు.

కానీ ఆ విషయం అంతటితో ముగిసిపోలేదు. పండిట్‌జీ నిర్ణయం గ్రామంలోని పండితులకు, ప్రజలకు కోపం కలిగించింది. కొడుకు తెలియక తప్పుచేశాడు. ప్రాయశ్చిత్తం వలన అతడు సంశుద్ధుడు అయినాడు. అంతవరకు బాగానే ఉంది. మరి, పండిట్‌జీ ఆ పని పుణ్యకార్యం అని చెప్పాడు కదా. దానికి ఆధారం ఏమిటి? ప్రాయశ్చిత్తం అక్రమమని ఆయన ఎందుకన్నాడు? పిల్లవాడిపై వ్యామోహం ఆయనను అలా చేయించింది. ఆ వ్యామోహం వల్ల ఆయన ధర్మాధర్మ విచక్షణను కోల్పోయారు అని గ్రామీణుల అభిప్రాయం. పండిట్‌జీ పట్ల అసూయ కలిగిన ఆయన బంధువులు ఈ అభిప్రాయాన్ని బలపరచారు. ఈ విమర్శ మూడు నాలుగు రోజులలో కార్యరూపం ధరించింది. జడేసర్‌కు చెందిన భాగవత పండితుడు కళ్యాణ్ శర్మ నాయకత్వంలో పండిట్‌జీకి సవాలు అందింది. ఆయన పండిట్‌జీ ఇంటికి వచ్చారు. “మీరు మీ వాదన శాస్త్రసమ్మతని ఋజువు చేయండి. లేదా పండిత వర్గానికి క్షమార్పణ చెప్పండి” అని సవాలు చేశారు. కళ్యాణ్ శర్మ మాటలలో వ్యతిరేకత కన్నా, ద్వేషం కన్నా, సంశయమే హెచ్చుగా కనబడింది. అందువల్ల వాద ప్రతివాదాలకు అవకాశం ఏర్పడింది. కనుక, పండిట్‌జీ ఆ సవాలుకు జవాబు ఇవ్వడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

సాయంత్రం పూట పండిత పంచాయితి సమావేశం జరిగింది. పండిట్‌జీ తన వాదాన్ని ఇలా వివరించారు. ఆచారం మొదటి ప్రమాణం. శ్రీరామ్ మహా మనీషి మాలవ్యాగారి నుండి ఉపనయన సంస్కారం పొందాడు. అతడు రోజు ఉదయం,

**అసమర్థత అగ్ని అయితే అనుమానం ఆజ్యం లాంటిది**

సాయంత్రం క్రమబద్ధంగా సంధ్యావందనం చేస్తున్నాడు. ఒక వ్యక్తి మూడు సంవత్సరాల పాటు శ్రద్ధా విశ్వాసాలతో గాయత్రీ జపం చేస్తే అతడు బ్రహ్మభూతుడు అవుతాడని శాస్త్రం చెపుతోంది. శ్రీరామ్ నైష్ఠిక గాయత్రీ ఉపాసకుడు. అంటరానిదని చెప్పబడుతున్న ఛపకోకు సేవ చేయడం ద్వారా అతడు ధర్మవిరుద్ధమైన పనిచేశాడని ఎవ్వరు భావించకూడదు. సేవ చేయాలనే ప్రేరణ అతడికి భగవతి గాయత్రి వల్లనే కలిగింది.

నైష్ఠిక ఉపాసనకు, ఆచరణ ప్రమాణం – ఇది సగానికి పైగా వ్యక్తులను నిరుత్తరులను చేసింది. ఆ తర్వాత ఆయన శబరిగాథ వినిపించారు. ఆమె ఎంగిలి చేసిన పండ్లు తినడం వల్ల భగవంతుని పవిత్రతకు కళంకం కలుగలేదు. అంత్యజులకు సేవ చేయడం వల్ల మనిషి ఎలా పతనం అవుతారని ఆయన ప్రశ్నించారు. అంటరానితనాన్ని పాటించడం నేరమని ఆయన అనేక ఉదాహరణలతో, శాస్త్ర ప్రమాణాలతో ఋజువు చేశారు. అంత్యజులకు సేవ చేయడం కాక, వారిని ద్వేషించడం పాపమని ఆయన నిరూపించారు. పండిట్‌జీ వాదానికి ప్రతివాదం ఎవరి వద్దా లేకపోయింది. ఆయన చెప్పినది వివేకవంతము, ధర్మ సమ్మతము అని కళ్యాణ శర్మ ప్రకటించారు. శ్రీరామ్ ఆచరణలో, పండిట్‌జీ నిర్ణయంలో దోషం లేదని ఆయన తీర్పు ఇచ్చారు. సామాజికమైన పట్టింపులను కూడా కొంతవరకు పరిగణించాలని మాత్రం ఆయన హితవు చెప్పారు. ఈ హితవులో విసుగుదల లేదు. తగాదాను సర్దుబాటు చేసి శాంతిని నెలకొల్పాలనే భావన అందులో ప్రముఖంగా ఉంది.

గ్రామంలో వ్యతిరేకత క్రమంగా చల్లబడింది. పండిత, పంచాయితి నిర్ణయంతో పాటు శ్రీరామ్ ప్రవర్తన, అతడి సేవా భావం అందుకు కారణాలు. ఈ వివాదం ఇలా పరిష్కారం అయిన వెంటనే శ్రీరామ్ తనకు దూరమైన మిత్రులను కలుసుకోవడానికి బయలుదేరాడు. ఇంటి పెద్దల కోపం వల్లనే వారు అతడికి దూరమయ్యారు. కానీ, వారి మనసులలో శ్రీరామ్‌తో సాహచర్యం కొనసాగాలనే కోరిక తీవ్రంగా ఉంది. తమ మిత్రుడు వచ్చి పిలవడంతో ఇళ్ళలోని ఒత్తిడి తగ్గడంతో వారంతా తమ పాత స్నేహాన్ని పునరుద్ధరించారు. వారందరితో శ్రీరామ్ ఒక స్వచ్ఛంద సేవకుల బృందాన్ని ఏర్పాటు చేశారు. వీరికి గాయాలకు కట్లు కట్టడం, ప్రాథమిక చికిత్స చేయడం నేర్పాడు. అతడు ఈ విద్యను పాఠశాలలో కాని, శిబిరంలో కాని నేర్చుకోలేదు. ఇంటిలో తాఈజీ చిన్న చిన్న అనారోగ్యాలకు చికిత్స చేయడం అతడు శ్రద్ధగా గమనించాడు. గాయాలకు కట్టు కట్టడం, మాలిష్ చేయడం కూడా ఆమె నుంచే నేర్చుకున్నాడు.

ఆ రోజుల్లో ఋతువు మారినప్పుడు ఏదో ఒక రోగం వ్యాపించేది. చలిజ్వరం, కురుపులు, కడుపులో వికారం వంటివి మామూలుగా వచ్చేవి. నేడు కూడా గ్రామాలలో ఇలాంటి రోగాలు వ్యాపిస్తున్నాయి. ఆ రోజుల్లో పరిస్థితి ఇప్పటికన్నా వందరెట్లు తీవ్రంగా ఉండేది. 12–13 సంవత్సరాల శ్రీరామ్ తన పరిధిలోనే ఈ జబ్బులతో పోరాడాలని నిర్ణయించుకున్నాడు. స్వచ్ఛంద సేవకుల బృందం చికిత్స చేయడం కోసం అన్ని స్థలాలకు వెళ్ళడం సాధ్యపడదు. కనుక అందుకో ఉపాయం ఆలోచించారు. రోజువారీ ఆరోగ్య సమస్యలకు మందుల జాబితా తయారుచేశారు. పశువుకు వచ్చే జబ్బులకు కూడా గృహవైద్యం పద్ధతుల జాబితా కూడా తయారుచేశారు. ఈ జాబితాల ప్రతులు తయారు చేయమని శ్రీరామ్ తన మిత్రులకు చెప్పారు. ఇలా కరపత్రాలు, పోస్టర్లు తయారయినాయి. వాటిని ఆవల్‌ఖేడాలోనే కాక పరిసర గ్రామాలలో కూడా అంటించారు. వీటి సంఖ్య హెచ్చుగా లేదు, కనుక ఆలయం, పాఠశాల, సత్రం, రచ్చసావిడి వంటి నలుగురు వచ్చిపోయే కూడలుల వద్ద వీటిని అంటించారు.

ఈ పని జరుగుతున్న రోజులలోనే గ్రామంలో ఒక జ్వరం వ్యాపించింది. గ్రామీణులకు దాని పేరు తెలియదు. శరీరంలో తీవ్రమైన నొప్పులు వచ్చేవి. శరీరం గాడిపొయ్యిలా మండి పోయేది. అది మలేరియా కావచ్చు. ఆ రోజుల్లో ఈ జబ్బును వెంటనే నయం చేసేందుకు మందులు లేవు. మూలగడం, నొప్పులు భరించలేక కేకలు పెట్టడం తప్ప ప్రజలకు మరో దారి ఉండేది కాదు. తాఈజీ నుండి శ్రీరామ్ ఈ జబ్బుకు మందేమిటో తెలుసుకున్నాడు. తులసి, అల్లం, లవంగం మొదలగు వస్తువులను సేకరించాడు. తోటలో రాళ్ళతో పొయ్యి తయారు చేశాడు. దానిమీద వాటిని ఉడకబెట్టాడు. ఆ జబ్బు వచ్చిన వ్యక్తులకు ఈ మందు ఇచ్చాడు. రోగుల చేత రోజుకు మూడుసార్లు ఆ మందు త్రాగించడంలో మిత్రులంతా నిమగ్నులు అయ్యారు. తమ తిండి గురించి, నిద్ర గురించి వాళ్ళు మరచిపోయారు. ఆ జబ్బుపై జరిపిన సమరంలో మిత్రులు విజయం సాధించారు. ఇలాంటి జబ్బు వచ్చినప్పుడు ఈ మందు తయారు చేసుకుని వాడుకోవాలని వారు ప్రజలకు తెలియజెప్పారు.

ఛపకోకు జబ్బు చేయడం, ఆమెకు తాను సేవ చేయడం, దానిపై వివాదం ఏర్పడడం – ఈ సంఘటనలు శ్రీరామ్ మనస్సుపై చెరగని ముద్ర వేశాయి. ఆ వివాదంలోని కొన్ని అంశాలను మరింత వివరంగా తెలుసుకోవాలనే ఆలోచన శ్రీరామ్‌లో జనించింది. అందుకు తగు సమయం కోసం అతడు ఎదురు చూస్తున్నాడు. గ్రామంలో జబ్బు వ్యాపించడంతో అందుకు తీరిక దొరకలేదు. అనంతర కాలంలో ఆ అంశాలు అతడికి అర్థమైనాయి. (సశేషం)

– *అనువాదం: ఎ. వేణుగోపాల రెడ్డి*

**జరిగేది ఎలాగు ఆపలేనప్పుడు ఇక టెన్షన్ (ఆందోళన) ఎందుకు?**

మస్తిష్కమే కల్పవృక్షం - 4



# మస్తిష్కం ఒక విద్యుత్ బ్యాటరి

రైబో న్యూక్లియిక్ యాసిడ్ (R.N.A) అనే రసాయనం మస్తిష్క చైతన్యానికి ఆధార శిలగా నిర్ణయించారు. స్వీడన్‌కి చెందిన డా॥హల్గర్ హైడన్ ప్రయోగాలలో ఈ రసాయనం యొక్క పరిమాణం విభిన్న చేతనత్వ పొరలలో పెంచడం, తగ్గించడం ద్వారా ప్రాణుల ఆలోచించే పద్ధతిని మార్చడానికి సఫలీకృతం అయ్యాడు.

టెక్సాస్ విశ్వ విద్యాలయానికి చెందిన డా॥ జేమ్స్ మైక్కానల్, డా॥ రాబర్ట్ థామ్సన్ మస్తిష్కీయ సంరచన తెలుసుకునేందుకు నీటిలో జీవించే ఒక అంగుళం ఉండే ప్లెనేరియా అనే ప్రాణిని ఎంచుకున్నారు. దాని మస్తిష్కంలోని నరాలను అటు ఇటు కదిపి వాటి అలవాట్లను క్రొత్త మూసలో తయారుచేసి రాబోయే భావి తరాలు అనుసరిస్తాయేమోనని చూడటానికి ప్రయత్నించారు. డా॥ఎల్వర్ద్ ఒక క్రొత్త రకం జాతిని పుట్టించాడు. ఇవి రూపంలో తమ పూర్వీకులుగా ఉన్నప్పటికి వాటి ఆలోచనలు, చేతలు పూర్తిగా క్రొత్త పద్ధతిలో ఉన్నాయి.

మస్తిష్కం యొక్క నిర్మాణం గురించి లోతుగా అధ్యయనం చేశారు. **కపాలం లోపల ఉన్న మజ్జలో ఉన్న అంతర్గత సూక్ష్మ కణాలు (cells) ఎంత సూక్ష్మంగా, ఎంత సమర్థవంతంగా ఉంటాయో అదే నిష్పత్తిలో బుద్ధి వికసిస్తుంది.** ఈ కణములలో లెక్కలేనన్ని రకములు ఉన్నాయి. ఇవి ఎంత బాగా వికసిస్తాయో అనే దానిపైనే వీటి గతివిధులు (activities) ఆధారపడి ఉంటాయి.

వికసించిన ప్రాణుల మస్తిష్కం పెద్దదిగా ఉంటుందని అనుకుంటుంటారు. కాని ఇది నిజం కాదు. మస్తిష్కం యొక్క బరువు, శరీరం యొక్క బరువు అనుపాతం (నిష్పత్తి)పై ఇది ఆధారపడి ఉంటుంది. సుమారుగా తిమింగలం (whale) మస్తిష్కం బరువు 7000 గ్రాములు, ఏనుగు మస్తిష్కం 5200 గ్రాములు, డాల్ఫిన్ మస్తిష్కం 1500 గ్రాములు, మనిషి మస్తిష్కం 1350 గ్రాములు, గుర్రం మస్తిష్కం 650 గ్రాములు, ఖడ్గమృగం మస్తిష్కం 600 గ్రాములు, గొరిల్లా మస్తిష్కం 500 గ్రాములు. కుక్క మస్తిష్కం 130 గ్రాములు, పిల్లి మస్తిష్కం 30 గ్రాములుగా ఉంటాయి. ఈ ఆధారంపై ప్రాణుల తెలివితేటలను లెక్కచేయలేము.

తెలివితేటలకి, మస్తిష్కం యొక్క బరువుకి నేరుగా సంబంధం లేదు. కాని ఈ మస్తిష్కంలో ఎన్ని న్యూరాన్లు (neurons) ఉన్నాయి? అవి పరస్పరం ఎంతగా దగ్గర సంబంధం కలిగి ఉన్నాయి? ఒకదానికొకటి పూరకంగా ఎంత పనిచేస్తున్నాయి అనేది చాలా ముఖ్యం. మానవ మస్తిష్కంలో సుమారు 14 అరబ్బుల (1 అరబ్బు = వంద కోట్లు) న్యూరాన్లు ఉంటాయి. ఇవి తమకు నిర్ధారించిన పనినే గాక ప్రక్కనున్న న్యూరాన్ల క్రియాకలాపాలలో, చాలా ఎక్కువ యోగదానం చేస్తాయి. **మానవుని తెలివితేటల రహస్యం న్యూరాన్లలో ఉన్నది.**

మనిషి యొక్క తెలివితేటలు గత పదివేల సంవత్సరాలలో సుమారు వందరెట్లు వికసించాయి. మెదడు బరువుకు, తెలివి తేటలకు సంబంధమున్నట్లయితే అదే నిష్పత్తిలో మెదడు పెరిగి తల చాలా పెద్దదిగా కనిపించేది.

డా॥ కేమరాన్ అభిప్రాయం ప్రకారం మస్తిష్కీయ కణముల మధ్యలో తిరిగే న్యూక్లియిక్ యాసిడ్ విద్యుత్ సంవేగం (speed) యొక్క ఉత్పాదకకర్త, నియంత్రణ కర్త. రసాయన బ్యాటరీ యొక్క ఈ యాసిడే (ఆమ్లం) మస్తిష్కంలో విభిన్న స్థాయిలలో అనుభూతులను, అనుభవాలను పుట్టిస్తుంది. **ఈ న్యూక్లియిక్ యాసిడ్ యొక్క స్థితిపైనే మానసిక స్థితి చాలా ఆధారపడి ఉంటుంది.** దానికొరకే కొద్దికాలం క్రితం మెగ్నీషియం పెన్సిలిన్ ఆవిష్కరించబడింది. కేన్సస్ విశ్వ విద్యాలయం యొక్క రసాయనవేత్తలు ఈ ప్రయోజనం కొరకే కొన్ని రకాల ప్రొటీన్లు కనుగొన్నారు. వీటి ఉపయోగంతో మస్తిష్క క్షమతను సంతులితం చేసి వికసింపచేయవచ్చు.

కెనడాకు చెందిన మానసిక విజ్ఞాని డా॥ డబ్ల్యు.జి. షేన్ ఫీల్డ్ ఒక ఎలక్ట్రోడ్ తయారు చేయగలిగాడు. దీనిని ఒక ప్రత్యేకమైన స్థానంలో ఉన్న నాడులతో జతచేసినప్పుడు భూతకాలంలో జరిగిన సంఘటనలను కంటికి ఎదురుగా మూర్తివంతమైనట్లు చూడ గలిగారు. ఇదే రకంగా భూతకాలంలో జరిగిన సంభాషణలను యథాతథంగా ఇప్పుడే కంటి ముందే జరిగినట్లు వర్ణించగలిగారు. దీనిని మెస్మరిజం, హిప్నోటిజం ఆధారంపై అతీంద్రియ, లేక అతి మానస స్థాయి తెలుసుకోగలుగుతాడు. ప్రయోగకర్త తనకు ఇష్టం వచ్చిన ఆలోచనను లేక దృశ్యమును ప్రయోగంలో పాలు పంచుకున్న వ్యక్తి మస్తిష్కములో అనుభవింపచేయగలుగుతాడు. ఈ ప్రయోగం ఇప్పుడు పాతపడిపోయింది. ఎందుకంటే ప్రయోగకర్త అనేక రకములైన అభ్యాసములు చేయవలసి ఉంటుంది. ఇంతేగాక టెక్నిక్‌లోని (technique) లోపం వల్ల కూడా సరియైన సఫలత్వం లభించదు. ఇప్పుడు ఈ పనిని

ఏ పనిలేని వారికే అనుమానాలు ఎక్కువ

ఎలక్ట్రోడుల సహాయంతో యాంత్రిక ఉపకరణముల ద్వారా చెయ్యవచ్చు. ఒక పరిధిలో విద్యుత్ తరంగములను మస్తిష్కంలో ప్రవేశింపచేసి మనుష్యుని అలసటను నిద్రలేమిని పోగొట్టవచ్చు. ఇంతేగాక అతనిని అపస్మారకస్థితి (unconscious)లోకి కూడా తీసికొనిపోయి ఆపరేషన్ కూడా తేలికగా చెయ్యవచ్చు.

జీవ శాస్త్రజ్ఞుడు జేమ్స్ ఓల్డ్స్ మస్తిష్కంపై ఆంశిక నియంత్రణ చేసి ఎలుకలకు పిల్లిని చూచి భయపడే లక్షణాన్ని పోగొట్టాడు. అవి పిల్లులను తమ సజాతిగా భావించడం మొదలుపెట్టాయి. భయం లేకుండా వాటిపై ఎక్కి తిరగటం మొదలుపెట్టాయి.

ఫ్రాన్స్ దేశపు వైజ్ఞానికుడు ప్రొ॥ డెగ్లోడో అభిప్రాయం ప్రకారం పుళ్ళను, బొబ్బలను కోసి తీసివేసినట్లుగా చెడు అలవాట్లను, అభ్యాసాలను తీసివేయవచ్చు. రక్తనాళములలోకి రక్తం ఎక్కించినట్లు మస్తిష్కంలో మంచి అలవాట్లను ప్రవేశపెట్టడం రాబోయే రోజులలో సంభవమవుతుంది.

మస్తిష్కీయ చేతనను ఎలా మార్చవచ్చనే దానిపై చాలా రోజులు నుండి పరిశోధన జరుగుతున్నది. మస్తిష్కం యొక్క ఏ భాగంలో ఎటువంటి సామర్థ్యం ఉన్నదనేది చాలా వరకు తెలుసుకున్నారు.

నరాల విజ్ఞానవేత్త కార్ల్‌వేస్లే మస్తిష్కీయ కణములలో ఏ పొరలో ఎంత విద్యుత్ ప్రవాహం జరిపితే ఎంతవరకు పూర్వ స్మృతి జాగృత మవుతుందనే దానిని తెలుసుకున్నాడు. మైకగిల్ విశ్వవిద్యాలయం మాంట్రియల్ (కెనడా) కు సంబంధించిన డా॥ విల్డర్‌పెన్ ఫీల్డ్ దృశ్యం, ధ్వని, ఆలోచనల సంబంధాన్ని నిర్ధారిస్తూ మనుష్యుల మస్తిష్కాన్ని ఇచ్ఛానుసారం ఆలోచించేందుకు శిక్షణ ఇవ్వవచ్చునని అన్నారు. కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికి చెందిన డా॥ రోగస్పెరీ ఎన్నో రోజుల నుండి ఉన్నటువంటి అలవాట్లను వదలి కొత్త అభ్యాసములను అనాయాసముగా ప్రారంభించటంలో సఫలీకృతులయ్యారు.

డా॥ జె.వి. ల్యూకో పరిశోధనలు చేసి ఇలా అన్నారు. "మానవ మస్తిష్కము దాని ఇష్టం వచ్చినట్లు చేయడానికి వీలులేదు, దానిపై మనిషి యొక్క అధికారానికి హద్దు లేదు". వైజ్ఞానిక ప్రయోగాల ద్వారా మస్తిష్కం యొక్క దిశ మార్చవచ్చని అంటున్నారు. ఇవాళ ఒక రకంగా ఆలోచించే వ్యక్తిని ఇంకొక రకంగా ఆలోచించేందుకు వివశులను చేయవచ్చు. న్యూరానుల యొక్క సినెప్టిక్ (Syneptic) సందడిని అటు ఇటు త్రిప్పి మానసిక స్థాయిని తారుమారు చేయవచ్చు. దీని కొరకు నిర్ణీతమైన స్థలములో ఎంత పరిణామంలో విద్యుత్ కావాలో అంత విద్యుత్ ప్రవాహాన్ని పంపించగల కౌశలం చేతిలో ఉంటే చాలా పని చేయవచ్చు. డా॥ జె.వి. ల్యూకో నువ్వు గింజ ప్రమాణంలో ఉన్న జీవులలో వాటి పూర్వజులలో లేని అలవాట్లు ప్రవేశపెట్టాడు. ఎలుక పిల్లుల వైరం పురాతనమైనది. కాని మస్తిష్క పరివర్తనలతో పరంపరాగత శత్రుత్వం సమసిపోయి అవి కలసి మెలసి ఉండగలగడం సంభవమయింది.

ఇలా ఆలోచించు, అలా ఆలోచించాలి అని చెప్పడం, బ్రతిమాలడం అనే ఝుంఝూటంలో పడేకన్నా వారికి ఇష్టమైన ఆలోచన చేసేందుకు ప్రేరణ ఇవ్వడం, మందబుద్ధిగల వారిని ప్రతిభావంతులుగా చేయడం ఉపచార పద్ధతి ద్వారా సంభవం కాగలదు. విజ్ఞానవేత్తల ఈ విశ్వాసం రోజురోజుకి బలపడు తున్నది.

మస్తిష్కీయ నరములకు ఒకదానితో ఒకటి గాఢమైన సంబంధమున్నది. ఈ సంబంధ సూత్రాన్ని కలిపే పని విద్యుత్ ప్రవాహం చేస్తుంది. ఈ ప్రవాహం మనస్సు చేతన యొక్క విభిన్న పొరలలో ఇచ్ఛానుసారం తిరుగుతుంటుంది. అరబ్బుల (ఒక అరబ్బు=100 కోట్లు) సంఖ్యలో ఉన్న నరాలలో చిందర వందరగా పడి ఉన్న సామర్థ్యములను, స్మృతులను అవసరాలను బట్టి వెతికి తీస్తుంది. ఈ నరాల మధ్య సంబంధ సూత్రమును కలిపే విద్యుత్ ప్రవాహం మందగించినా, ఆ ప్రవాహమునకు ఏదైనా అడ్డుపడినా, ఆ మనిషి మందబుద్ధి, మతిమరుపుగల వాడవుతాడు. ఈ ప్రవాహం ఎంత వేగంగా, సువ్యవస్థితంగా, సంవేదనాశీలంగా ఉంటే మనిషిలో అంతగా బుద్ధి కుశలత పెరుగుతాయి.

మస్తిష్కాన్ని వెన్నెముకతో కలిపే రెటిక్యులర్ ఫార్మేషన్ (Reticular formation) చేసే పనులు అర్థం చేసుకోవాలి. దానిలోకి విద్యుత్‌ను ఎంతగా ప్రవహింపచేయగలిగితే అంతగా మనిషిని కృత్రిమంగా హర్షానుభూతితో, ఆనందంతో నింపవచ్చు. ఆనందాన్ని ఇచ్చే సంఘటనలు జరుగవలసిన అవసరం లేదు. ఒక కుబేరునికి, ఒక సామ్రాట్టుకు, ఒక సిద్ధయోగికి ఉండేటటు వంటి ప్రసన్నత సహజంగానే లభించేందుకు ఏదో ఒక రసాయనం, ఏదో ఒక ఎలక్ట్రోడ్ చాలు.

రష్యాకు చెందిన విజ్ఞానవేత్త ప్రొ॥ ఎనాఖీన్ ఒక మందు కనిపెట్టాడు. ఈ మందుపేరు ఎమినోజాయిన్. ఈ మందు ఏ భాగంలో నొప్పి ఉన్నా రెటిక్యులర్ ఫార్మేషన్‌లో ఉన్నటువంటి బాధ నివృత్తి కేంద్రాన్ని పట్టుకుంటుంది. అప్పుడు శరీరాన్ని ఎక్కడ కోసినా ఎటువంటి నొప్పి కలుగదు. నిద్రపోకుండా ఈ విధమైన సంజ్ఞాశూన్యత (lack of signals) ఉత్పన్నం చేయగలగడం ఒక అమోఘమైన ప్రయోగం. ఎడ్రినాలిన్ వర్గానికి చెందిన ఔషధం కొరకు రాబోయే రోజులలో వరుసకడతారు. ప్రసవ వేదన నుండి తలనొప్పి, సయాటికా, కడుపులో నొప్పి వంటి బాధలు ఉన్నా కష్టం లేకుండా తమ పనులు తాము చేసుకోగలుగుతారు. ఆపరేషన్ చేయవలసి వచ్చినా కష్టమేమి ఉండదు. ఈ పని కూడా క్షవరం చేసినంత తేలికగా చేయవచ్చు.

**భయాన్ని అధిగమించే ప్రయత్నంలో ఓటములు విజయసోపానలవుతాయి**

మస్తిష్క నియంత్రణ సూత్రాలు చేతికందుకున్నా కొద్దీ లక్షలాది లాభాలు కలుగుతున్నాయి. ఔషధంతో చికిత్స, అంగములను మార్చడం, ప్లాస్టిక్ సర్జరి, విద్యుత్ షాక్, వికిరణం మొదలైన ప్రయోగముల ద్వారా రోగముల నివారణ కొరకు ఎలా ప్రగతి జరుగుతున్నదో అదే విధంగా మానసిక రోగాలను కూడా నివారించ వచ్చు. అప్పుడు మనోవ్యాధులకు తావుండదు, మనస్సును ఎలాగైనా మలచుకోవచ్చు. ఇంక క్రమశిక్షణ కొరకు నియమాలను తయారు చేసుకోవలసిన అవసరం ఉండదు. కొన్ని ఉపచారముల ద్వారా ఈ ఝంఝుటాన్ని నిభాయించవచ్చు.

వినటానికి, చూడటానికి ఇది బాగానే ఉన్నది. కాని దీనిలో ఒక భయానకమైన ప్రమాదం పొంచి ఉన్నది. యుద్ధం వచ్చినప్పుడు ప్రతివారిని తప్పనిసరిగా సైన్యంలో చేరమని ఆజ్ఞాపిస్తారు. అలాగే కొందరు ఈ పద్ధతిని హస్తగతం చేసుకొని ప్రజలను అలా చెయ్యి, ఇలా చెయ్యి అని ఒత్తిడి తేవచ్చు. ఇలాంటి పరిస్థితులలో సామాన్య జనులు స్వతంత్రత కోల్పోయి వారి చేతులలో కీలు బొమ్మలుగా అవుతారు. మస్తిష్కీయ చేతనను బాహ్య పదార్థముతో ఉపకరములతో ప్రభావితం చేసే దిశలో విజ్ఞానం రోజురోజుకు ముందుకు దూసుకు వెళ్తున్నది. రాబోయే రోజులలో స్వతంత్ర ఆలోచన అనేది ఉండదేమో మరి. భౌతిక పదార్థాలు ఇచ్చే సుఖాలకి, సౌకర్యాలకి మనుష్యులను లోభపెట్టి లొంగదీయవచ్చు. అంతేగాక ఇంకొక అడుగు ముందుకు వేస్తే అతనికి "తన" అంటూ ఏమి లేకుండా పోతుందేమో. సమర్థులైన వారి కనుసన్నల లోనే మెలగుతున్న విజ్ఞానం వలన సామాన్య జనుల శరీరాలే కాదు వారి మనుస్సులు కూడా కార్యకుశులైన వారి చేతుల్లోకి వెళ్ళిపోతాయి. గొర్రెల కాపరి గొర్రెలను పెంపకం చేస్తూ వాటి ఊలుని, తోలును, మాంసాన్ని, పెంటికలని ఇష్టం వచ్చినట్లు వాడుకుంటాడు. అలాగే జనసముదాయపు శారీరక స్థితేకాక మానసిక స్థితి కూడా గొర్రెలవలె అవుతుంది. విజ్ఞాన దేవత ప్రతి ఒక్కరి ఆలోచనను, కర్తవ్యాన్ని తనకు ఇష్టం వచ్చినట్లు చేస్తుంది. మనుష్యులను తోలుబొమ్మలను చేస్తూ ఆడిస్తుంది. ఒక్కసారి పరాధీనత అనే పాశంలో చిక్కుకుంటే దానిలో నుంచి బయటపడటం అసంభవమవుతుంది. ఆత్మ విస్మృతి అనే గుంటలో పడిపోతే మనిషి ఎలా ఉద్ధరింపబడతాడు? అచేతనత్వాన్ని ప్రభావం చేసే దిశగా ఎన్నో వైజ్ఞానిక ప్రయోగాలు జరుగుతున్నాయి. సఫలతలు కూడా లభిస్తున్నాయి.

డా॥ డెల్‌గాడో అనేక ప్రయోగాలు చేసి చూపించాడు. ఆలీ అనే పేరుగల వానరానికి అరటి పండు తినడానికి ఇచ్చాడు. తినే సమయంలో డా॥ డెల్‌గాడో ఎలక్ట్రోలిన్ సిఫెలోగ్రాఫ్ ద్వారా వానర మస్తిష్కానికి ఒక సందేశం ఇచ్చాడు – "అరటిపండు తినడం కన్నా ఆకలిగా ఉండటం మంచిది". అప్పుడు ఆ వానరం ఆకలిగా ఉన్నప్పటికి తింటున్న అరటిపండును విసిరివేసింది. ఎలక్ట్రోఎన్ సిఫలో గ్రాఫ్ అనే యంత్రం విభిన్న క్రియాకలాపాలు చేస్తున్నప్పుడు మస్తిష్కంలో పెల్లుబుకుతున్న భావాలను రికార్డు చేస్తుంది. ఎటువంటి భావతరంగాన్ని అయినా విద్యుత్‌శక్తి తీవ్రం చేయగలదు. అప్పుడు మస్తిష్కంలోని అన్ని ఇతర భావాలు అణచివేయబడతాయి. ఒకే ఒక భావం తీవ్రం అవడం వల్ల ఆ ప్రాణి ఇక అదే పని చేస్తుంటుంది.

డా॥ డెల్‌గాడో అత్యంత ప్రమాదకరమైన ఒక ప్రయోగాన్ని అందరి ముందు చేసి చూపించాడు. ఒక రోజు ముందుగా ఆ ప్రయోగాన్ని చేస్తున్నట్లు ప్రకటించాడు. వేలాది మంది అక్కడికి చేరారు. నెత్తిన ఎలక్ట్రోడులను పెట్టిన రెండు క్రూరమైన ఎద్దులను తీసుకువచ్చారు. ఎలక్ట్రోడ్ ఒకరకమైన ఏరియల్, అది రేడియో ట్రాన్స్ మీటర్ ద్వారా పంపిన తరంగాలను పట్టుకుంటుంది. ఆ రెండు ఎద్దులు మైదానంలోకి వచ్చినప్పుడు చూపరులకు చాలా భయమేసింది. ఆ రెండు ఎద్దులు డెల్‌గాడోని పచ్చడి చేస్తాయని అనుకున్నారు. రెండు ఎద్దులు దగ్గరికి వచ్చేసరికి తన యంత్రంతో సందేశం పంపాడు – "యుద్ధం చేసే కంటే శాంతంగా ఉండటమే మంచిది". అప్పుడు బుసలు కొడుతూ వస్తున్న ఆ రెండు ఎద్దులు మేకపిల్లలవలె నిలబడిపోయాయి. అతను అనేక రోగులపై ఇటువంటి ప్రయోగాలు చేసి వారిని ఆరోగ్యవంతులుగా చేశాడు.

టెక్సాస్ విశ్వవిద్యాలయానికి చెందిన రాబర్ట్ థాంప్సన్, జేమ్స్ మైక్ కొనేల్ అనే వైజ్ఞానికులు ప్లేనేరియా అనే జీవిపై పరీక్షలు చేసి విద్యుత్ ఉపకరణములు సహాయంతో మస్తిష్క క్షమతను (సామర్థ్యాన్ని) పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు అని తెలుసుకున్నారు. కాలిఫోర్నియా విశ్వ విద్యాలయానికి చెందిన డా॥ ఏలెన్ జాక్సన్ శిక్షణ ఇవ్వబడిన ఎలుకల మస్తిష్కం నుండి ఆర్.ఎన్.ఎ. రసాయనమును తీసి మామూలు ఎలుకల మస్తిష్కంలోనికి ఎక్కించితే అవి కూడా శిక్షణ పొందిన ఎలుకలవలె తెలివితేటలను సంతరించుకున్నాయి.

ఈ ప్రయోగాల ప్రగతిని చూచి మిచిగన్ విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ ఓటోసియల్ ఇలా అన్నారు – ఇప్పుడు మన చేతికి మానవ మస్తిష్కాన్ని నియంత్రించే శక్తి అందింది. ఈ ప్రయోగాలు కేవలం మంచి కొరకే జరగాలని ఆశిస్తున్నాను. కాని దానిలో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తుంచుకోవాలి. ఈ క్రొత్త శక్తిని స్వప్రయోజనాల కొరకు, దేశాల విస్తరణ కొరకు ఉపయోగించవచ్చు. కాని అలా జరిగితే ఈ ఆవిష్కారం ప్రపంచంలోని అతి విధ్వంస కరమైన అస్త్రం అవుతుంది. (సశేషం)

– *అనువాదం: శ్రీమతి టి.జ్ఞానప్రసూన*

**తమ మీద తమకి బాగా నమ్మకం ఉన్నవారు గొప్పలు చెప్పుకోరు**

యుగ నిర్మాణ యోజన

# మహాకాలుని గీత-సత్సంకల్పాలు - 1

## మేము ఈశ్వరుని సర్వవ్యాపకునిగాను, న్యాయనిర్ణేతగాను భావించి ఆయన ఆజ్ఞలను మా జీవితాలలో శిరసా వహిస్తాము

జీవుడు పరమాత్ముని అంశ. పరమాత్మ నుండి అనేక జీవధారలు ఉత్పన్నమై మళ్ళీ ఆ పరమాత్మలోనే లయమైపోతాయి. ఆస్తికత అనేది ఒక పవిత్ర దృష్టి. పవిత్రమైన దృష్టి ఆధారంగానే మనిషి తన జీవన విధానాన్ని సరైన రీతిలో మలచుకుంటాడు. మనందరము ఈశ్వరుని సంతానం. ఔన్నత్యానికి, శక్తి, సామర్థ్యాల రాశులం. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, సమాజాన్ని, కుటుంబాన్ని, వ్యవస్థీకరించుకోగల సామర్థ్యం మనకు మన తండ్రి నుండి వారసత్వంగా లభించింది. **ఈశ్వరుడు ఆనందించాలన్నా, ఆయన అనుగ్రహం, సహకారం మనకు లభించాలన్నా మనం ఆయన ఆజ్ఞలను శిరసావహించి, ధర్మ పరాయణతతో జీవించాలి.** ప్రతిప్రాణిలోను భగవంతుడున్నాడు. కాబట్టి అందరితోను చక్కటి వ్యవహారం కలిగి ఉండాలి. ప్రపంచంలోని అన్ని పదార్థాలు అందరికోసం నిర్మించబడ్డాయి. కాబట్టి వాటిని దురుపయోగం చేయకూడదు. అవసరం లేకుండా వాడకూడదు. పాపాన్ని దరిచేర నివ్వకండి. పాపం చేయడమంటే ఈశ్వరునితో దుర్వ్యవహారం చేసినట్టే. ఈశ్వరుని విధానంలో ఒక కర్మఫలమన్నది అవిచ్ఛిన్నమైన అంగం. కాబట్టి సత్కర్మలను చేసి సంతోషం పొందండి. దుష్కర్మలు చేసి కష్టాలపాలవకండి. ఈ భావాలను, నమ్మకాలను ఎవరు, ఎంత లోతుగా మనస్సులో నాటుకుంటారో, ఈ నమ్మకాలకు తగ్గట్టుగా ఎంతగా తమ పద్ధతులను తీర్చిదిద్దు కుంటారో, వారు అంతటి ఆస్తికులని అనిపించుకుంటారు.

మనిషికి అనంతమైన ప్రతిభను ప్రసాదించిన పరమాత్మ అతని తెలివితేటలను పరీక్షించే పద్ధతిని కూడా ప్రవేశపెట్టాడు. లభించిన ప్రతిభను సరిగ్గా ఉపయోగిస్తాడా లేదా అన్నదే పరీక్ష. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ముక్తి, పరమపదం, అనంత ఐశ్వర్యం, సిద్ధావస్థ, ఋషిత్వం, దైవత్వం మొదలైన పేర్లతో పిలవబడే వరాలు లభిస్తాయి. పరీక్షలో ఉత్తీర్ణులు కాలేకపోయిన వారు మళ్ళీ ఒక సంవత్సరం చదవలసివచ్చినట్లే, మానవుడు 84 లక్షల యోనుల చక్రాన్ని పూర్తి చేయాలి. అసలు ఈ పరీక్ష ఎలా ఉంటుంది! ఒక పక్క పాపం, లోభం, స్వార్థం, ప్రలోభం, అహంకారం, వాసన, తృష్ణ అనే శస్త్రాలు కలిగిన అసురుడు నిలబడతాడు. మరో పక్క ధర్మం, కర్తవ్యం, స్నేహం, సంయమనం అనే ఆభరణాలు ధరించి మందహాసంతో భగవంతుడు నిలబడతాడు. ఈ ఇద్దరిలో మనిషి ఎవరికి ఓటు వేస్తాడో అన్నదే పరీక్ష. ఈ పరీక్ష ఈశ్వరుని లీల. అందుకే ప్రపంచంలో ద్వివిధ స్థితులు ఏర్పడుతుంటాయి. మనలో చాలామంది దుర్బలులు అసురుని ప్రలోభానికి చిక్కుకుని పతనమవుతారు. వివేకం కుంటుపడుతుంది. భగవంతుడిని గుర్తించలేరు, సన్మార్గం ఎంచుకోలేరు. మనిషి జన్మనెత్తి పొందవలసిన సువర్ణ సౌభాగ్యాన్ని కోల్పోతారు. ఆస్తికత్వం అంటే ఈశ్వరునిపై ప్రగాఢ విశ్వాసం. ఆయన నిరంతర సామీప్యాన్ని అనుభవించటం. ఈ స్థితిని నిలబెట్టుకోవడానికి అవసరమయ్యేది 'ఉపాసన'. పరమేశ్వరుడు సర్వవ్యాపకుడు, అన్ని చోట్ల ఉన్నాడు. ఆ సర్వాంతర్యామికి అన్నీ తెలుసు. సత్కర్మ ప్రియుడు. ధర్మమార్గంలో పయనించే వారినే ప్రేమిస్తాడు. ఈశ్వరుని భక్తుడు ఈ విషయాలను నమ్మి తీరాలి. ఇటువంటి నిష్ఠ కలిగినవాడు దుష్కర్మలను ఆచరించడు, దుర్భావలను దరికి రానివ్వడు. ఈశ్వరుని సర్వవ్యాపకుడని, న్యాయనిర్ణేత అని నమ్మినవాడు చెడు మార్గంపై అడుగైనా పెట్టగలడా? ఆస్తికులు చెడు కర్ములు కాజాలరు. చెడుకర్మలు చేసే ఆస్తికత్వాన్ని నటన అనాలి.

ఈశ్వరుని ఆగ్రహం, అనుగ్రహం రెండూ అసాధారణమైనవే. కాబట్టి ఆగ్రహానికి గురికాకుండా అనుగ్రహానికి పాత్రులవడానికి ఆస్తికులెప్పుడు జాగరూకతతో ఉండాలి. కానీ ఉపాసన అనేది పూజ, అర్చన, జపం, ధ్యానంలాంటి వాటితో పూర్తి అవదు. ఉత్కృష్ట భావనలు, క్రియల వల్లనే ఉపాసన పూర్తవుతుంది. నిజాయితీపరుడైన జడ్జిలాగా ఈశ్వరుడు ఎవ్వరి పట్ల పక్షపాతం చూపించడు. స్తోత్రాలతో, అర్చనలతో తన నియమాలను, విధానాలను మార్చలేము. స్తోత్రాలతో పొగిడే ప్రతివాడికి అనుకూలంగా నియమాలు మారిస్తే ఇక ఈశ్వరుని న్యాయ

తమ గురించి గొప్పలు చెప్పుకొనేవారు భయస్తులై ఉంటారు

వ్యవస్థకు విలువే ఉండదు. సృష్టి అల్లకల్లోలమవుతుంది. అందరిని అనుశాసనంలో ఉంచే పరమేశ్వరుడు తాను కూడా నియమాలకు కట్టుబడి ఉంటాడు. ఆయన తన ఇష్టానుసారంగా, వ్యవస్థకు వ్యతిరేకంగా ఏది చేసినా సృష్టిలో చీకట్లు కమ్ముకుంటాయి. ఇంక ఎవరు ఆయనను న్యాయనిర్ణేత, సమదర్శి అని పిలవరు. లంచగొండి అంటారు. పొగిడితే చాలు ప్రసన్నుడవుతాడు; పూలు, నైవేద్యం పెడితే చాలు సంతోషిస్తాడు అని అంటారు.

భగవంతుడు సర్వవ్యాపకుడు, న్యాయనిర్ణేత అని అర్థం చేసుకున్నాక కూడా చాటుగా కాని, ప్రత్యక్షంగా కాని అవినీతికి పాల్పడే సాహసం ఎప్పుడు ఎక్కడా చేయకండి. ఈశ్వరుని ఆగ్రహానికి భయపడాలి. భక్తవత్సల రూపంతో పాటు ఆయనకు భయంకర రౌద్ర రూపం కూడా ఉంది. ఎంతో మంది బలహీనులు, గుడ్డి, మూగ, చెవిటి, అవిటివాళ్ళు, జైళ్ళల్లో, ఆసుపత్రుల్లో, మగ్గుతున్న వాళ్ళ దయనీయ స్థితి చూస్తే ఈశ్వరుని శిక్షకు గురైన వారి దుస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. **మురళి వాయిస్తూ రాసలీల చేసే భగవంతుడిని మాత్రమే స్మరించకండి, అసుర ప్రవృత్తి కలిగిన దురాత్ములను అణిచి, మర్దించే త్రిశూలధారిని కూడా స్మరించండి.** నిజాయితి కల జడ్జి ఏవిధంగా బంధువులు, స్నేహితులు అని కూడా చూడకుండా కఠోరమైన శిక్షలు విధిస్తాడో, అలాగే ఈశ్వరుడు కూడా తన భక్తులు-భక్తులు కానివారు, ప్రశంసకులు-నిందించేవారు అనే భేదం లేకుండా వారి వారి శుభ-అశుభ కర్మలకు దండన-పురస్కారం ఇస్తాడు. సత్కర్మలు చేయకుండా సాఫల్యం పొందవచ్చుని, లేదా దుష్కర్మలు చేస్తూ కూడా శిక్ష నుంచి తప్పించుకోవచ్చుని, ఈశ్వరుడు మన పట్ల పక్షపాతం వహిస్తాడు అని ఆలోచించడం చాలా పెద్ద నేరం అవుతుంది. ఇటువంటి పక్షపాతాన్ని ఆశించి ఉపాసన చేయకూడదు. ఉపాసన వల్ల ఈశ్వరుడిని ప్రసన్నం చేయగల సద్భావనలు కలగాలని, సత్ప్రవృత్తుల్లో నిమగ్నమయ్యేంతటి ప్రేరణ, సామర్థ్యం, ధైర్యం మనకు కలగాలని; భయము ప్రలోభము ఎదుర్కోవల్సిన పరిస్థితులు కలిగినప్పుడు సన్మార్గం నుండి తప్పుకోకుండా ఉండడానికి కావలసిన దృఢసంకల్పం కలగాలని కోరుకోవాలి. అదే ఈశ్వరుని కృపకు నిదర్శనం. పాపమంటే భయం, పుణ్యమంటే ప్రేమ - ఇవే భక్తుని లక్షణాలు. మనిషి ధరించే బట్టలను బట్టి, బొట్టు, జంధ్యం, మాలని బట్టి, పూజ పునస్కారాల మీద అతని ఆస్తికత్వం ఆధారపడదు. అతని భావనాత్మక, క్రియాత్మక పద్ధతుల మీదనే అతని ఆస్తికత్వం, నాస్తికత్వం ఆధారపడి ఉంటుంది. ప్రతి ప్రాణిలో ఈశ్వరుడిని దర్శించేవాడు ఆస్తికుడు. కాబట్టి ప్రతిప్రాణి పట్ల ఔదార్యం, ఆత్మీయత, సేవ, సహకారాలతో మధురమైన వ్యవహారం కలిగి ఉండాలి. భక్తి అంటే ప్రేమ. ప్రేమికుడే భక్తుడు. అంతఃకరణలో భక్తి భావన ఉదయించిన వారి వ్యవహారంలో ప్రేమ జీవనదిలాగా ప్రవహిస్తుంది. అటువంటి భక్తుడు తన ప్రేమను సర్వవ్యాపకమైనదిగా చేసుకొని అందరితో సౌమ్యంగా వ్యవహరించి తన భక్తిని చాటుకుంటాడు. ఈశ్వరుడిని ఇలాగే దర్శించాలి. ఈ చరాచర సృష్టిలో సర్వత్రా దాగి ఉన్న పరమాత్మను తన జ్ఞాన దృష్టితో చూసి, తదనుగుణంగా తన కర్తవ్యాన్ని నిర్ధారించుకున్నవాడు ఈశ్వరుడిని దర్శించినవాడవుతాడు. తనలో పరమేశ్వరుడిని, పరమేశ్వరుడిలో తనని దర్శించగలిగే దివ్యదృష్టిని పొందినవాడు పూర్ణత్వం అనే జీవన లక్ష్యాన్ని సాధించాడని తెలుసుకోవాలి.

*- అనువాదం: శ్రీమతి జయలక్ష్మి*

## మూడు అసాధారణ సౌభాగ్యాలు

*అనుక్షణం లెక్కలేనన్ని ఎత్తుగడలు వేసి దాటవలసిన దుర్గమమైన దారి వంటిది మానవ జీవనం. ఈ దారంతా ముళ్ళపొదలు. ఒక్కసారి పడిపోతే తిరిగి ఎక్కలేనంత లోతైన గోతులు. ఇటువంటి మార్గంలో ఎవరి సహాయం తీసుకోకుండా, ఒంటరిగా, స్వశక్తితో ముందుకు సాగగలం అని ఎవరైనా అనుకుంటే వారు వెలుగు, మార్గదర్శనం లేకుండా తెలియని దారిలో ప్రయాణించాలనుకునే మూర్ఖులు అనుకోవాలి. జీవితంలో అడుగడుగునా వెలుతురు కావాలి, దారి చూపే వారుండాలి, అవి దొరికితే ప్రాణం పొందినంత సౌభాగ్యంగా భావించాలి.*

*ఈ సౌభాగ్యం ఎలా కలగాలి? జీవిత మార్గాన్ని ఎవరు ప్రకాశింపజేయాలి? ఈ ప్రశ్నకు కష్టపడి సమాధానం వెతికాను. మహాపురుషుల సత్సంగమే ఆ సుయోగ్యం. ఈ విషయాన్ని అర్థం చేసుకున్నాను, అంతరాళాల్లో నింపుకున్నాను, కాని అటువంటి మహాపురుషులు ఎక్కడ దొరుకుతారు? ఈ చిక్కుముడి విప్పగలిగిన వారికి రెండవ అసాధారణ సౌభాగ్యం కలిగినట్లే.*

*ఎవరైనా నా దగ్గరకొచ్చి, తమ దగ్గర ఒక దిక్సూచి ఉందని, మహాపురుషులున్న వైపు దాని ముల్లు తిరుగుతుందని చెప్తే, నా సర్వస్వాన్ని అమ్ముకునైనా దాన్ని కొనుక్కుంటా, అదే జీవితంలో అసాధరణ సౌభాగ్యం అని భావిస్తాను.*

*- సంత్ ఎమర్సన్*

**మనం వస్తాయి వస్తాయి అనుకునే అనేక కష్టాలు అసలు రావు**

రిపబ్లిక్ డే ప్రత్యేకం

# సాంస్కృతిక ఏకత్వమునకు చిహ్నం

మన దేశము, మహా మహిమాన్వితమైన దాని సంస్కృతి యొక్క గొప్పతనం ఎంత విస్తృతమైనదో, మనదేశ చిహ్నం యొక్క గొప్పతనం అంతే విస్తృతమైనది. దీనిని మనం అశోక చక్రవర్తి వారసత్వంగా పొందామని జనశృతి. కాశీ పట్టణానికి సమీపంలో ఉన్న సారనాథ్‌లో బుద్ధ భగవానుడు మొట్టమొదటిసారి తన జ్ఞాన నేత్రంతో ఈ ప్రపంచాన్ని అవలోకించాడు. ఆ మహత్తర ప్రదేశంలో అశోక చక్రవర్తి శిలాఫలకంతోపాటు, ఈ ప్రముఖమైన చిహ్నాన్ని కూడా ప్రతిష్ఠింపచేశాడు. దీనినే మనదేశ చిహ్నంగా స్వీకరించడం జరిగింది. దీని నుండి మనకు ఒకవైపు బుద్ధ భగవానుని యొక్క అశోక చక్రవర్తి యొక్క సందేశం లభించడమే కాక, ఇంకొక వైపు ఎల్లలులేని మన భారతీయ సంస్కృతి యొక్క ప్రతిబింబం కూడా, దీనిలో కనిపిస్తుంటుంది.




అశోక చక్రవర్తి కాలంలో ఈ చిహ్నాన్ని నిర్మించటం, దీనిని అమలులోనికి తేవటము ఎప్పుడు ఏ విధంగా జరిగింది అనే విషయమై చరిత్రకారులు ఇప్పటికి స్పష్టంగా చెప్పలేక పోతున్నారు. ఐతే ఈ చిహ్నానికి అశోక చక్రవర్తికి సంబంధం ఉన్నదని, ఈ చిహ్నం ఆయన కన్నా ముందే వాడుకలో ఉన్నదనే సత్యం ధృవీకరించబడింది. ఋషుల జ్ఞానం యొక్క సర్వోన్నతమైన స్థితిని మనకు ఈ చిహ్నం దర్శింపచేస్తున్నదనే సత్యం ఈ చిహ్నంలో అంతర్గతంగా దాగి ఉన్న అర్థం ద్వారా వెల్లడి అవుతున్నది.

మన దేశ చరిత్ర, చిహ్నముల యొక్క ప్రాముఖ్యత గురించి మనకు అడుగడుగునా తెలియచేస్తున్నది. సాంకేతిక భాషలో ఆలోచనలను, భావనలను చిహ్నాల ద్వారా, చిత్రాల ద్వారా తెలియజేసే పద్ధతి మనదేశంలో వేదకాలం నాటి నుంచే అమలులో ఉన్నది. బహుశా ఈ పద్ధతినే అశోక చక్రవర్తి యొక్క వారసత్వంగా లభించిన ఈ చిహ్నంలో కూడా ఉపయోగించటం జరిగి ఉంటుంది. మొదటిసారి, మామూలుగా ఈ చిహ్నాన్ని చూసినప్పుడు, ఇందులో చూపించబడిన సింహము శక్తికి, గౌరవానికి చిహ్నంగా అనిపిస్తుంది. గుఱ్ఱం గతిని, చలనానికి శక్తిని ప్రదర్శింపచేస్తుంది. ఆవు కఠినమైన పరిశ్రమ, ధైర్యం అయితే ఈ రెండింటి మధ్య ఉన్న చక్రము ధర్మం యొక్క వేగవంతమైన గరిమను (ఔన్నత్యాన్ని) సూచిస్తున్నది.

అయితే విషయాన్ని ఇంతటిలో సరిపెట్టలేము. ఈ చిహ్నం యొక్క ఖచ్చితమైన, అసలైన, తాత్పర్య సహితమైన అర్థాన్ని తెలుసుకోవాలంటే, మనం ఋగ్వేదకాలం నాటి ఋషుల పరిశోధనలను అధ్యయనం చెయ్యవలసిన అవసరం ఉన్నది. ఋగ్వేదము ఈ యావత్ ప్రపంచంలోని సంపూర్ణ మానవజాతి యొక్క నాగరికతను తెలియజేసే అత్యంత ప్రాచీనమైన గ్రంథము. ఈ గ్రంథము యొక్క భాష కూడా మనదేశ చిహ్నంవలెనే సంకేతపరమైనది. క్లుప్తంగా చెప్పాలంటే, ఈ చిహ్నం కూడా ఋగ్వేదం నుండే జనించింది. ఈ చిహ్నం తన సమగ్ర రూపంలో ఈ సృష్టి యొక్క నిరంతరత, జీవితము, ఆ జీవితంపై అన్నింటికి ఆధారభూతమైన ఒక పరమ మూలశక్తి యొక్క నియంత్రణ మొదలైన అంశాలను ప్రదర్శిస్తున్నది.

సృష్టిని గురించిన జిజ్ఞాస, మానవుని ఉత్పత్తి ఎంతో ప్రాచీనమైనవి. తను జనించిన కాలం నుండే మానవుడు ఈ సృష్టి నిర్మాణానికి, పృథ్వి పైన జీవితానికి ఏమైనా లక్ష్యమున్నదా అన్న విషయాన్ని గురించిన పరిశోధనలో నిమగ్నమై ఉన్నాడు. విజ్ఞానం ఉన్నత శిఖరాలకు చేరుకున్న నేటియుగంలో కూడా ఈ జిజ్ఞాస, వేదకాలం నాటి వలెనే తీవ్రమైన స్థాయిలో ఉన్నది. ఋగ్వేదంలోని పదవమండలానికి చెందిన నాసదీయసూక్తంలో, సృష్టి నిర్మాణానికి సంబంధించిన ఈ ప్రశ్న ఎంతో తీవ్రంగా చర్చించబడటమే కాక, దానికి సరియైన సమాధానాన్ని సమకూర్చే ప్రయత్నం కూడా చేయబడింది. చివరగా తన జ్ఞానానికి రేఖలను, హద్దులను సూచిస్తూ "ఈ సృష్టి ఎక్కడి నుండి ఆవిర్భవించినది, దీనికేదైనా ఆధారమున్నదా, లేదా అన్న విషయాలన్నింటిని ఆకాశంలో

**ప్రశాంతతకి, బద్ధ శత్రువు కోపం**

సర్వత్రా వ్యాపించి ఉన్న ఆయనొక్కరికే తెలుసు అని అంగీకరించటం జరిగింది. (ఋ. 10/129/7)

ఈ నాసదీయసూక్తము సృష్టిని గురించిన జిజ్ఞాసను వ్యక్తీకరించిన అత్యంత ప్రాచీన సూక్తము. 'సృష్టి యొక్క ఉత్పత్తి అతి ప్రాకృతికమైనది' అని పురాతన అభిప్రాయం. సృష్టి నిర్మాణము, ప్రకృతిలోని కొన్ని శక్తుల ద్వారా జరుగుతుంది అన్న సత్యము కూడా ఇందులో అంగీకరించబడింది. వేదకాలంనాటి ఋషులు ఈ ప్రాకృతిక శక్తులను దైవీశక్తులుగా నామకరణం చేశారు. "దేవతలందరు కలసి జగత్తును సృష్టించారు" అని వారు స్పష్టం చేశారు. ఋగ్వేదంలోని నాసదీయ సూక్తంలో "జ్ఞానము యొక్క అభివృద్ధితో పాటు, ఈ జగత్తు యొక్క ఉత్పత్తి అన్నింటికి ఆ పరమమూలశక్తి నుండి క్రమంగా అభివృద్ధి చెందినట్లు చెప్తూ, ప్రాకృతిక శక్తులు ఇందుకు కారణభూతములుగా పనిచేసినట్లు భావించబడింది. వేదధర్మములకు ప్రాణము వంటి ఋషులు, ఈ పరమమూలశక్తిని పరమ పురుషుడు, హిరణ్యగర్భుడు, ప్రజాపతి, విశ్వకర్మ మొదలైన వివిధ నామాలతో సంబోధించారు. ఉపనిషత్తులలోని శృతి కూడా ఈయనను విశ్వాత్మ, పరబ్రహ్మ అని అభివర్ణించింది.

పురుష సూక్తంలో ఈ ఆద్య దైవీ సహజశక్తికి వైదిక ఋషులు 'పరమ పురుషుడు' అనే నామధేయాన్నిస్తూ, ఈయనను గురించి అత్యద్భుతంగా, అపూర్వంగా వర్ణించారు. ఆ వర్ణనను అనుసరించి ఈయన వేయి శిరస్సులు, వెయ్యి కళ్ళు, వెయ్యి చేతులు, వెయ్యి పాదాలు కలిగి ఉంటాడు. అంతేకాక ఆయన ఉనికి సర్వత్ర వెలుగొందుతూ ఉంటుంది. (ఋ. 10/90/1) పరమ పురుషుడు సమస్త భూతముల నుండి ఉద్భవించిన ప్రకృతిని తన ఆచ్ఛాదనం లోనికి తీసుకొని, మానవ శరీరంలోని పది అంగుళాల స్థానం అంటే హృదయమనే గుహలో స్థానమేర్పరుచుకుంటాడు" అని కూడా ఇదే వేదమంత్రంలో చెప్పబడింది. దీనితో పాటే మంత్ర ద్రష్టయైన ఋషి "ఆ పురుషుడే ఇంతకు ముందే ఉన్నటువంటి, ఇక ముందు కూడా ఉండబోయేటటువంటి జగత్తు కూడా!" అనే సత్యాన్ని దర్శించాడు.

ఈ పురుషునిలోని నాల్గవ భాగంలో దృశ్యజగత్తు అంటే మృత్యులోకపు (భౌతిక జగత్తు) ప్రాణులు ఉంటారు. మిగిలిన 3/4వ వంతు భాగంలో దివలోక వాసులు అంటే అదృశ్యులు, నాశనంలేనివారు అక్షరుల వంటి వారితో కూడిన దివ్యలోకం ఉంటుంది. వైదిక ఋషుల యొక్క ఈ కథనం వల్ల మన కంటికి కనపడుతున్న సృష్టి ఏదైతే ఉందో అది కేవలం 1/4వ వంతు మాత్రమే అని స్పష్టమవుతున్నది. 3/4వ వంతు భాగము అదృశ్యంగా ఉండి, సమస్త భూతజాలములతో నిండిన ప్రకృతిని తన అదుపులోనికి తీసుకొని ఉంచుకుంటుంది. ఈ పరమ పురుషుడే బ్రహ్మాండము మొదలుగా గల వాటన్నింటి యొక్క ఉత్పత్తికి కారణము. ఈ సత్యాన్ని నిర్ధారిస్తూ, "ప్రకృతిలోని సమస్త దైవీశక్తులు పరమ పురుషుని ద్వారా ప్రసాదించబడిన జాగృతమైన (చైతన్యవంతమైన) నిర్మాణ సామాగ్రి నుండి, సృష్టి యజ్ఞమునకు అవసరమైన సరంజామాను సమకూర్చుకుంటాయి" అని చెప్పబడింది. సృష్టిలో నిరంతరము అనవరతము జరుగుతూ ఉండే క్రియ, ప్రతిక్రియలనే ఋషులు "సృష్టి యజ్ఞం" అన్నారు. ఇంతేకాదు, ఆ ఆద్యదైవీ సహజశక్తి నుండి బ్రహ్మాండము, సృష్టి యొక్క విభిన్న ఘటకముల యొక్క ఉత్పత్తిని గురించి చెప్తూ, వీటిని పరమ పురుషుని యొక్క అంగ ప్రత్యంగములతో పోలికను సారూపత్యను చూపిస్తూ ప్రత్యేకమైన వ్యాఖ్యానాన్ని కూడా చేశారు.

మన దేశ చిహ్నంలో కూడా ఇదే సత్యము ఒక విలక్షణమైన అద్భుత రీతిలో చూపించబడుతున్నది. అశోక చిహ్నంలో కనపడే నాలుగు సింహాలు, వాటి నాలుగు పాదాలు ఆ దైవీ సహజశక్తి యొక్క నాలుగు అంశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నవి. ఈ చిహ్నాన్ని మనం ఏ దిక్కులో చూసినా, సింహాల తాలుకు మూడు ముఖాలు, నాలుగు పాదాలే కనపడతాయి. ఆ మూలశక్తి యొక్క నాలుగు అంశాలలో, మూడు ఆకాశంలో ఉంటాయని దీని అర్థం. సింహాల మాధ్యమంగా ఆ సహజశక్తిని వ్యాఖ్యానించుట దీని యొక్క సార్వభౌమత్వాన్ని నిరూపిస్తున్నది. అశోక చిహ్నంలోని సింహాలను ఆధారంగా చేసుకొని ఉన్న అవు, చక్రము ఆ దైవీ సహజశక్తి యొక్క ఒక అంశకు చిహ్నంగా, దృశ్యజగత్తులోని ఒక భాగంగా మనకు దర్శనమిస్తుంటాయి. ఇందులోని ఆవు, గుఱ్ఱము చైతన్య జగత్తుకు ప్రాతినిధ్యం వహించటంతోపాటు, ఆ దైవీశక్తిని, ప్రకృతిని మనకు దర్శింపచేస్తున్నాయి. దీనికి సంబంధించి ఋగ్వేదంలో ఒక ముఖ్యమైన ఋక్కు ఉన్నది.

**తస్మాదశ్వా అజాయత ఏ కే చోభయాదతః ।**
**గావో హ జజ్ఞిరే తస్మాత్తస్మాజ్జాతా అజావయః ॥**
**– ఋ. 10/90/10**

ఈ ఋక్కు దైవీ సహజశక్తి నుండి ప్రాణి జగత్తు ఉత్పత్తికి చెందిన రహస్యాన్ని తెలియజేస్తున్నది. దైవీశక్తి నుండే గుఱ్ఱములు, పైనా క్రిందా దంతములు గల పశువులు, వాని నుండి ఆవులు ఉత్పన్నమైనట్లు వైదిక ఋషులు చెప్తున్నారు. మేకలు, వృక్షములు కూడా వాని నుండే జనించినవి. ఈ ఋక్కులో వర్ణించబడిన

**నవ్వుతూ నవ్విస్తూ ఉండేవారికి ఏ అనారోగ్యం రాదు**

"అజావయః" అనే శబ్దమునకు మేక మరియు వృక్షములు అని అర్థము. వేదాలలో అయిదు ప్రాణులకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత నిచ్చినట్లు ఈ క్రమంలో మనం ముఖ్యంగా తెలుసుకొనవలసిన విషయం. అవి పురుషుడు, గుఱ్ఱము, ఆవు, మేక మరియు గొర్రె.

మనదేశ చిహ్నంలోని గుఱ్ఱము, ఆవు ద్వారా చైతన్య జగత్తు దర్శించబడింది. ఇందులో సంకేతపరమైన మరొక రహస్యం కూడా ఉన్నది. మన వైదిక జ్ఞానాన్ని అనుసరించి ప్రకృతి, పురుషుల సంయోగ ఫలితంగా సృష్టి ఏర్పడినట్లు చెప్పబడుతున్నది. అంటే ప్రకృతి ఆధారభూత తత్వమైన పరమ పురుషుడు (మూల శక్తి)తో సంయోగం చెంది, ప్రకృతిలోని విభిన్న శక్తులను ఘటకములను నిర్మింపజేసుకుని, ప్రకృతి సంపూర్ణ రూపంలో ప్రకటీకృతమవుతున్నది. ఈ విధమైన ప్రకృతి పురుషుల సంయోగాన్ని మన అశోక చిహ్నంలో గుఱ్ఱము-ఆవు బొమ్మల ద్వారా చూపించడం జరిగింది.

దైవీ సహజశక్తి యొక్క శక్తివంతమైన చలనాన్ని గుఱ్ఱము ప్రతిబింబిస్తే, చక్రము యొక్క రెండవవైపున ఉన్న ఆవు ప్రకృతిని, తల్లివంటి ఆమె పోషణ శక్తిని అభివ్యక్తం చేస్తున్నది. ఆద్య సహజ దైవీ శక్తి, ప్రకృతిల సంయుక్త ప్రయాస ఫలితమే ఈ సృష్టి. అలా ఏర్పడిన సృష్టియే జీవన చక్రము లేదా ధర్మ చక్రరూపములో పనిచేస్తూ ఉన్నది. సమస్త ప్రాణులను తనలో ధారణ చేసి ఉన్న ధర్మచక్రమే ఈ సృష్టి చక్రము!

ఆధునిక విజ్ఞానవేత్తలు కూడా ఈ పరిస్థితుల గురించి చెప్పిన వివరణలన్నీ కూడా ఈ సృష్టి చక్రమును గురించిన వ్యాఖ్యానములే! ఈ పరిస్థితులను (eco system) ను నియంత్రించగలిగేది ఒక్క దైవీ సహజ శక్తియే అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఋషులు ఈ సత్యమును ఈ క్రింది విధంగా ధృవీకరిస్తున్నారు.

**స సూర్యః పర్యురు వరాంస్యేంద్రో**
**వవృత్యాద్రథ్యేవ చక్రా ।**
**అతిష్ఠంతమపస్యం న సర్గం కృష్ణా**
**తమాంసి త్విష్యా జఘాన ॥ - ఋ. 10/89/2**

**అగ్నిరింద్రో వరుణో మిత్రో అర్యమా**
**వాయుః పూషా సరస్వతీ సజోషసః ।**
**ఆదిత్యా విష్ణుర్మరుతః స్వర్బృహత్సోమో**
**రుద్రో అదితిర్బ్రహ్మణస్పతిః ॥ - ఋ. 10/65/2**

అనగా సృష్టి చక్రములో అగ్ని, ఇంద్రుడు అంటే విద్యుత్తు, వరుణుడు అనగా జలం, మిత్రుడు అనగా అన్నము, అర్యమ అంటే సూర్యుడు, వాయు అనగా గాలి, పూషా అనగా పృథ్వి సరస్వతి అంటే మధ్యమ వాక్కు, ఆదిత్యాః అనగా ద్వాదశ ఆదిత్యులు, మరుత్ అనగా మరుద్గణములు, విష్ణు అనగా వ్యాపకమైన ఆకాశము, స్వర్బృహత్సోమో అనగా స్వయం ప్రకాశితమైన గొప్ప ఔషధులు, రుద్ర అనగా ప్రాణము. ఇవి అన్నీ, వీనితోపాటు ప్రకృతి, బ్రహ్మాండమంతా పాలించే ప్రభువు". వీరంతా సర్వత్రా ఉన్నారు అని పైన చెప్పబడిన మంత్రములలో దాగి ఉన్న అర్థము.

ఇక చిహ్నంలోని చక్రం-వైదిక మహర్షులు సృష్టి చక్రంలో సంవత్సరకాలానికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తించారు. సంవత్సరమనేది సూర్యునికి, భూమికి ఉన్న సంబంధాలతో సంబంధం కలిగి ఉంటుంది. కాలాన్ని పగలు-రాత్రి, పక్షము-మాసము, అయనము, సంవత్సరము అని విభజించటము జరిగింది. దీనినే ఋగ్వేదంలో ఒక సంవత్సరము లేదా 365 దినములు లేదా 720 అహోరాత్రాలుగా వర్ణించబడింది. సృష్టిచక్రంలో ఈ సంవత్సరానికి తనదైన ప్రాముఖ్యత ఉన్నది. చక్రములోని 24 చువ్వలు, సంవత్సరకాలంలోని 24 పక్షములుగా చెప్పబడినవి. వైదిక ఋషులు ఎప్పుడు పిండాండాన్ని బ్రహ్మాండముతో పోల్చి చూస్తుంటారు. ఈ చక్రమును మానవ శరీరంతో పోల్చడం కూడా సబబే! ఈ విధంగా చూస్తే, ఈ చక్రము యొక్క నాభి (ఇరుసు), పరమ సహజతత్వముగా, శరీరంలోని 5 పంచభూతములు, 5 జ్ఞానేంద్రియములు, 5 కర్మేంద్రియములు, 5 ఇంద్రియములకు చెందిన విషయ వాసనలు లేదా తన్మాత్రలు మరియు 4 అంతః కరణములు. మొత్తం కలిపి 24 తత్వములకు చక్రము యొక్క చువ్వలు ప్రాతినిథ్యం వహిస్తున్నాయి. వీటన్నింటి యొక్క క్రియాశీలత దైవీ సహజ శక్తిపైననే ఆధారపడి ఉంటుంది. జీవితం అంతమైనప్పుడు ఈ అన్ని తత్వములు ప్రకృతిలో లయమైపోతాయి. తదనుగుణంగా దైవీ సహజశక్తి కూడా ఆ ఆద్యదైవీ సహజ శక్తిలో విలీనమైపోతుంది.

ఉపనిషత్తులకు చెందిన శృతులలో, ఈ సత్యాన్ని స్పష్టం చేసే అనేక కథలు లభిస్తాయి. మాండ్యూకోపనిషత్తులో ఈ ఆద్య దైవీ సహజ శక్తినే 'పరబ్రహ్మ' అని వ్యాఖ్యానించబడింది. ఈయన నాలుగు కాళ్ళు కలిగిన వానిగా కూడా నిరూపించటం జరిగినది. శ్వేతాశ్వతర ఉపనిషత్తులో కూడా ఋషులు ధ్యానయోగం ద్వారా, "ఈ సృష్టి- దాని నిర్మాణము" నకు సంబంధించిన జిజ్ఞాస కలిగిన వారికి, ఇలాంటివే కొన్ని సార్థకమైన, అర్థవంతమైన సమాధానాలను సమకూర్చారు.

ధర్మచక్రమును అమలులోకి తెచ్చిన బుద్ధ భగవానుని నీతి వాక్యములతో పాటు, సారనాథ్ యొక్క శిలాఫలకములో ఈ

**ఏ కష్టాలు లేకపోవడం సుఖం కాదు**

చిహ్నమును స్థాపించుటలో ఒక రహస్యమైన అర్థము ఇమిడి ఉన్నది. అదేమిటంటే వైదిక జ్ఞానమునకు, బుద్ధ భగవానుని ప్రవచనములకు మధ్య ఎటువంటి విరోధము లేదు. బుద్ధుడు వ్యతిరేకించిందల్లా మూఢ నమ్మకాలను, గుడ్డి సాంప్రదాయాలను, చెడు ఆచారాలను, తర్కహీనమైన నియమాలను, పద్ధతులను. అందుచేత దైవీ సహజశక్తి అంటే ఎవరినైతే పరబ్రహ్మ అని, పరమేశ్వరుడని చెప్పుకుంటున్నామో, ఆయన విషయంలో బుద్ధుడు మౌనంగానే ఉన్నాడు. ఎందుకంటే అనుభవమొక్కటే సత్యమైనప్పుడు, నిరుపయోగమైన తర్కాలు చిక్కుముడులుగానే ఉంటాయి.

"ఈ యావత్ ప్రపంచము సంయోగముల, సంబంధములతో ఏర్పడిన విషయమే" అన్న అంశాన్ని ఆయన తప్పనిసరిగా నొక్కి వక్కాణించారు. సంబంధాలనేవి లేకుండా తప్పించుకోగలిగిన అంశమొక్కటి కూడా లేదని ఆయన వెల్లడించారు. అందుచేత మనం జీవన సంబంధాలను దుఃఖం నుండి తొలగించేవిగా, మోక్షమార్గం వైపు నడిపించేవిగా ఉండేటట్లు కళాత్మకమైన రీతిలో మలచుకోవాలని ఆయన ఉపదేశించారు. "జీవితం ఎల్లప్పుడు సాగిపోతూనే ఉంటుంది. మరుక్షణంలోనే క్రొత్తదిగా మారే ఒక నిరంతర ప్రవాహమే ఈ జీవితం. నామ రూపాలు క్షణక్షణము మారిపోతూనే ఉంటాయి" ఇదే బుద్ధుని వేదాంతం బౌద్ధమతంలోని క్షణిక వాదం. ఇక్కడ మార్పు అనేది లేని వస్తువే ఉండదు. "మారిపోతూ ఉండే వ్యవహారం, ఈ వ్యవహారాన్ని నడిపించే ప్రకాశవంతమైన శక్తి" – ఇవి రెండూ మాత్రమే మార్పు లేనివి! సృష్టి చక్రంలోని ఈ సత్యాన్ని బుద్ధ భగవానుడు అంగీకరించాడు. దానితోపాటే ఆ ఆద్యదైవీ సహజశక్తి యొక్క ఉనికిని కూడా అంగీకరించాడు. మనదేశ చిహ్నంలో ఈ వేదాంత సత్యమే అభివ్యక్తమవుతున్నది.

మనదేశ చిహ్నానికి సరిగ్గా క్రింద భాగంలో "సత్యమేవ జయతే" అని వ్రాయబడి ఉన్నది. మండక ఉపనిషత్తులో, ఋషి అనుభూతి చెందిన వేదవాక్యమిది! సత్యానికే జయం లభిస్తుంది అని ఈ వాక్యానికి అర్థం. ఇంకా లోతుగా తీసుకుంటే ఉపనిషత్ లోని ఋషులు" దైవీ సహజశక్తియే సత్యము, ఇది సర్వత్రా విజయాన్ని సాధిస్తుంది" అని అభివర్ణిస్తున్నాడు. ఈ సనాతన సత్యమును అనుభూతి చెందాలంటే మనం కూడా మన జీవితంలో సత్యమైన నీతి మార్గాన్ని అవలంభించాలి. ఆ పరమ పురుషుడు, పిడికిలి ప్రమాణం కలిగిన మన హృదయకుహారంలోనే ఉన్నాడు కాబట్టి ఈ అనుభూతి పొందటం కోసం మనం ఎక్కడెక్కడో వెదకనవసరం లేదు.

వైదిక ఋషులు హిరణ్యగర్భుడు, విశ్వకర్మ, ప్రజాపతి, పరమ పురుషుడు. ఇలా వివిధ నామాలతో పిలచిన ఆ దైవీ సహజ శక్తియే, ఉపనిషత్‌లలో కూడా పరబ్రహ్మ, విశ్వాత్మ, పరమేశ్వరుడు అని కీర్తించబడ్డాడు. పైగంబర మహమ్మద్ ఈయననే ఖుదా అని, అల్లాహ్ అని పిలిచారు. మహాత్ముడైన ఏసుక్రీస్తు ఈయననే "దేవుడు, పరమేశ్వరుడు" – అని కీర్తించాడు. సిక్కుల గురువైన గురునానక్ ఈయననే అకాల పురుషుడు అని పిలిచాడు. అంటే మన దేశ చిహ్నము మన సాంస్కృతిక వారసత్వమునకు మాత్రమే కాదు, సాంస్కృతిక ఏకత్వమునకు కూడా ప్రతీకయే! అని అర్థమవుతున్నది! ఇంతేకాదు, ఇది మానవుని యొక్క ఆధ్యాత్మిక పురోగతికి అవసరమైన మార్గాన్ని కూడా వెల్లడి చేస్తున్నది. కానీ దీనికొక్క షరతు ఉన్నది. అదేమిటంటే, మనం "సత్యమేవజయతే" అనే ఆదర్శవాక్యాన్ని అమలుపరచగలగాలి!

*– అఖండజ్యోతి, ఫిబ్రవరి 2002*
*అనువాదం: శ్రీమతి కృష్ణకుమారి*

## ఏది పరమార్థం?

*ఒక సత్పురుషుడు మరణించి పరలోకాన్ని చేరుకొన్నాడు. చిత్రగుప్తుడు అతని కర్మల యొక్క జమాఖర్చుల గురించి ప్రశ్నించగా ఆయన తన జీవితంలో మూడు వంతుల భాగాన్ని భార్యాబిడ్డల కోసమే వృధా చేశానని, ఒక్క వంతు జీవిత భాగాన్ని మాత్రం దైవ ధ్యానానికి, జపతపాది పూజా కార్యక్రమాలకు వినియోగించానని బాధగా తెలియజేశాడు. చిత్రగుప్తుడు ఆ గృహస్థు కుటుంబ సభ్యుల కోసం వినియోగించిన కాలాన్ని పరమార్థంగా నిర్ధారించి పూజలు భజనలు వంటి కార్యక్రమాలకోసం గడిపిన కాలాన్ని వ్యక్తిగత లాభానికి ఉపయోగించుకోవటం వల్ల దానిని సాధారణమైనదిగా భావించి వదలివేయటం జరిగింది. గృహస్థు యొక్క అభిప్రాయానికి చిత్రగుప్తుని యొక్క న్యాయ నిర్ణయం పూర్తిగా వ్యతిరేకంగా ఉండటం ఆశ్చర్యకరంగా ఉండవచ్చును. కానీ ఏ శ్రమసాధన అయితే అనేకమందికి సౌకర్యం కల్గించటానికి, ఋణం తీర్చటానికి, సత్ప్రయోజనాలను నెరవేర్చటానికి ఉపయోగపడుతుందో దానిని పరమార్థంగా భావించక తప్పదు. అలాగే సమయం భగవత్ సంబంధమైన కార్యక్రమాల కొరకు వినియోగించినప్పటికి దానిలో వ్యక్తిగత ఆనందం, ముక్తి, మోక్షం వంటి స్వార్థాలు పెనవేసికొని ఉండటం వలన అవి పరమార్థికమైన వాటికంటే గొప్పవిగా భావించటానికి వీలులేదు.*

*– ప్రజ్ఞాపురాణం నుండి*

**ఏ విషయంలో అయినా ఎదగాలంటే అకుంఠిత దీక్ష కావాలి**

# రోగాలకు మించిన శత్రువులు ఈ మందులే

క్రీ.శ. 1670లో జర్మనీలోని ఒక మందుల తయారీ కంపెనీని ప్రశాంతంగా నిద్రపోవటానికి థెలిడోమాయిల్ అనుపేరుగల ఒక మందును తయారుచేసింది. ఆధునిక జీవితాలలోని పరుగు పందాలలో ఈనాటి మానవుడు చిక్కుకొనిపోయాడు. కాబట్టి నిద్రపట్టకపోవడం అనేది సాధారణ రోగం అయిపోయింది. విజ్ఞానము అభివృద్ధి చెందిన దేశాలలో అత్యధిక మందికి నిద్రలేమికి మందులు తయారుచేయటం కొరకు నిద్ర రావటం లేదు. ప్రజలు నిద్ర పట్టడానికి డాయజెపాయ్, మెప్రావొమెట బార్బ్యుట్రేట్స్ మొదలగు ఔషధాలను తయారుచేస్తున్నారు. ఈ మందులను తీసుకోవటం వల్ల శరీరంలో ఇతర వికారాలు ఉత్పన్నమవుతున్నాయి. జర్మనీలోని మందుల కంపెనీ ఒక కొత్త మందు "థెలిడోమాయిల్" అను పేరుతో ప్రకటనలతో మందుని విడుదల చేసింది. దీనివల్ల శరీరంపైన చెడు ప్రభావం పడదని, పొరపాటున ఈ మందును ఎక్కువగా తీసుకున్నా ఎలాంటి నష్టం (హాని) ఉండదు అని ఇతర కంపెనీల మందులు ఎక్కువ మోతాదులో తీసుకుంటే ప్రాణం ఆపదలో పడుతుందని, సరి అయిన మోతాదులో తీసుకున్నా శరీరంలో వికారాలు ఉత్పత్తి అవుతాయని ప్రచారం చేసింది.

హాని కలిగించవు అనే మందుల ప్రకటనల ఫలితంగా మందులు బాగా అమ్ముడు పోయినాయి. కొద్ది రోజులలోనే ఒక్క జర్మనీలోనే 15 కోట్ల మాత్రలు ప్రతినెల అమ్ముడయ్యాయి. కొద్ది సమయంలోనే ప్రపంచంలో షుమారు 50 దేశాలలో ఈ మందులు విభిన్న పేర్లతో 'లేబుల్' మార్చి ప్రచారం చేసారు. ప్రారంభంలో ఈ మందు శరీరంపైన ఎలాంటి దుష్ప్రభావం పడలేదు. కాని కొద్ది రోజుల తర్వాత ప్రచారం చేసిన ప్రకటనలలోని మొత్తము విషయాలన్నీ అబద్ధం అని ఋజువు అయింది. ఏ స్త్రీలు అయితే ఈ మందును సేవించరో వారి శరీరాలపైన మందు ప్రభావం పడటం వల్ల వికలాంగులైన పిల్లలకి జన్మనిచ్చారు. దీనివల్ల పుట్టుకతోనే చేతులు, కాళ్ళు వంకరలు తిరిగినాయి. ఈ రోగం రావటానికి కారణం పరీక్షిస్తే ఇలాంటి వికారాలు థెలిడోమాయిల్‌లో ఉండే 'గ్లెటెనిక్ యాసిడ్' కారణం అని తెలిసింది. దీని ప్రభావం తెలిసిన వెంటనే ఇంగ్లాండు, కెనడా దేశాలలో దీని అమ్మకాలన్ని నిలిపి వేశారు. అమెరికాకు ఈ మందు మీద మొదటి నుంచి నమ్మకం లేదు. మందు తయారు చేయటానికి పెట్టిన దరఖాస్తును రద్దు చేసింది. ఈ మందు హానికరమని తెలిసినప్పుడు జర్మనీయే కాకుండా ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, లెబనాన్, ఇజ్రాయెల్, రష్యా మొదలగు దేశాలు కూడా ఈ విధంగానే రద్దు చేశాయి.

ఈ హానికరమైన మందుపై చర్చలు జరిగినాయి. ఎలోపథిక్ చికిత్సకు ఉపయోగించే ఎక్కువ ఔషధాలు ఈ విధంగానే ఉంటాయి. అవి రోగము నిరోధించటంతోపాటు రోగికి హాని కలిగిస్తాయి. అప్పుడప్పుడు రోగినే చంపుతాయి. అమెరికాలో డై ఇథిలిన్ గ్లయికాల్ మందువల్ల, కొన్ని వందలమంది చనిపోయారు. ఫ్రాన్స్‌లో డాయి అయడోఎథిల్ పేరుగల మందు వల్ల కూడా కొన్ని వందలమంది ఇలాగే చనిపోయారు.

పోయినసారి 'ఫ్లూ' వ్యాపించినప్పుడు దాన్ని నిరోధించటానికి టీకాలను పరిశోధించారు. ఈ టీకాలను వ్యాపక రూపంలో వేగంగా ఉపయోగించారు. ఈ టీకాలు 'ఫ్లూ'ను ఆపాయి కాని వాటితో పాటు వేరే రోగాలను శరీరంలోనికి ఆహ్వానించాయి. ఈ విషయం తర్వాత తెలిసింది. టీకాల దుష్ప్రభావాన్ని పరీక్షించుట కొరకు శరీర శాస్త్రవేత్తల సమావేశము 'శాన్‌ఫ్రాన్సిస్కో' లో జరిగింది. ఈ మీటింగ్ చికిత్సా బోర్డు అధికారి డా॥ రానజ్ ఈ విధంగా అన్నారు - "ఫ్లూ వల్ల ఎంతమంది చనిపోయారో అంతకంటే ఎక్కువ మంది ఈ టీకాల కారణంగా చనిపోతారు".

'ఎలోపథిక్' చికిత్స పద్ధతి గురించి నిత్యం క్రొత్త క్రొత్త పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. దానివల్ల అన్ని రోగాలకి సంబంధించిన మందులను వాటికి ఉపశాంతి మందులు వారి వద్ద సిద్ధంగా ఉన్నాయి. కాని వీటిలో లోపాలు ఉన్నాయి. ఇవి రోగాన్ని తగ్గిస్తాయి కాని కొత్త రోగాన్ని తెచ్చి పెడతాయి. అసలు **రోగం యొక్క మూలకారణం తెలుసుకోకుండా ఉపశాంతి చికిత్సలు చేయటం వల్ల రోగాన్ని మించిన ఘాతకాలుగా మారతాయి.**

ఆధునిక కాలంలో చికిత్సా విజ్ఞానం ఎలాంటి ఔషధాలను తయారు చేయటంలో నిమగ్నం అయిందంటే రోగ కీటాణువులను చంపటంతోపాటు జీవ రక్షిత కణాలను కూడా సమానంగా చంపుతున్నాయి. ఆధునిక కాలంలో ఎలాంటి మందులు తయారు

**చిన్న చిన్న ఆనందాలు మనిషికి ఎప్పుడు ముఖ్యమే**

అవుతున్నాయి అంటే 'తోడేలు' వంటి పాత రోగాల నుంచి ఉపశమనాన్ని ఇస్తున్నారు కాని 'పులి' వంటి కొత్త రోగాన్ని తెచ్చిపెడుతున్నారు. చికిత్సా విజ్ఞానాన్ని అవగాహన చేసుకోవటం, రోగ మూలకారణాలని కనిపెట్టడం, ఆరోగ్య నియమాలను పాటించడం, ఆరోగ్య రక్షణ విధానాన్ని గురించి సమాజానికి తెలియజెయ్యాలి. కాని దానికి వ్యతిరేకంగా జరుగుతున్నది. ఔషధాల అన్వేషణలో కొత్త కొత్త పరిశోధనలు జరుగుతున్నాయి. నిత్యము కొత్త ఇంజక్షన్స్, క్యాప్సుల్స్ వస్తూ ఉన్నాయి.

ఈ మందులు తాత్కాలికంగా ఉపశాంతిని ఇస్తున్నట్లుగా కనిపిస్తున్నాయి. కాని ఇవి నిజంగా కంపెనీ వాళ్ళ లాభాలకు, దుకాణదారుల లాభాల కొరకే విక్రయింపబడుతున్నాయి. డాక్టర్లు కూడా ఎక్కువమంది వారి వృత్తి అభివృద్ధి కోసం ఇలాంటి మందులనే వ్రాస్తున్నారు. ఈ మందులు వాడుతున్నంత వరకు ఉపశాంతిగానే అనిపిస్తుంది. నష్టపోయేది, డబ్బు ఖర్చు అయ్యేది, ఆరోగ్యం పాడయ్యేది పాపం రోగులకే. అంతేకాక పూర్తిగా రోగం తగ్గుతుందనే ఆశతో కొత్త కొత్త మందులు కొత్త కొత్త చికిత్సల జంఝాటంలో రోగులు చిక్కుకుంటున్నారు.

ఈ పరిస్థితిని గురించి మరల ఆలోచన చేయవలసి ఉన్నది. ఇలాంటి తెలిసి తెలియని మందుల ప్రయోగాల వల్ల అనేకమైన దుష్పరిణామాలు ఎదురు అవుతున్నాయి. ఔషధాలు వాడటం వల్ల వచ్చే హానిపై ధ్యాస ఉంచటం అవసరమే కాదు, తప్పనిసరి కూడా. కొన్ని విషపూరితమైన మందుల ప్రభావాలను గురించిన చర్చ ప్రారంభంలోనే జరిగిపోయింది. ఇంకా చాలా మందుల దుష్పరిణామాలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకి 'క్షయ' బారి నుండి రక్షించటానికి ఈ రోజులలో బి.సి.జి. టీకాలు వేస్తున్నారు. ఈ టీకాలను గుడ్డిగా వాడుతున్నారు. టీకాలను వేయటం వల్ల గ్యారంటీగా 'క్షయ' వ్యాధి పూర్తిగా తగ్గుతుందా? ఇప్పటివరకు నిశ్చయంగా చెప్పలేదు.

చీకటిలో లోతు కనిపెట్టడంలాగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇది ఎలా ఉందంటే గుడ్డి ఎద్దు చేలో పడిన సామెత లాగా ఉన్నది. ఈ టీకాల వల్ల ప్రమాదాలు రావని చెప్పలేము. బ్రిటన్ ఆరోగ్యశాఖ మెడికల్ మెమొరాండమ్ 324 క్రమాంకంలో స్పష్టంగా చెప్పారు. బి.సి.జి. టీకాలు హానిరహితం అని గ్యారంటీగా చెప్పలేము. ఈ టీకాలు క్షయ వ్యాధిని నిర్మూలిస్తుందని గ్యారంటీ లేదు. ఈ మందుల స్పెషలిస్టు డా॥కె.నోవిల్ తన పుస్తకంలో బి.సి.జి. వాక్సినేషన్ థియరి అండ్ ప్రాక్టీస్‌లో అనేకమైన ప్రయోగాలు చేసి ఈ విధంగా వ్రాశాడు. ఈ మందుల ఫలితం ఉన్నా లేకపోయినా దీని కారణంగా లోపల బొబ్బలు పడి గాయపడటం, బాధాకరమైన ప్రతిక్రియలను చూస్తున్నాము. డా॥ నోవిల్ మశూచి టీకాల గురించి కూడా ఇలా వ్రాసాడు. ఈ టీకాలు వేయటం వల్ల గ్యారంటీగా మశూచి మరల రాదని చెప్పలేము.

ఈ విధంగా ప్రచారంలో ఉన్న ఔషధాలు ద్వారా రోగాలపై నియంత్రణ ఉంటున్నదని నమ్మకం లేదు. దీని కారణంగా అనేక దుష్ప్రభావాలు రావటం చూశాం. యాస్పిరిన్ మరియు పెన్సిలిన్ లను ఆ రోజులలో విచ్చలవిడిగా ఉపయోగించటం వల్ల దాని పరిణామాలను గురించి బ్రిటీష్ మెడికల్ అసోసియేషన్' సభ్యులు విచారము వెలిబుచ్చారు. పెన్సిలిన్ ఇచ్చేటప్పుడు ముందుగా రోగిని పరీక్షించి ఆ తర్వాత పెన్సిలిన్‌ను ఇవ్వవలసి ఉంటుంది. అలా జరగని పక్షంలో అనేకమైన దుర్ఘటనలు జరిగినాయి. బ్రిటీష్ మెడికల్ అసోసియేషన్ డా॥హేబిన్ అలోపతి మందుల వల్ల వచ్చే హాని కలిగించే విషయాలను చర్చిస్తూ ఇలా అన్నారు. రోజుకొక కొత్త పేరుతో వచ్చే అవాంఛనీయ మందులను ఆపటం కొరకు ఎవరు ప్రయత్నం చేయటం లేదు.

స్పెషలిస్ట్ డాక్టర్లు కూడా అలోపతి మందులను విచ్చలవిడిగా వాడటం వల్ల రాబోయే ఆపదలను గురించి చింతిస్తున్నారు. చాలా రోజుల క్రిందట బ్రిటీష్ మెడికల్ జర్నల్‌లో ఒక ప్రసిద్ధ వైజ్ఞానికుడు తన అనుభవాన్ని ఇలా వ్రాసాడు. టెట్రాసైక్లిన్ వర్గం యొక్క యాంటి బయోటిక్ మందుల ప్రయోగం వల్ల ఒకసారి కొంత మంది రోగులకు నాలుకపైన వెంట్రుకలు మొలిచాయి. ఇలాంటి ఉపద్రవాలు ఇంకా చాలా రావచ్చునని వ్రాసారు. డాక్టరీ పత్రిక లాన్సెట్‌లో ఒక విషయం ముద్రించారు. ఒక రైతు తన ఆవుకి జబ్బు నివృత్తి చేయటానికి రెండు సంవత్సరాల వరకు పెన్సిలిన్ ఇంజక్షన్‌లను ఇప్పించాడు. దాని ఫలితంగా ఆవు పాలు విష పూరితమైనాయి. ఆ పాలు త్రాగిన వాళ్ళు చర్మ రోగానికి గురయ్యారు.

పోలియో నిరోధించటానికి టీకాలను ఆవిష్కరించడానికి కెనడా టొరెంటో విశ్వవిద్యాలయంలో కోతులపైన ప్రయోగించారు. ఈ ప్రయోగానికి 18000 కోతులను ఎన్నిక చేశారు. ఈ ప్రయోగాల వల్ల పాపం అన్ని కోతులు చనిపోయాయి. తర్వాత గుఱ్ఱాలు, చింపాంజీలు, కోడి పిల్లలపైన ప్రయోగాలు చేసారు. దానివల్ల పోలియో నివారణకి టీకా లభించలేదు కాని ఆ జంతువులు మృత్యు ముఖంలోకి వెళ్ళవలసి వచ్చింది.

ఫిలిడెల్ఫియాలో ఉండే డా॥రాబర్ట్ వైజ్ తన చికిత్స అనుభవాల తర్వాత అతను ఒక నిర్ణయానికి వచ్చాడు. సల్ఫాడ్రగ్స్ మరియు

**కుతూహలం ఉంటే సరిపోదు సాధించాలన్న పట్టుదల ఉండాలి**

యాంటి బయాటిక్ మందుల వల్ల కేవలం సాధారణమైన కీటాణువులు నశిస్తాయి. కాని వాటిని ప్రయోగించటం వల్ల స్టెఫిలోకాకస్ (staphylococcus) అనే జాతికి చెందిన హాని కలిగించే కీటాణువులు ఉత్తేజితమై ఇంకా బలాన్ని పుంజు కుంటాయి. ఇవి ముందు కన్నా ఎక్కువ హాని చేస్తాయి. డాక్టర్ మెల్విన్ కీన్ "నేరుగా నరకానికి వెళ్ళటానికి ఇదే దారి" అని చెప్తూ ఆయన ఋజువులతో నిరూపించారు. మందుల వల్లనే కుంటి, గ్రుడ్డి, మూగ, చెముడు, నపుంసకుడు మరియు వికృతమైన తలతో జన్మిస్తున్నారు. ఇటువంటి వారిని మనము తరతరాలుగా చూస్తున్నాం. బజారులో అమ్మే బియ్యం, పండ్లు, కూరలు, పాలు, పంచదార మొదలగు పదార్థములలో క్రిములు లేకుండా ఉండటానికి వాటిపైన అనేక రకములైన మందులను జల్లుతూ ఉంటారు. విషపూరితమైన మందుల వలన వంద సంవత్సరాల తర్వాత మన వంశస్తుల ఆకృతులు, వికృతులు శారీరక, మానసిక స్థితులు ఎలా మారతాయో మన ఊహకు కూడా అందదు.

విషపూరితమైన మందులు కొంచెము అయినప్పటికి దాని ప్రభావము వల్ల మానవుని శరీరంలో అనేకమైన వికృత రూపాలను కలిగిస్తాయి. మందు జల్లకుండా వాడితే వచ్చే హాని కన్నా మందులు జల్లిన తర్వాత వచ్చే హానియే ఎక్కువ. జర్మనీ దేశస్థుడయిన ఫెడరల్ ఫుడ్ లేబొరేటరీ అధ్యక్షుడు ప్రొఫెసర్ వాల్టర్ ససీ మరియు ఇతర డాక్టర్ల యొక్క అభిప్రాయం ప్రకారంగా ఈ రసాయనాల మిశ్రమము వలన ఊహించలేని జబ్బులు ఉత్పన్నం అవగలవు. ఆ రోగం రావటానికి కారణాలు తెలుసు కోవటం కూడా అసంభవం. పశువులకు మాంస వృద్ధి కోసము ఇంజక్షన్స్ చేస్తున్నారు. ఆ మాంసం యొక్క ప్రభావం వల్ల నపుంసకత్వానికి గురి అవుతున్నారు. ఇలాంటివి అనేకమైన సంఘటనలు కెనడా వార్తా పత్రికలలో వెలువడినాయి.

పైన చెప్పబడిన ఆధునికమైన అలోపతి మందుల వివరణ కొంచెమే ఇవ్వబడినది. రాబోయే రోజులలో ఔషధముల ప్రభావములు చాలా ఎక్కువగా కనిపిస్తాయి. చికిత్సా విధానము మారవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. **రోగం యొక్క మూల కారణాన్ని తెలుసుకొని దాన్ని నిర్మూలించటానికి ప్రయత్నం చెయ్యాలి.** ఇది వైద్యుల యొక్క కర్తవ్యం. సాధారణంగా రోగాలు రాకుండా ఉండటానికి మందులపైన ఆధారపడకుండా ప్రాకృతిక జీవన చర్య ఎక్కువ మంది స్వీకరించాలని సమాజానికి గట్టిగా బోధించవలసిన అవసరం ఉంది. తెలిసి తెలియని మందుల వాడుకను ఆపేయ్యాలి.

*- అఖండజ్యోతి, జూన్ 1980*

*అనువాదం: శ్రీమతి లక్ష్మీరాజ్యం*

---

## సంకల్పంతో సుగంధం

*మహారాజు భిషక అనంగపాలుడు స్నానానికి ఉపక్రమించాడు. ప్రతి రోజు వారి స్నానానికి ఉపయోగించే నీటిలో చందనం లేదా గులాబి వంటి ఏదో ఒక సుగంధ ద్రవ్యం కలిపేవారు. కాని నేడు ఏదో అద్భుతమైన, కొత్త సువాసన తెలుస్తోంది. అదేంటో తెలుసుకోవడానికి పరిచారికను పిలిచి ప్రశ్నించాడు రాజు. ముందు రోజే కొత్తగా చేరిన పరిచారిక వారికి నీటిని సిద్ధం చేసిందని తెలిసి, ఆమెను పిలిపించారు. ఆ కొత్త పరిచారికను విచారిస్తే, తాను ఆ నీటిని తన పుట్టింటి నుండి ప్రత్యేకంగా రాజుగారి కోసం తెచ్చానని చెప్పింది. ఆమె పుట్టిల్లు గంధమాధన పర్వతం దగ్గరి ఒక పల్లెటూరులో ఉన్నది. ఆ పల్లెటూరి పక్కన ఒక ఆశ్రమం ఉంది. ఆశ్రమంలోని చెరువులో ఏడాది పొడుగునా నీరు పుష్కలంగా, సుగంధ భరితంగా ఉంటాయి. ఆ ఆశ్రమంలో ఉండే యోగి మహిమ వల్ల ఆ చెరువు నీరు ఎలప్పుడు అంత సుగంధంతో ఉంటాయని చెప్తారు. భిషక అనంగపాలుడు వెంటనే ఆ ఊరికి ప్రయాణమయ్యాడు. రెండు రోజులు నిరంతరాయంగా ప్రయాణించాక ఆ ఊరు చేరుకున్నారు. ఆమె చెప్పిన ఆశ్రమంలో అడుగు పెట్టగానే అక్కడి వాతావరణమంతా అదే సుగంధం వెదజల్లడం గమనించాడు రాజు. వెంటనే ఆశ్రమంలోని యోగి దగ్గరకు వెళ్లి, ప్రణమిల్లి, స్వామి! ఈ సుగంధం లోని రహస్యమేంటి అని అడిగాడు. ఆ యోగి మందహాసంతో, రాజా! ఇక్కడికి నూరు యోజనాల దూరంలో ఒక చెట్టుంది. నేను నిత్యం దాన్ని ధ్యానం చేస్తూంటాను. అందుకే ఆశ్రమం అహర్నిశలు అదే సువాసనను వెదజల్లుతూ ఉంటుంది. ఇది సంకల్పబలంలోని చమత్కారం.* ***సంకల్ప బలంతో మనిషి తన జీవితాన్నే కాదు, తన పరిసరాలను కూడా ఎలా కావాలంటే అలా మార్చుకోగలడు.*** *రాజు కోరుకున్న విధంగా సువాసన కలిగిన పువ్వును సంపాదించలేకపోయాడు కాని తాను తెలుసుకున్న తత్త్వజ్ఞానం అంత కన్నా గొప్పది.*

- ప్రజ్ఞాపురాణం నుండి

**సుఖానికి పెట్టుబడి కష్టం**

జీవన విజ్ఞానం

# మనిషి హీనుడు కాడు ప్రచండశక్తి సంపన్నుడు!

మానవునిలో ఎంతటి శక్తి సామర్థ్యాలు దాగి ఉన్నాయో అనే విషయమును అతడి ప్రారంభస్థితియైన భ్రూణావస్థలోని (foetus) కదలికలను పరిశీలిస్తూనే చాలా తేలికగా అంచనావేయవచ్చు. తన ఉనికి వెల్లడి అయ్యే సందర్భములో ఎటువంటి సాధనోప కరణములు లేకుండానే ఇంతటి ప్రయత్నమును చెయ్యగలిగి నప్పుడు మంచి సాధనాసంపత్తిని కలిగి, అన్నివిధాలా అభివృద్ధిని సాధించిన తరువాత ప్రయత్న శీలురుగా మనిషి సాధించలేనిదంటూ ఏమీ లేదు. కానీ ఈనాటి మానవుడు విఘ్నేశ్వరపూజతో ప్రారంభించి, క్రమక్రమముగా చేపట్టిన పనిని వదిలివేసి చివరకు చప్పబడిపోవటం చూస్తున్నాము. మొదట ఎంతో ఉత్సాహముతో ప్రారంభించిన పని తరువాత చప్పబడిపోవడమనేది దౌర్భాగ్యమనే చెప్పుకోవాలి. అంతకుమించి మరొక కారణమేమీ ఉండదు. ప్రారంభములో మంచి శక్తి సామర్థ్యాలు ఉంటాయి, క్రమముగా అవి నశించి పోతాయని భావించడం తప్పు. విత్తనాన్ని చీల్చుకొని అంకురము బయటకు వచ్చేటప్పుడు, అంకురము వృక్షంగా మారేటప్పుడు ఎంతటి అభివృద్ధి క్రమాన్ని మనము చూస్తున్నామో అది తరువాత శిథిలమో, సమాప్తమో ఎందుకవుతుంది? ఆ వికాసప్రక్రియ మెల్లమెల్లగా వృద్ధిచెందుతూనే ఉంటుంది. అయితే మానవుని విషయములో ఈ క్రమం గతితప్పుతున్నది.

తండ్రి శరీరమునుండి వెలువడే శుక్రాణువులు ఎంత చిన్నవిగా ఉంటాయంటే ఒక గుండుసూది మొనమీద వెయ్యి శుక్రాణువులను నిలబెట్టవచ్చు. శక్తివంతమైన సూక్ష్మదర్శిని సహాయముతో మాత్రమే వాటిని చూడగలము. మామూలు కంటికి అవి కనపడవు. సంతానోత్పత్తి కోసము జరిపే ప్రయత్నములో శాంతంగా ఉండే ఆ జీవకణము ఉత్తేజితమై, స్వతంత్రమైన తన ఉనికిని ఏర్పరచుకోవటం కొరకు సహయోగినిని వెతుక్కుంటూ అత్యంత వేగంగా సాగిపోతుంది. ఆ సమయములో దానికి కళ్ళు, ముక్కు, చేతులవంటి ఇతర అవయవములు ఏమీ ఉండవు. అయినప్పటికి తన అంతరంగపు ఆకాంక్షతో ప్రేరేపించబడి కోరుకున్న సహచరిని వెదకటం కోసము లేడికన్నా, చిరుతకన్నా వేగంగా ముందుకు సాగుతుంది.

శుక్రాణువు డింబాణువును చేరటానికి ఎంత దూరం ఉంటుందంటే తన ఆకారం, సైజు, చేరవలసిన స్థలం ఒక సామాన్య మనిషి ఒడ్డు పొడుగుతో పోలిస్తే ఆ మనిషి పృథ్వి చుట్టూ తిరిగి రావటానికి ఎంత దూరం పయనించవలసి ఉంటుందో అంత దూరం ఉంటుంది. స్ఖలన సమయములో వెలువడే కొన్ని లక్షల శుక్రాణువులు తమ అభీష్ట మనోరథమును నెరవేర్చుకొనటానికి యాత్రను ప్రారంభిస్తాయి. గుఱ్ఱపు పందెముల పోటీతో సమానముగా వీటి పరుగు ఉంటుంది. ప్రకృతి ఎప్పుడూ బలవంతుడైనవానికే గెలుపు అందిస్తుంది. కొన్ని అణువులు కష్టసాధ్యమైన సుదీర్ఘమైన యాత్రలో చివరిదాకా గట్టిపోటీ ఇవ్వలేక అలసిపోయి మధ్యలోనే జారిపోతాయి. ప్రాణమును పణంగా పెట్టి తుదివరకు తీవ్రమైన ప్రయత్నము చేసేవి సఫలతను పొందుతాయి. అవి పిండంగా తయారయ్యే మార్గములో ముందు నిలబడ గలుగుతాయి.

శుక్రం, డింబం కలసి ఏర్పడిన భ్రూణం విద్యుచ్ఛక్తి యొక్క పాజిటివ్ (positive) నెగెటివ్ (negative) ధారల సమ్మిళితం వలన ఉత్పన్నమయ్యే శక్తి ప్రవాహం వలె సక్రియం (active) అవుతుంది. గంగ యమునల ఈ కలయిక తీర్థరాజమైన సంగం అవుతుంది. సహయోగం, సహకారం, మైత్రి, ఆత్మీయత జీవనం యొక్క మొదటిరోజే లభించిన దాని పరిణామం అప్పటికప్పుడే కనిపిస్తుంది. ఈ సహకారత్వం ముందు ముందు కూడా ఉన్నట్లయితే, దాని మహత్వం మరవకపోతే మనిషి ప్రగతి పథంలో ముందుకు పోయి ఎక్కడి నుండి ఎక్కడి వెళతాడో ఊహించలేము.

భ్రూణం మొదట్లో వెంట్రుక మొన అంత ఉంటుంది. కాని ఒక నెలలోపే దాని ఆకారం 50 రెట్లు, బరువు 8000 రెట్లు పెరుగుతుంది. మొదటి రోజు ఒక అతిచిన్న నీటి బిందువువలె ఉన్న భ్రూణం (foetus) ఒక నెలరోజులలో 14 అంగుళముల నీటి బుడగగా అవుతుంది. ఈ భ్రూణమును చూడగలిగి, విశ్లేషణ చేయగలిగితే చాలా ఆశ్చర్యమౌతుంది. శిరస్సును చూడవచ్చు. పాదములు తోకలాగా కనిపిస్తాయి. చేతులు స్పష్టంగా కనిపిస్తాయి. కాని హృదయం కొట్టుకోవడం కనిపిస్తుంది. జీవియొక్క నిర్మాణాత్మకమైన కదలికలకు ఇది ఒక అద్భుతమైన పరిచయము! ఏదైనా ఒక నిర్మాణాత్మకమైన సంకల్పమును కార్యరూపములోకి తేవటానికి గట్టి ప్రయత్నము చేస్తే సహాయసహకారములు, సాధనోపకరణములు, పరిస్థితులు ఏవిధంగా అనుకూలిస్తాయో తెలియజేయటానికి ఇది ఒక ప్రత్యక్ష ప్రమాణము. ఒక నెల అనబడే స్వల్ప అవధిలోనే శరీర నిర్మాణము అనే పని ఇంత అభివృద్ధి మార్గములో సాగినప్పుడు జీవుని యొక్క అద్భుతమైన సృజనాత్మకశక్తి గురించి ఎంత మాత్రము సందేహించవలసిన పనిలేదు.

తల్లి శరీరములో అనంతమైన పోషకపదార్థములు ఉంటాయి.

"అందరు ఏమనుకుంటారో" అనే దానిని వదిలేస్తే సుఖంగా ఉంటారు

పిండం వాటి నుండి కావలసినంత తీసుకుంటే అడ్డుకునేవారెవ్వరు లేరు, కానీ అది ఖచ్చితమైన అభివృద్ధి అనే సిద్ధాంతమును అమలుపరుస్తూ తన మనుగడకు అవసరమైనంత పోషకాలను మాత్రమే గ్రహిస్తుంది. అవసరాన్ని మించిన ఆహారమును గ్రహిస్తే భారమవ్వటమేకాక, ఆపద కూడ కలుగుతుంది. గర్భాశయములో లభించే పలురకాల పదార్థములను వడగట్టి, పిండమునకు అవసరమైన వానిని మాత్రమే అందించటానికి, తన శరీరమును నలువైపులా ఆచ్ఛాదించుకొనటానికి పిండానికి ఒక పొర కావలసి ఉంటుంది. ఇది నియంత్రణకు, మర్యాదకు సంబంధించిన ఆవరణ. శరీర శాస్త్రజ్ఞులు దీనిని 'ట్రోఫోబ్లాస్ట్' (trophoblast) అంటారు. పలు రకాలైన పోషకాలనే సముద్రంలాంటి సంపదనుండి అవసరమైనంత మాత్రమే స్వీకరించే పనిని ఈ పొర నిర్వహిస్తూ ఉంటుంది. ఆక్సిజన్, రసాయన పదార్థములతో మిశ్రితమైన ఆహారములో నుండి అవసరమైన పదార్థములు ఈ పొర ద్వారా ఒడగట్టబడిన తరువాతనే పిండమునకు చేరుతాయి. ఇది ఇంతటితో పూర్తికాలేదు. ఆ పిండము నుండి వెలువడే మలమును సైతము ఈ పొరయే బయటకు నెట్టివేస్తుంది. 'స్వీకరించటము ఎంత అవసరమో విసర్జించడము కూడా అంతే అవసరము' అన్న సిద్ధాంతము పిండస్థాయినుండే అమలుచేయబడినప్పుడే ఆ పిండము యొక్క ఎదుగుదల సక్రమముగా, సురక్షితముగా ఉంటుంది. తెలివిగలవారిగా చెప్పబడే వారంతా అనావశ్యకమైన సంపద సామగ్రిని ప్రోగుచేయుటలో నిరంతరము నిమగ్నమై ఉంటారేకానీ, ఏ కొంచెమైనా త్యాగము చేయటానికి వారి మనస్సు ఒప్పదు. తత్ఫలితముగా అనవసరమైన భారంతో విషాక్తమైన జీవనధార మధ్యలోనే మునిగిపోయే అవకాశము ఎంతైనా ఉన్నది.

ఇతరుల వద్దనుండి ఏదో ఒకదానిని పొందాలనే దురాశ ఉన్నవారు అలా పొందిన సామగ్రితోనే పని జరిగిపోతుంది, సుఖము లభిస్తుంది అని అనుకుంటారు. కానీ అది పొరపాటు. తల్లి రక్తమే పిండములో ప్రవహిస్తున్నది అని ప్రజల నమ్మకము. కానీ అది తప్పు. బిడ్డకు తనదైన స్వతంత్ర రక్తము ఉంటుంది. ఆ రక్తము తయారుకావటానికి కావలసిన పదార్థములన్నీ తల్లి శరీరమునుండే లభిస్తాయి.

2వ నెలలో పిండము తనచుట్టూ 'నీటితొడుగు' లాంటి ఒక రక్షాకవచమును అమర్చుకుంటుంది. సమర్థుడైన ప్రతి వ్యక్తి తనను తాను రక్షించుకొనటానికి యుద్ధభూమిలోకి దిగవలసివస్తుందని దానికి తెలుసు. జీవితము ఒక బహిరంగ సంఘర్షణ. ఈ రణ రంగములో దిగటానికి భయపడుతూ, సకల సదుపాయములు తనకు లభించాలని కలలు కనే వ్యక్తి పొందేదానికన్నా పోగొట్టు కొనేదే ఎక్కువ. ఘర్షణలో చిక్కుకుని మరణించేవారికన్నా ఘర్షణకు భయపడి నిష్కారణంగా మరణించేవారి సంఖ్య అధికము. పిండము యొక్క శరీరము వృద్ధిచెందటముతోపాటే 'ఆపద' కూడా పెరుగుతూ ఉంటుంది. పిండము శనగ, బఠాణీ గింజ అంత పరిమాణములో ఉన్నప్పుడు ఎటువంటి ప్రమాదము ఉండదు, కానీ ఆకారము పెరిగేకొద్దీ 'ఆపద' కూడా పెరిగే అవకాశాలు అధికముగా ఉంటాయి. లోపలి బిడ్డ ఎదుగుతుండే కొలది తల్లి పొట్ట యొక్క ఒత్తిడి శిశువు మీద అధికంగా ఉంటుంది. అలాగే తల్లి నడుస్తూ తిరుగుతూ ఉన్నప్పుడు అటూ-ఇటూ పొర్లుతున్నప్పుడు కూడా లోపలి పిండము ఒత్తిడికి లోనవుతూ ఉంటుంది. అటువంటప్పుడు ఈ సురక్షాకవచము అవసరము. పిండము సురక్ష అనే కవచమును ధరించి జీవితమనే సంఘర్షణాక్షేత్రములోకి దిగటానికి సమాయత్తమౌతుంది, ఇక కడుపులోనుంచి బయటకు వచ్చేంతవరకు దాని అవసరము ఉంటుంది.

ఒక నెల వయస్సు కలిగిన పిండం అంగుళములో పదవ వంతు పొడవు ఉంటుంది. అప్పటినుండే దాని హృదయం, మెదడు, ఊపిరితిత్తులు, చిన్నప్రేవులు మొదలైనవి తయారుకావటం ప్రారంభమౌతుంది. మూత్రపిండాల తయారు చేయుటలో జీవునకు చాలా ప్రయత్నము, శ్రమ కలుగుతాయి. ప్రారంభములో మూత్రపిండాలు, చేప మూత్రపిండాలవలె ఉంటాయి. తరువాత కప్ప మూత్రపిండములవలెను, ఇంకా సమయము గడిచేకొద్దీ వీటి ఆకారము చిన్న పశువులలోని మూత్ర పిండములవలె తయారవుతుంది. బహుశః ఇది వికాశక్రమములోని పరంపర కావచ్చు. శరీరమునకు చెందిన మూలసత్తా మొట్టమొదటి చిహ్నములను ధారణచేసి, తన పని అక్కడినుండే ప్రారంభిస్తుంది. అయితే శరీరము పెరిగేకొద్దీ వాటితో పని జరుగదు. కాబట్టి అది తనకి అవసరమైన విధంగా పనిని కూడగట్టుకుంటుంది.

మొదటి నెలలో ఉన్న స్థితినుండి రెండవనెలలో క్రమముగా పిండము ఎదుగుదల ప్రారంభమౌతుంది. మొదటి నెలతో పోలిస్తే ఆరురెట్ల పొడవు, 500 రెట్ల బరువు రెండవ నెలలో పెరుగుతాయి. జ్ఞానేంద్రియాల చిహ్నాలు, వెన్నుముక, ఎముకల అమరిక, నరముల అల్లిక మొదలైనన్నీ కూడా కదలటము, సాగటము ప్రారంభిస్తాయి. ఎక్కువ కదలికలు చిన్నప్రేవులలో మొదలౌతాయి. చూడటానికి మొద్దుబ్రాదువలె ఉంటాయి కానీ వాటి మంథన క్రియ చూసి తీరవలసినదే! సగటు మనిషి చిన్నప్రేవులు ఎంత వేగముతో పనిచేస్తాయో, పిండస్థితిలో ఉన్న శిశువు యొక్క చిన్నప్రేవులు కూడా అంతకు వెయ్యిరెట్లు అధిక వేగముతో పనిచేస్తాయి. జీవచేతనత్వం యొక్క అసలు శక్తికి ఇది ప్రారంభ పరిచయము మాత్రమే. తద్వారా దీని తాత్త్విక సామర్థ్యమును అంచనా వెయ్యవచ్చు. దీనికి ఎలాంటి అవరోధము కలుగకుండా ఉంటే జీర్ణశక్తి తన క్రియాశీలతను ఎంతో అద్భుత స్థాయికి చేర్చి చూపించగలదు!

శరీరములో అన్నింటికన్నా ముఖ్యమైన అవయవాలు రెండే ఉన్నాయి, ఒకటి మెదడు, రెండవది గుండె. మూడవనెలలో వీటి

**నిరంతరం పనిచేసేవాడి శరీరం ఆ శ్రమకు అలవాటు పడిపోతుంది**

పెరుగుదల ప్రారంభమౌతుంది. **బుద్ధి, భావన అనే రెండు శక్తులు మానవునికి అభీష్టగతిని, కోరుకున్న దిశను ఇవ్వగలవు.** ఆ రెండు శక్తులు అవయవాలనే సంపదల పైనే ఆధారపడి ఉంటాయి. విజయాలు, ఉపలబ్ధులు అనేవి ఈ రెండు ప్రతిక్రియల వల్ల కలిగే ఫలితములు మాత్రమే, గర్భస్థశిశువు ఈ రెండింటిని అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను గురించి తెలుసుకుంటుంది. రెండు నెలల సమయము పూర్తవుతూనే ఈ రెండు ముఖ్యమైన కేంద్రాలను అభివృద్ధిపరచటానికి పూనుకుంటుంది. ఇందుకుగాను చాలా శ్రమపడవలసివస్తుంది. ఇలాంటి శ్రమను జీవితకాలము చేసినట్లయితే మానవుని జ్ఞానసంపద, భావవిభూతి చరమ-ఔన్నత్యానికి చేరుకొనగలవు. అలాంటి వ్యక్తులు 'దేవాత్మ' స్థాయిలో ఆలోకికమైన జీవనాన్ని గడపగలుగుతారు.

లింగభేదము మూడవ నెలనుండి ప్రారంభమౌతుంది. దీనికి పూర్వము 'పిండము'లో ఉభయలింగపరమైన లక్షణములు ఉంటాయి. జీవితము ప్రారంభిస్తూనే బాలకుడు జీవన సంఘర్షణ కొరకు మల్లయుద్ధమును ఆరంభిస్తాడు. గర్భంలోపలి పరిస్థితులకు, వెలుపలి పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంటుంది. గర్భము అనే సురక్షితమైన కోటలో సుఖముగా ఉన్నప్పుడు బయట ప్రపంచములోని ఆపదలను ఎదుర్కొనవలసిన పని ఉండదు. కానీ బయటకు వచ్చిన తరువాత ఋతు ప్రభావములు, ఘాతకమైన వికిరణముల ప్రభావము మొదలైన క్రొత్త పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంటుంది. ఈ మార్పు ఒక లోకంలోని ప్రాణి మరొక లోకంలో నివసించవలసివస్తే ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంటుందో అలా ఉంటుంది. పరిస్థితులను ఎదుర్కొనటానికి బహుముఖమైన సమర్థత అవసరము. ఆ సమర్థత జీవుడు తనంతతానే సంపాదించు కొనవలసి ఉంటుంది. జన్మతీసుకుంటూనే జీవుడు తన శరీరమును క్రొత్త పరిస్థితులలో సర్దుకుపోవటానికి యోగ్యంగా తయారుచేసు కొనటానికి ప్రచండమైన ప్రయత్నము చేస్తుంది. దీనిని జనన సమయములో బిడ్డ చేసే విచిత్రమైన కదలికల రూపములో చూడవచ్చు. అప్పుడే పుట్టిన పసికందు పుడుతూనే తుమ్ముతాడు, దగ్గుతాడు, కాళ్ళు-చేతులు కొట్టుకుంటాడు. ఇదంతా ఏమిటి అంటే పరిస్థితులను ఎదుర్కొనటానికి కావలసిన శక్తి సామర్థ్యములను సంపాదించుకునే ప్రయత్నము అనే చెప్పవచ్చు. తల్లి ప్రేగు తెంచగానే, స్వావలంబన అనే బాధ్యతను తీసుకోవలసి ఉంటుంది. అప్పుడు తల్లి బిడ్డకు అవసరమైన సహాయము కొంతవరకు చేస్తుంది.

గర్భమునుండి బిడ్డ బయటకు రావటానికి తల్లి కష్టపడవలసి వస్తుంది. బయటకు వచ్చే ప్రక్రియలో అంతులేని ఆకాంక్ష, తీవ్రమైన ప్రయత్నము బిడ్డ చెయ్యవలసి ఉంటుంది. గర్భములోని శిశువు మరీ బలహీనంగా ఉన్నట్లయితే తల్లి ఎంతగా కోరుకున్నా బిడ్డ బయటకు రాలేదు. అలాంటి స్థితిలో తల్లి పొట్టను కోసి బిడ్డను బయటకు తీయవలసినదే. ఈవిధంగా బయటకు వచ్చిన బిడ్డ ఒకవేళ ఏడ్వకపోయినా, కాళ్ళు-చేతులు కొట్టుకొనటం లాంటి పనులేమీ చెయ్యకపోయినా అటువంటి బిడ్డ బ్రతకటము కొంచెం సందేహాస్పదమే! అటువంటి పరిస్థితి ఎదురైనప్పుడు తెలివిగల దాదులు చల్లనినీళ్ళు బిడ్డముఖము మీద చిలకరించి ఇంకా ఇతర ఉపాయములేవైనా ఉంటే వాటిననుసరించి బిడ్డను ఏడ్చేట్లు చేస్తారు. ఏడిస్తేగానీ తల్లి పాలివ్వదు అన్న సామెత ఉండనే ఉన్నది కదా! ప్రకృతికూడా ప్రయత్నము చేసిన బిడ్డకే తన వంతు చేయూత అందిస్తుంది. పిల్లలు ఏడ్చినప్పుడు మనము అర్థము చేసుకొన వలసిన అంశమిదే!

జీవుడు జన్మించిన తరువాత ఒక క్రొత్తలోకములోకి వచ్చి క్రొత్త బాధ్యతలను నిర్వహించటము, క్రొత్తక్రొత్త మనుష్యులతో బాంధవ్యమును స్థాపించుకొనటము, క్రొత్త పరిస్థితులను అర్థము చేసుకొనటము, క్రొత్తక్రొత్త సాధనములను ఉపయోగించటం మొదలుగా గల అనేక పనులను ఎక్కడికక్కడ క్రొత్తదనముతో పరిచయాన్ని ఏర్పరచుకొనటమేగాక, వాటిని అలవరచుకొన వలసిన అవసరము కూడా పడుతుంది. నిద్రాస్థితి నుండి జాగ్రదావస్థకు రావటము, వస్తూనే అక్కడి పరిస్థితులను ఆకలింపు చేసుకొని వాటిని ఎదుర్కొనటములో ఎంతటి పురుషార్థం, సామర్థ్యం అవసరమౌతాయో గమనించినప్పుడు అతడి మూల సహజశక్తిని అంచనా వెయ్యవచ్చు.

ఆత్మ యొక్క సామర్థ్యమునకు మూలశక్తి పరమాత్మ. పరమాత్మ అనంతశక్తి సామర్థ్యముల పుంజము. ఆయనతో అవిచ్ఛిన్నమైన సంబంధమును కలిగిన ఆత్మ ఎలా బలహీనమౌతుంది? ఈ శరీరము రక్తమాంసముల ముద్దమాత్రమే కాదు. దాని రోమ రోమమునందు ఆత్మసత్తా ఓతప్రోతమై కలగలసి ఉన్నది. జీవుడు ప్రారంభదశలో తన గూటిని ప్రబలమైన పురుషార్థముతో ఎలా నిర్మించుకుంటాడో, ఆ శక్తి-సామర్థ్యములు అతనిలో ఎల్లప్పుడూ ఉంటాయి. వాటిని మరచిపోయి నిర్లక్ష్యము చేయటం వల్లనే మనం హేయమైన, దుర్బలమైన స్థితిని ఎదుర్కొనవలసివస్తున్నది. గాయత్రీ మహాశక్తిని సాధనచెయ్యటము ద్వారా ఈ మానవ శరీరములో దాగి ఉన్న ప్రత్యేకతలను వెలికితీసి ఉపయోగించు కొనగలగటము సాధ్యమౌతుంది. నిష్ఠాపూర్వకముగా ఎవరైనాసరే గాయత్రీ సాధన చేసినట్లయితే ఇంతకు పూర్వము ఎవ్వరు సాధించనటువంటి అభివృద్ధిని ఖచ్చితముగా సాధించగలడు. అంతేకాదు భూతకాలములో సాధించిన విజయాలకన్నా, భవిష్యత్తులో ఇంకా ఎంతో గొప్ప మంచి సదవకాశములు లభించి తీరుతాయి కూడా.

*- అఖండజ్యోతి, మార్చి 1999*
*అనువాదం: శ్రీమతి కృష్ణకుమారి*

**ఎవరో అన్నీ అమర్చిపెడితే తిని కూర్చోవడం కష్టాలను, రోగాలను ఆహ్వానించడమే**

అంతరిక్ష విజ్ఞానం

# అంతరిక్ష గ్రహాల ప్రభావం

గ్రహాలు భూవాతావరణం మీద, పృథ్విపై ఉన్న సమస్త పదార్థములపై నిస్సందేహంగా ప్రభావాన్ని చూపిస్తాయి. గ్రహాల యొక్క కిరణాలు ఎడతెరిపి లేకుండా ప్రభావితం చేస్తూనే ఉంటాయి. సౌరమండలంలో అదృశ్యరూపంలో ప్రవహించే కిరణాలు అత్యంత సంవేదనాశీలంగా ఉండటం చేత నవజాత శిశువు వాటిని అసాధారణ రూపంలో గ్రహించిన ఫలితంగా ఆ శిశువు వ్యక్తిత్వంలో అవి ఓ చెరగని ముద్రను కలిగించేట్లుగా వేస్తాయి. ఇటువంటి క్లిష్టతరమైన సందర్భంలో బిడ్డ మొదటిసారిగా ఊపిరి పీల్చుకునే సమయంలో పరిసరాలు బిడ్డ యొక్క భవిష్యత్తుపై భౌతికమైన ప్రభావం కలిగిస్తాయి. ప్రబలమైన పురుషార్థం ద్వారా మాత్రమే వీటిని పూర్తిగా నిర్మూలించుకోవచ్చు లేదా వాటి తీవ్రతను తగ్గించుకోవచ్చు.




అంతరిక్ష విద్య ముఖ్యంగా 2 విధాలుగా ఉంటుంది. గ్రహ నక్షత్రాల గమనాన్ని నిర్ధారించడం, వాటి యొక్క ప్రత్యక్ష ప్రభావాన్ని కొలవడం. వాతావరణం, తుఫానులు, సముద్రపు ఉప్పెనలు, అయస్కాంత తరంగాల వంటి వాటిని కొలవడం ప్రత్యక్ష అంతరిక్ష విద్యలో ఓ భాగం. పరోక్ష ఖగోళ విద్య క్రింద మనిషి వ్యక్తిత్వం మీద, భవిష్యత్తు మీద గ్రహ నక్షత్రాల ప్రభావం వస్తుంది. ప్రాణుల మనస్సు మీద, కార్యకలాపాలల మీద బలమైన ప్రభావాన్ని చవిచూడవలసి వస్తుంది. అంతరిక్షం యొక్క ప్రత్యక్ష నిర్ధారణకు సంకేతం అస్ట్రానమి (ఖగోళ శాస్త్రం) అయితే పరోక్ష గణితం ఆస్ట్రాలజి (జ్యోతిష్య శాస్త్రం).

ఈ రెండింటి శాస్త్రాల మీద ఎన్నెన్నో వాదోపవాదనలు - ప్రతిపాదించేవారు కొందరైతే, తిరస్కరించేవారు, విభేదించేవారు మరికొందరు. అయినా ఎవరికి వారు తమ పక్షాన్ని బలపరుస్తూ సమర్థిస్తుంటారు. శాస్త్ర విజ్ఞానం సరిగ్గా లేని కొందరు జ్యోతిష్కులు తెలిసో తెలియకో తన వద్దకు వచ్చినవారికి జపతాపాలు, హోమాలు పరిష్కారమార్గాలని చెప్తూ భయపెట్టి, వచ్చినవారి జేబుకు చిల్లు పెడుతుంటాడు. జ్యోతిష్యం తెలియని కొందరు బూటకపు మనుషులు ఒక రూపాయకి జాతక చక్రం వేసి ప్రజల నమ్మకంతో ఆడుకుంటుంటారు. మూఢ విశ్వాసాన్ని, స్వార్థపరులను తొలగించగలిగితే, జ్యోతిష్యం మహత్తర విజ్ఞానంగా వెలుగొందుతుంది. ఇది అనాదికాలం నుండి శాస్త్రంగా గౌరవింపబడుతున్నది.

ఆధునిక శాస్త్రకారులు, విజ్ఞానవేత్తలు ఎంతెంత లోతుగా పరిశోధించి నిర్ధారణలు చేస్తూ వస్తున్నారో, మానవుల మనః స్థితుల మీద గ్రహ నక్షత్రాల ప్రభావం అంతంగా పడుతూనే ఉందన్న విషయాన్ని వారు స్వీకరించక తప్పదు. అంతేకాక పృథ్వీ వాతావరణం మీద, పదార్థాల మీద వాటి స్థితిగతుల మీద మనం ఊహించలేని బలమైన మార్పులను తెస్తుంది. భౌగోళికమైన మార్పులపై గ్రహ ప్రభావం ఉంటుంది.

జాన్ అంటోని వెస్ట్ మరియు జాన్ గరహార్డ్ తూండర్ అనే ఇద్దరు పత్రికా రచయితలు జ్యోతిష్య ఫలితాల యొక్క వైజ్ఞానికత మీద ఓ అద్భుత పరిశీలన చేసారు. వారిరువురు రాసిన ఓ పుస్తకం "The case for Astrology" లో దీనికి సంబంధించిన కొన్ని నిరూపణలు కూడా చేసారు. వారి ప్రకారం తర్కము, వైజ్ఞానికత పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు జ్యోతిష్యం మీద అనుకూల, ప్రతికూల వాదనలు వినపడుతూనే ఉన్నాయి.

రచయితల అభిప్రాయంలో ఒకే ప్రదేశంలో ఒకే సమయంలో జన్మించిన వారిలో ఎక్కువ పోలికలు ఉంటాయి. కొద్ది సమయం తేడాలో జన్మించిన కవలల విషయంలో సహా, సామ్యూల్ హెమ్మింగ్ మరియు మూడో జార్జి ఇద్దరు ఒకే రోజున జన్మించారు (04.06.1738). ఇద్దరు ఒకే రోజు జీవితంలో స్థిరపడ్డారు (సామ్యూల్ కుమ్మరి వ్యాపారంలోను, జార్జి ఇంగ్లాండ్ రాజ్యపీఠాన్ని). ఇద్దరూ ఒకే రూపురేఖలు కలిగి, స్వభావంలోను ఒకే విధంగా ఉన్నారు. ఇద్దరి వివాహాలు ఒకే రోజున జరిగాయి. ఇద్దరి సంతానం సంఖ్య కూడా సమానమే. ఇద్దరు ఒకే సమయంలో అనారోగ్యం పాలవుతూ ఉండేవారు. చివరికి ఆశ్చర్యంగా ఒకే రోజున (21.01.1820) ఇద్దరు మృత్యువాత పడ్డారు.

ఆధునిక కాలంలో కూడా శాస్త్రవేత్త అయిన ఐన్‌స్టీన్, ఒట్టోహన్ అనే రచయిత ఇద్దరు ఒకే రోజున ఒకే సమయంలో

**లక్ష్యం లేకపోతే జీవితం బోరు కొడుతుంది**

ఒకే ప్రాంతంలో జన్మించారు. అలానే రచయితలైన జేమ్స్ స్టీఫెన్స్, జేమ్స్ జాయన్ అనే జోడి కూడా ఇలానే ఒకే సమయానికి జన్మించారు. ఇలాంటి జోడీల విషయాల్లో అద్భుతమైన సామ్యాలు మనకి కనిపిస్తాయి. సాధారణంగా ఒకే సమయంలో జన్మించిన అనేక శిశువుల మనఃస్థితి, పరిస్థితుల్లో ఏ విధమైన సామ్యాలు కనిపించవు. గ్రహ కిరణముల యొక్క కోణములు ప్రతి సెకనుకు మారుతూ ఉంటాయి. తదనుగుణంగా వాటి ఫలితాలు భౌగోళిక దృగ్గోచరమందు మార్పులు కలుగజేస్తాయి. అందువల్లనే ఇద్దరు వ్యక్తులు ఒకే గంటలో జన్మించినా ఒకరు మరొకరి కంటే భిన్నంగా ఉంటారు. రచయితల అభిప్రాయంలో వ్యక్తి యొక్క అదృష్టం / భాగ్యం విషయంలో మాత్రం పూర్తి స్వతంత్రుడు కాదు, సామూహిక అదృష్టంతో కూడా వ్యక్తి అదృష్టం ముడిపడి ఉంటుంది.

వైజ్ఞానికంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఈ తరుణంలో జ్యోతిష్యం లాంటి విద్యకు సంబంధించిన ఓ ప్రశ్న ఉదయిస్తుంది. ఈ పురాతనమైన విద్యలో ఏదైనా వైజ్ఞానిక తత్వం ఉందా? కోపర్నికస్, కెప్లర్ మరియు గెలీలియో లాంటి ఖగోళ విద్వాంసులు సౌరమండలం యొక్క స్థిరకేంద్రం సూర్యుడని నొక్కి చెప్తూ ప్రాచీన జ్యోతిష్యాన్ని సవాలు చేశారు కానీ వారే జ్యోతిష్య శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. న్యూటన్ మహాశయుడు జ్యోతిష్యం నేర్చుకోవడంపై ఆకర్షితుడయ్యాడు. ఒక వైజ్ఞానిక ప్రయోగంలో ఫ్రాంక్ బ్రౌన్ ఇది నిరూపించాడు. బఠాని గింజయినా, బంగాళ దుంప అయినా, ముత్యపు చిప్ప అయినా పదార్థాలు ఏవైనప్పటికి వాటి యొక్క బయోలాజికల్ క్లాక్ (biological clock) సూర్య చంద్ర స్థితితో ప్రభావితం అవుతాయి. ఈ ప్రభావానికి కిరణముల వెలుగులతో పనిలేదు. వాటిని అంధకారంలో ఉంచినప్పుడు కూడా వాటి యొక్క క్రమము సూర్య చంద్రుల స్థితుగతులననుసరించి నడుస్తుంది. చంద్రుని శుక్ల పక్షంలో అవి (మొక్కలు లాంటివి) బాగా మొలకెత్తడం, కృష్ణ పక్షంలో శిథిలమవ్వడం కూడా గమనించవచ్చు. చంద్రుని కళలను అనుసరించి నడుస్తూ ఉంటాయి.

జాన్ నెల్సన్ అనే వైజ్ఞానికుని ప్రకారం వాతావరణంలోని రేడియేషన్ ప్రసారాలకు అడ్డు తగిలే తుఫానులు రావడానికి సౌరమండలంలోని గ్రహాల స్థితిగతులతో ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. సూర్యుని రాశిలో రెండు లేదా అంతకు మించి గ్రహాలు ఉన్నా, సూర్యుని నుండి ఆ గ్రహాలు 180 లేదా 90 డిగ్రీల కోణములో ఉన్నా అలాంటి తుఫానులు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ సూర్యరాశి నుండి ఎక్కువ గ్రహాలు 60 లేదా 120 డిగ్రీల కోణంలో ఉంటే సూర్యమండలం శాంతంగా ఉంటుంది. ఇక్కడ గుర్తించవలసిన విషయం ఏమిటంటే పాశ్చాత్య జ్యోతిష్కుల అభిప్రాయం ప్రకారం గ్రహాలు సూర్యుని నుండి 90 లేదా 180 డిగ్రీల కోణం కఠోరంగాను, 60 మరియు 120 డిగ్రీల కోణం కోమలంగాను ఉంటాయి.

ఇటలీకి చెందిన రాసాయనల్ విచ్చర్థిని అనుసరించి రసాయనాలలో విశేషించి నీటిపై అయస్కాంత క్షేత్రాలు వాటి తరంగాల ప్రభావం చాలా ఎక్కువగా పడుతుంది. వైజ్ఞానిక ద్వయం డ్యూయి మరియు ఇంటిగ్టన్ దృష్టిలో ప్రకృతిలో సహజంగా కనిపించే చక్రాలు గురించి ఉదాహరణలు మనల్ని ఆలోచింప చేస్తాయి.

ప్రతి 9-6 సంవత్సరాల తర్వాత సాలమన్ చేపలు పెద్ద ఎత్తున వలల్లో చిక్కుకుంటాయి. అలాగే 9-6 సంవత్సరాల తర్వాత చెట్ల బెరడు వ్యాసం చాలా లావు అవుతుంది. సూర్యునిలోని మచ్చలు (సూర్య కళంకములు) 11, 22 సంవత్సరాలు కాలచక్రం వ్యవధిలో జరుగుతుంది. అంతేకాక ఈ చక్ర భ్రమణంలో సృష్టి యొక్క అనేక కార్యకలాపాలు సంబంధం కలిగి ఉంటాయి. పంటలు, వాణిజ్యము యొక్క స్థితిగతులు శీతలము- ఉష్ణము, ఎండ వాన అన్నీ ఓ చక్రంలాగా ఉంటాయన్న వాటిమీద సమగ్ర పరిశోధనలు చేయబడ్డాయి. సూర్య కళంకముల ప్రభావం చెట్ల యందు చక్రములుగా కనిపిస్తుంది. 11 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ సంఘటన చెట్లలో రింగులుగా, చక్రములుగా కనిపిస్తాయి. ఒక పడిపోయిన చెట్టుని పరీక్షించి దాని యందలి చక్రములను (annual cycles) లెక్కించడం ద్వారా దాని వయస్సుని చెప్పవచ్చు.

ఆసుపత్రులలోని మానవ శరీరంపైనా, మనస్సుపైనా వాతావరణం, చంద్రకళ, సూర్యుని ప్రఖరతలు మొదలైన వాటి యొక్క ప్రభావం, ప్రాణుల శరీరంలోని విద్యుత్, బాహ్య జగత్తులోని రోదసిలోని విద్యుత్‌తో సంబంధం గురించిన విషయాల్ని జ్యోతిష్యులిద్దరు ఈ పుస్తకంలో చర్చించారు. వారు సయామెటిక్స్ అనే ఓ కొత్త విషయాన్ని ప్రతిపాదిస్తూ, ప్రతి స్వరము, ప్రతి నాదము, ప్రతి కంపనము ఒక విశేషమైన ఆకారాన్ని సృష్టిస్తుందని పేర్కొన్నారు. గ్రహ నక్షత్రాలకు తమకంటూ ఒక వాయు మండలం ఉన్నది మరియు వాటికి ఓ ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ నాదం ఉంది. ఈ నాదమే జాతకాన్ని ప్రభావం చేస్తుంది.

అంతరిక్ష గ్రహాల మీద, వాటి పరిస్థితులపై అవలోకనం చేసిన వారు తుదకు ఏం తెల్సుకుంటారంటే - యుగసంధి సమయంలో ఎటువంటి గందరగోళం ఉంటుందో అలాంటిదే ప్రస్తుత కాలంలో ఉన్నది. దీనివల్ల వినాశకరమైన ఘటనాఘటనలు / కష్టములు సంభవించవచ్చు. కానీ దానితోబాటు దాని వెనుక ఉజ్వల భవిష్యత్తు యొక్క ఆశ్వాసన సునిశ్చితంగా కనిపిస్తుంది.

*- అఖండజ్యోతి, మార్చి 1980*

*అనువాదం: యం.ఎస్.ఎస్. గుప్త*

**ఆనందాన్ని కలుపుకుని కష్టపడి పనిచేసేవారు గొప్పవాళ్ళవుతారు**



## ఆదిశక్తి యొక్క లీలాకథలు - 31

# సాధనకు శత్రువులైన కుసంస్కారములు నశించిపోవాలి

ఆదిశక్తి లీలాకథ యొక్క ఈ శృంఖల సాధకులను ఆధ్యాత్మిక చింతనతో ముడివేస్తాయి. ఆధ్యాత్మిక చింతనతో ఎవరి చేతనత్వము ముడిపడి ఉంటుందో వారి జీవితములో ఆధ్యాత్మికపథము ప్రకాశితము మరియు ప్రశస్తము అయ్యే అవకాశం రూపు దాలుస్తుంది. ఈ కార్యము చూడటానికి సరళమైనదిగా అనిపించినప్పటికి ఆచరణకు కష్టసాధ్యమైనది. ఏవో కొన్ని పుస్తకాలను అధ్యయనము చేసి, కొద్దిపాటి ఆధ్యాత్మిక చింతన-మననాదులను చేసినచో ఆలోచనావిధానమును, భావనలను ఆధ్యాత్మిక తరంగాలలో ఓలలాడింపజేయవచ్చునని, వాటిలో మునిగితేలవచ్చునని సామాన్యంగా అందరు భావిస్తుంటారు. అయితే వాస్తవానికి అలా జరుగదు. ముందుగా అసలు ఈ దిశవైపు అభిరుచి ఉండనే ఉండదు. ఒకవేళ ఉన్నప్పటికి ఆధ్యాత్మిక చింతనలో మునిగితేలే సదవకాశము రాదు. అదృష్టవశమున ఆధ్యాత్మిక చింతనతో మమేకమయ్యే సువర్ణావకాశము లభించినప్పటికి ఆ శృంఖల నిలిచి ఉండటము మరియు తరువాత అది ఇంకా ముందుకుసాగే బదులు బంధనాలు విడివడి-పటాపంచలైపోతాయి. ఎందుచేతనంటే జన్మజన్మాంతర సంస్కారముల ప్రబలత చింతనను ప్రాపంచిక జీవితము వైపుకు ఆకర్షిస్తూనే ఉంటుంది.

సంస్కారముల యొక్క ఈ ప్రవాహము యొక్క వేగం ఎంత ప్రబలముగా ఉంటుందంటే అందులో గొప్ప గొప్ప సమర్థ సాధకులు కూడా మునిగి కొట్టుకుపోకుండా ఉండుట అసాధ్యము. మహామాయి కృప చేత ఉద్ధరించబడినవారే ఆ ప్రవాహము నుండి బయటపడి జీవన్ముక్తులౌతారు. పురాణాలలో ఎన్నో కథా ప్రసంగాలు దీనికి అద్దంపడుతూ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. అతి మానవీయ తపోధనుడైన విశ్వామిత్రమహర్షి యొక్క సాధనా కథ కూడా దీనికొక ఉదాహరణ. వాల్మీకి రామాయణములో విశ్వామిత్ర మహర్షి కథా-ప్రసంగము చాలా ఆశ్చర్యము గొలిపే రీతిలో రోమాంచకముగాను మరియు మార్మిక శైలిలోనూ వర్ణించబడి ఉన్నది. త్రిశంకు మహారాజును సశరీరముగా స్వర్గానికి పంపగల సమర్థుడు, తన అలౌకిక తపోబలము చేత నూతన సృష్టిని చేయగలిగిన మహాపరాక్రమవంతుడు అయిన మహర్షి విశ్వామిత్రుడు మేనక యొక్క మోహజాలములో చిక్కుకుపోవాల్సి వచ్చింది. ఆయన ఎన్నో మారులు తపోశిఖరాలని అందుకుని కూడా సంస్కారాల ప్రబలమైన దెబ్బల చేత క్రిందికి జారిపడ్డాడు. అతని పురుషార్థము కూడా ఆధ్యాత్మికచింతనను స్థిరంగా ఉంచలేకపోయింది. విశ్వామిత్రుని చేతనా ఔన్నత్యము పతనదిశగా జారిపోయింది.

విశ్వామిత్రమహర్షి ఆర్తి-స్వరముతో ఆదిశక్తి మహామాయ, వేదజనని గాయత్రీమాతను ఎలుగెత్తి పిలిచినప్పుడే పరిస్థితి చక్కబడింది, సాధన తిరిగి పుంజుకుని సవ్యదిశగా సాగింది. గాయత్రీ సాధన మరియు ఆమెకు శరణాగతి చేయటంచేత ఆ విశ్వామిత్రుడు ఋషి, మహర్షి మరియు బ్రహ్మర్షి పదవులను అలంకరిస్తూ సప్తర్షులలో ఒకనిగా చేరి గౌరవమును అంది పుచ్చుకున్నాడు. సమర్థవంతమైన సాధనకూడా లెక్కలేనన్నిమార్లు శక్తివంతమైన సంస్కారాల ముందు అసహాయురాలిగా నిలిచింది. అయితే భవానీదేవి శరణాగతి సమక్షములో సమస్త సంస్కారములు ధూళి-ధూసరితమై నశించిపోతాయి. భవానీమాత భక్తులు ఎప్పుడూ ఎక్కడా ఏ క్షణములోను పరాజితులై అసహాయులుగా మిగిలిపోవుట జరుగదు. ఇందుచేత సాధనతోపాటు మాతకు శరణాగతి అగుట ఆవశ్యకము. అలా జరిగినప్పుడు సాధన పావనము, ప్రఖరము, పూర్ణము అయి పరిణామదాయినిగా మలచబడుతుంది. అప్పుడు ఆధ్యాత్మిక చింతననుండి సాధకుని చేతన ఎన్నడూ విముఖమవ్వదు. సాధనలో నిరంతర వికాసము మరియు ప్రగతి మార్గాన సాగే సదవకాశము ఒనగూడుతూనే ఉంటుంది.

సంస్కారము-సాధన మరియు శరణాగతుల ఈ సత్యమును జోడించే ఈ కథాశృంఖలలో ఆదిశక్తి లీలాకథ గత భాగము కూడా అనుసంధానించబడినది. ప్రస్తుత భాగములో ప్రథమచరిత్రలోని ప్రథమాధ్యాయమునకు చెందిన ఏడవమంత్రము యొక్క అంతర్ మర్మము స్పష్టముగా వివరించబడినది. ఇందులో ఇలా వర్ణించబడినది. మహారాజు సురథుడు కోలావిధ్వంసరాజుల చేతిలో పరాజితుడైనప్పుడు అతని రాజ్యపు సరిహద్దులు కూడా తగ్గిపోసాగాయి. శత్రువులు మరింత సమర్థులుగాను మరియు సురథుడు మరింత బలహీనముగాను అవ్వసాగారు. ఇక అక్కడితో అతని రాజ్య విస్తారము ఆగిపోయింది. సురథుడు కేవలము తన రాజధానికే పరిమితమవ్వవలసివచ్చింది. ఓటమి-అపజయములు కలిగి, సరిహద్దులు తగ్గిపోయినప్పటికిని అతని శత్రువులు నశించలేదు, పైగా దీనికి విరుద్ధముగా వారు అధిక శక్తివంతులుగాను మరియు ప్రబల సమర్థులుగాను అవ్వసాగారు. వారు

**"తప్పదు కనుక" అనుకుని పనిచేసేవారు ఎదుగుబొదుగు లేకుండా ఉంటారు**

రాజధాని చేరుకుని అక్కడ కూడా సురథరాజుని చుట్టుముట్టారు. రాజాసురథుని ఈ జీవన సత్యము ప్రతి సాధకుని యొక్క సాధనా సత్యము. కర్మ-సంస్కారాల శత్రుత్వం ఎన్నడూ నశించిపోదు. వాటిని భవానీమాత కృపయే భస్మీపటలం గావిస్తుంది. సాధనారతులు, సాధన చేయాలనే ఆకాంక్ష కలిగిన సాధకుల కొరకు అనుభవజ్ఞులు ఒక్కమాట ఇలా చెప్తుంటారు. సాధనలోని విధివిధానములు, వ్యవస్థలన్నీ, అవి ఏవైనప్పటికి మాత యొక్క భావభరితమైన పిలుపులో మమేకమై ప్రతిధ్వనించాలి, ఆ పిలుపులో గుదిగ్రుచ్చబడాలి. ఎందుకంటే జటిలమైన సంస్కారములు జీవాత్మ యొక్క సహయోగులందరిని తన సహయోగులుగా మరియు జీవాత్మకు విరోధులుగా మార్చివేస్తాయి.

ఆదిశక్తి లీలాకథ తదుపరి మహామంత్రములో ఈ సత్యమే ప్రకటితమౌతుంది.

**అమాత్త్యైర్బలిబిర్దుష్టైర్దుర్బలస్య దురాత్మభిః ।**
**కోశోబలం చాపహృతం తత్రాపి స్వపురే తతః ॥ (1/1/8)**

**అర్థము:** తదుపరాంతము అక్కడ రాజధానిలో కూడా దుష్టులు, దురాత్ములైన శక్తివంతులైన మంత్రులు దుర్బలుడైన సురథ మహా రాజు ఖజానాను మరియు సైన్యాది బలమును లాగేసుకున్నారు.

ఆదిశక్తి లీలలను వర్ణించే ఈ కథామంత్రములో సాధన యొక్క శత్రు-సంస్కారాల ప్రబలత చాలా గొప్పదైన మార్మికరీతిలో ప్రవచించబడినది. ఇది ఎటువంటి జీవన-సత్యమంటే, ప్రతి సాధకుని సాధనామయ జీవితములో పలుమారులు దర్శనమిస్తూనే ఉంటుంది. సామాన్యజనుల జీవనములో ఇటువంటి సత్య విషయము పలుమార్లు ఇలాగ వస్తూనే ఉంటుంది. దీనిలోని మర్మమును అవగతము చేసుకోని కారణముగా దేవాలయానికి వెళ్ళటము చేత, వ్రతం ఉపవాసాలను ఆచరించుట వలన, ఇంత జపానుష్ఠానము, పారాయణాదుల ద్వారా మాకేమి ఒరిగింది? అని అంటుంటారు, మనము వింటూనే ఉంటాము. యథార్థమునకు వీరంతా తమ ఆస్తికత మరియు సాధనలను మహిమామయి మాత యొక్క సర్వతోభావ శరణాగతిలో ఇమిడ్చి, దానిలో గుదిగ్రుచ్చటము విస్మరిస్తూ ఉంటారు. ఈ శరణాగతి లేకుండా వారి సమర్థవంతమైన సాధన అసమర్థమైనదిగా ఋజువౌతుంది. అంతేకాక ఆస్తికత - నాస్తికతగా పరివర్తనచెందే అవకాశము ఏర్పడుతుంది.

నిజానికి సాధనచేత సద్గుణములు అంకురిస్తాయి. అయితే శరణాగతి లేని కారణము వలన అహంకారము సాధకులను తన గుప్పిట బిగించివేస్తుంది మరియు సాధకులు అభిమాన పూర్వకముగా ఇలా అంటూ ఉంటారు 'నేను ఇంత గొప్ప సాధకుడిని, నా తపస్సు ఎంతో గొప్ప సమర్థవంతమైనది.' సాధకుని మనస్సులో భక్తి-శరణాగతి భావనలు నిండుగా ఉన్నట్లయితే అతను మాత యొక్క అలౌకిక అనంతత్త్వముతో జోడించబడతాడు. తత్కారణముగా 'మాతయే సాధకుడు, జగన్మాతయే సాధనా-విధానము మరియు సాధకునికి సిద్ధి-శక్తులను ప్రసాదించేది దేవియే!' అనే అనుభూతి సాధకునికి కలుగుతుంది. అటువంటి సాధకుడు మాత యొక్క పరాక్రమ వంతమైన సింహవాహనముగా రూపొందుతాడు. ఈ స్థితిలో శత్రు-సంస్కారములు ఎన్ని కుతంత్రములు పన్నినా, అవెంత దుష్ట పన్నాగాలకు ప్రణాళికలు వేసినా సాధకుని ధర్మపూర్ణమైన సాధన మరియు భవానీమాత కృపచేత అవన్నీ పటాపంచలై పోతాయి.

ఇలా జరగని పరిస్థితులలో సురథమహారాజుకు పట్టినగతే ఎదురౌతుంది. సాధకుడు సర్వగుణసంపన్నుడు అయినప్పటికి కూడా శరణాగతి లేనికారణము చేత ఆదినుండే ఓటమి పాలవుతాడు. శత్రు-సంస్కారములు అతనిని చుట్టుముట్టినప్పుడు రాజు సమర్థుడు అయినప్పటికీ స్వీయ-రక్షణ గావించుకొనలేదు. ఎందుచేతనంటే అంతఃకరణ మర్మమును అవగతము చేసుకున్న మనస్వీ పురుషులకు 'చిత్తభూమిలో అంకురించే సంస్కారములు అంతఃకరణము అంతటిని తన ప్రభావము చేత పట్టి ఉంచుతాయి మరియు కేవలము మనఃస్థితి యొక్క ప్రతిబింబిమే ప్రత్యక్ష పరిస్థితులుగా ఎదురునిలుస్తుంది' అని వారికి తెలుసును. మనః స్థితి మారిపోగానే ఈ పరిస్థితులలో పరివర్తన రావటానికి ఎక్కువ సమయము పట్టదు. మనఃస్థితి విరుద్ధముగా ఉంటే పరిస్థితులు కూడా ఎదురునిలుస్తాయి. మనుష్య జీవాత్మకు ప్రతీకయైన సురథమహారాజు సంస్కారముల యొక్క శత్రుసేనల చేతిలో పరాజయము పాలైనప్పుడు, ఈ స్థితిలో అతని అంతఃకరణ అనగా మనోబుద్ధి చిత్త అహంకారముల అభిమానములు కూడా అతనిని విడిచిపెట్టాయి. అంతేకాదు వీరంతా (సంస్కారాలు) రాజు(జీవాత్మ) సంచిత పుణ్యరాశిని దోచుకున్నాయి. అతని తపోబలమును సమాప్తము గావించాయి. నిర్బలుడైన మహారాజు సురథుడు జరిగినది చూసి నిశ్చేష్టుడై, అవాక్కై నిలబడిపోయాడు. ఎందు చేతనంటే ఈ క్షణాలలో 'మహామాయను ఆర్తితో ఎలుగెత్తి పిలవటములోను మరియు దేవికి శరణాగతి చేసుకొనుటలోనే సాధన యొక్క సార్థకత దాగి ఉన్నది' అన్న విషయమును అతను మరచిపోయాడు, అంతేకాక భవానీమాత భక్తులు ఎప్పుడు నశించి పోరు అన్న విషయము కూడా అతనికి స్మరణలో లేదు.

**నిరంతరం లక్ష్యాలను ఏర్పరచుకుంటూ వాటిని సాధించే కృషి చేస్తే జీవితం సంతృప్తికరంగా ఉంటుంది**

ఈ దార్శనిక మరియు ఆధ్యాత్మిక సత్యముతోపాటు ఈ కథా శ్లోకము యొక్క మంత్రపరమైన సత్యము కూడా క్రిందన ఇవ్వబడినది. దానికి తనదైన సాధనా-విధానమున్నది.

## సాధనా విధానము

**వినియోగము: ఓం అస్య శ్రీ "అమాత్త్యైర్బలిభిః" ఇతి సప్తశతీ అష్టమ మంత్రస్య శ్రీబ్రహ్మాఋషిః, శ్రీమహాకాళీదేవతా, సౌం బీజం, డాకినీశక్తిః, ఛిన్నమస్తామహావిద్యా, రజోగుణః, త్వక్ జ్ఞానేన్ద్రియం, లజ్జారసం, లింగకర్మేన్ద్రియం, మధ్యమస్వరం, అగ్నితత్త్వం, నివృత్తి కళా, క్రీం క్రీం ఉత్కీలనం, విద్రోహిణీముద్రా, మమ జ్ఞాన భక్తి వైరాగ్య క్షేమస్థైర్యాయురారోగ్యాభివృద్ధ్యర్థం శ్రీఆదిశక్తి మాతా గాయత్రీ రూపేణ యోగమాయా భగవతీ శ్రీ మహాదుర్గా ప్రసాద సిద్ధ్యర్థం చ నమో-యుత ప్రణవ-వాగ్బీజ-స్వబీజ లోమ-విలోమ పుటితోక్త అష్టమ మంత్రజపే వినియోగః ॥**

## న్యాసః

| | కరన్యాసము | షడంగన్యాసము |
|---|---|---|
| ఓం ఏం సౌం | అంగుష్ఠాభ్యాం నమః | హృదయాయనమః |
| నమోనమః | తర్జనీభ్యాం నమః | శిరసేస్వాహా |
| అమాత్త్యైర్బలిభిర్దుష్టై | మధ్యమాభ్యాం నమః | శిఖాయై వషట్ |
| దుర్బలస్య దురాత్మభిః | అనామికాభ్యాం నమః | కవచాయహుమ్ |
| కోశో బలం చాపహృతం | కనిష్ఠికాభ్యాం నమః | నేత్రత్రయాయ వౌషట్ |
| తత్రాపి స్వపురే తతః | కరతలకరపృష్ఠాభ్యాం నమః | అస్త్రాయఫట్ |

## ధ్యానం

**చర్వన్తీ చాస్థి ఖణ్డం ప్రకట-కటకటా-శబ్ద సజ్ఞాతముగ్రమ్ ।
కుర్వాణా ప్రేత-మధ్యే కహ-కహకహా-హాస్యముగ్రం కృశాఙ్గీ ॥
నిత్యం నిత్యప్రసక్తా డమరూ డిమి-డిమాన్ స్ఫారయన్తీ ముఖాబ్జమ్ ।
పాయాన్నశ్చణ్డికేయం ఝఝుమ-ఝుమఝుమా జల్పమానా భ్రమన్తీ ॥**

## మంత్రం

**ఓం ఏం సౌం నమః
అమాత్త్యైర్బలిభిర్దుష్టైదుర్బలస్య దురాత్మభిః।
కోశో బలం చాపహృతం తత్రాపి స్వపురే తతః ॥
నమో సౌం ఏం ఓం ॥ ॥ 8 ॥**

**1000 జపాత్ సిద్ధిః కూష్మాణ్డ-ఖణ్డ తిలైః సఘృతేన హోమః।
గాయత్రీమహామంత్రజప - 10,000
గాయత్రీ విధానేన దశాంశ హోమః ।**

గాయత్రీమహామంత్రజపం 10,000 చెయ్యాలి. గాయత్రీ విధానమును అనుసరించి గుమ్మడికాయ ముక్కలు, నువ్వులు, నెయ్యిని కలిపి పదవవంతు హోమము.

10 మాలల గాయత్రి, 1 మాల సప్తశతీమంత్రము । ఈ విధంగా పదిదినములు అనుష్ఠించి, ఆ తరువాత ప్రతి ఒక్క దానికి దశాంశముతో ప్రత్యేక హవనము చేయాలి.

**ఆధ్యాత్మిక ఫలశృతి:** అంతఃకరణములో సాధన యొక్క శత్రు-సంస్కారముల బీజముల బలము మరియు వాటి దెబ్బలు ఎలా ఉంటాయి అనే జ్ఞానము ఉదయిస్తుంది.

**లౌకిక ఫలశృతి:** 'మేము నీవారము' అన్న భావనను ప్రదర్శించే శత్రువుల నైపుణ్యం తెలుస్తుంది మరియు తద్వారా వాటిని ధ్వంసము గావించుట సంభవమౌతుంది.

గాయత్రీమంత్రముతోపాటే సమన్వితమైన ఈ సప్తశతీమంత్ర సాధన శీఘ్ర ఫలితాన్నిస్తుంది. దీనివలన అంతఃకరణములో దాగి ఉండి, భావి కాలములో సాధనను నష్టపరిచే ఆ సంస్కార బీజముల బలము సమయానికి ముందే తెలిసిపోతుంది. ఈ విషయము తెలిసిన పిమ్మట శ్రీదుర్గాసప్తశతీ సాధన ద్వారా వాటి నివారణ జరిగి-తొలగించే కార్యము నెరవేరగలదు. అంతేకాదు ఈ సాధన ద్వారా 'మేము నీవారము' అన్న భావనను ప్రదర్శించే శత్రువుల భేదభావమును కూడా భగవతి జగన్మాత కళ్ళెదుట ఆవిష్కరిస్తుంది. అప్పుడు సాధకుడు సమయానికి ముందే అప్రమత్తుడౌతాడు. ఈ క్రమములో అన్నింటికన్నా మహత్వపూర్ణమైన విషయము ఏమిటంటే ఈ విధానము ద్వారా చిత్తమును శోధించగలిగే స్వాభావిక శోధనాశైలి తనకు తానే ఆవిష్కరింప బడుతుంది. గాయత్రీ-సాధనతోపాటు సాగే ఈ అంతర్ శోధనా పద్ధతి ప్రభావం గలది.

*- అఖండజ్యోతి, జూన్ 2009*

*అనువాదం: శ్రీమతి లక్ష్మీరాజగోపాలు*

## సర్వ సమర్పణ

*అర్జునుడు ఒకనాడు మురళికి సమస్కరించి ఓ పూజ్యులారా! నిన్ను కృష్ణ పరమాత్మ తన పెదవుల దగ్గర ఉంచుకుంటాడు, ఆ అదృష్టం మాకు లభించడం లేదు, ఆ రహస్యం ఏమిటి? అని అడిగాడు. మురళి ఇలా జవాబు చెప్పింది. అర్జునా! ఆ పరమాత్ముని కొరకు నా అస్తిత్వాన్ని వదలుకుని ఆయన పలికించినట్లు పలుకుతున్నాను. సర్వ సమర్పణ చేసుకున్నాను.* - ప్రజ్ఞాపురాణం నుండి

**మనం ఇతరుల మీద ఆధారపడితే వారికి మనం చులకనైపోతాం**

బోధ కథ

# సార్థకమైన బ్రాహ్మణత్వం

హరిద్రుమతుని పుత్రుడు గౌతమ మహర్షి యొక్క తపస్సు, జ్ఞానము విశ్వవిఖ్యాతమైనవి. నేను ఆయన దగ్గరకు భగవంతుని దర్శనము కొరకై వెళ్ళదలచుకున్నాను. ఆయన నా గోత్ర నామములు అడుగుతాడు. నేను ఏమని సమాధానం చెప్పను? బ్రహ్మచారి బాలకుడు తల్లిని అడిగాడు.

తల్లి జాబాల ఇలా సమాధానం చెప్పింది - నాయనా! నిరాశ్రయురాలిని అయినందువల్ల నేను యౌవనావస్థలో అనేక గృహముల పెద్దలకు పరిచర్యలు చేయవలసి వచ్చింది. వారికి శరీరము అర్పించవలసి వచ్చింది. వారిలో నీవు ఎవరి పుత్రుడవో నాకు తెలియదు. అందువల్ల నీ గోత్రాన్ని ఎలా నిర్ధారించగలను. నా పేరు జాబాల నీవు సత్యకాముడవు. (సత్యాన్ని కోరేవాడివి). అందువల్ల నీ పేరు అడిగితే సత్యకామ జాబాల అని చెప్పవచ్చు.

సత్యకామ జాబాల అనేక రోజులు ప్రయాణం చేసి గౌతమ మహర్షి ఆశ్రమానికి చేరుకున్నాడు. సాష్టాంగ ప్రమాణం గావించి జాబాల నివేదించుకున్నాడు - "దేవా! సచరాచర జగత్తుకి స్వామి, నియంత, పాలకుడు ఎవరు? వారి స్వరూపం ఎటువంటిదో తెలుసుకోవాలని ఉన్నది. ఈ కోరికతో మీ సేవకై వచ్చి ఉన్నాను".

నీ గోత్రము, నామమేమిటి? అని గౌతమి మహర్షి అడిగాడు. సత్యకాముడు తన తల్లి వచనములను నిశ్చలతా పూర్వకముగా అక్షరం పొల్లుపోకుండా చెప్పాడు. "భగవాన్! నా తల్లి యౌవనావస్థలో నిరాశ్రయురాలిగా ఉన్నది. జీవించటం కొరకు అనేక సద్గృహస్థులకు పరిచర్యలు చేసింది. వారిలో అనేకులతో శారీరిక సంబంధం ఉంచుకున్నది. అందువల్ల నా తండ్రి ఎవరని నిశ్చయంగా తెలియనప్పుడు నా గోత్రం ఏమని చెప్పను. నా పేరు మాత్రం సత్యకామ జాబాలుడు".

మహర్షి ఒక్క క్షణము ఆలోచించారు. మనిషి తన గౌరవము నిలుపుకునేందుకు, సన్మానం పొందేందుకు అసత్యాలు వల్లిస్తారు, నాటకాలడతారు. ఇటువంటి గంభీర సత్యము సహజ భావముతో చెప్పడం అసాధారణము. అందువల్ల సత్యకామ జాబాలుడు నిగోత్రుడైనప్పటికి ఈశ్వర ప్రాప్తికి అధికారే.

సత్యకాముని వైపు చూస్తూ మహర్షి ఇలా అన్నాడు - వత్సా! నీవు సత్యాన్ని పరిత్యాగము చెయ్యకుండా నీ విశిష్టతను ప్రతిపాదించుకున్నావు. నేను నీకు బ్రహ్మ విద్య శిక్షణ ఇస్తాను. నీవు సమిధలు తీసికొనిరా. నీ ఉపాసన వ్యవస్థను తయారు చేస్తున్నాను" అని ఆయన తన పర్ణ కుటీరం వైపు, జాబాలుడు సమిధల కోసం వనము వైపు వెళ్ళారు.

దీక్ష ఇవ్వబడింది. ఇంకా అనేకమంది ఆశ్రమములో విద్యాధ్యయనము చేస్తున్నారు. వారందరు ఉచ్చ కులస్థులు. వారు సత్యకామ జాబాలుడు గురుకుల ప్రవేశాన్ని ఆశ్చర్యంతో చూచారు. వారి గుసగుసలు గౌతముని చెవుల దగ్గరకు చేరకుండా ఉండలేదు.

ఆ రోజు పాఠం చెప్తూ మహర్షి ఇలా అన్నారు. "బాలకులారా! బ్రహ్మజ్ఞానాన్ని శబ్దములలో గాక అనుభూతి పరంగా తెలుసు కోవాలి. దానికి ఒకటే షరతు ఆత్మని కలుషితరహితముగాను, నిష్కపటముగాను చేసుకోవాలి. ఎవరైతే ఏ సత్యాన్ని అయినా ఉన్నది ఉన్నట్లు స్వీకరించే సాహసం గల వారికి జీవన లక్ష్యం తానంతటదే పరిగెత్తుకుంటూ లభిస్తుంది. వారికి పాఠం చెప్పవలసిన పనిగాని, అక్షరజ్ఞాన ఆవశ్యకత గాని లేదు.

మహర్షి తన ఉపన్యాసాన్ని పూర్తిచేసి తిరిగి వచ్చేటప్పటికి సత్యకాముడు ఆయన కొరకు ఎదురుచూస్తున్నాడు. అతను అన్నాడు - "భగవాన్! నాకు నిర్దేశం ఇవ్వండి. అధ్యయనాన్ని ఎక్కడ ప్రారంభించాలి" ఆయన గంభీరంగా సమాధానం చెప్పాడు "నాయనా! ఇక్కడ మూడు వందల గోవులున్నాయి. వీటిని పాలించి, పోషించే భారం నీ మీద ఉన్నది"

గురుకులములోని శిష్యులందరు మనస్సులోనే మహర్షి నిర్ణయాన్ని హర్షించారు. కాని ఋషుల నిశిత దృష్టి వ్యక్తి యొక్క శ్రద్ధను, నిష్ఠను ఏ విధంగా ఏకాగ్రం చేసి ఆత్మకళ్యాణ మార్గం తెరుస్తుందో వారికేమి తెలుసు. ఈశ్వరుడు ప్రకాశమే. అది తపము ద్వారా, చింతనము ద్వారా ఆత్మలో దిగుతుంది. పుస్తకాలు చదవటం వల్ల దానిని సంబంధించిన వివరణ దొరకవచ్చు. కాని అనుభూతి లేకపోవటం వల్ల అది కోసేసిన గడ్డిలాగా ఎండిపోతుంది.

సత్యకామ జాబాలుడు గురుదేవునికి ప్రణామం చేశాడు. గోవులకు ప్రణామం చేశాడు. కృశించినటువంటి ఆవులను చూచి అతని కన్నులు బరువయ్యాయి. ఋషులు రాత్రి పగలు సమాజాన్ని ఉద్ధరించటానికి పనిచేస్తుంటాడు. కాని ప్రజలు వారిని ఎంతగా

**అశాంతి మనను వెన్నంటే ఉండి చచ్చిపోయే వరకు శల్య సారర్థ్యం చేస్తుంది**

ఉపేక్షిస్తారంటే వారి పశువులకు సరియైన గ్రాసం కూడా ఉండదు. శరీరధారి కావటం వల్ల మహర్షికి కూడా భౌతికమైన కొన్ని అవసరాలుంటాయి.

పచ్చని గడ్డి మేసి, సెలయేరులో అమృతమయ జలపానం చేసి వాటి శరీరములోని మాలిన్యాలు పోయాయి. వాటికి చాలా సంవత్సరాల తరువాత మనోవాంఛిత ఆహారము. వాతావరణము లభించాయి. వాటి ఆరోగ్యం దినదినాభివృద్ధి అయింది. వాటిని చూచి సత్యకాముని హృదయం పులకించింది. **చేసే పనిమీద శ్రద్ధ వ్యక్తిని విశ్వం యొక్క యదార్థ దర్శనము చేయగలిగే అందమైన అవకాశము ఇస్తుంది.**

గోవులలో ఒక ఆంబోతు కూడా ఉన్నది. అనేక ఆవులతో సంయోగం వల్ల చిన్న చిన్న దూడలు జన్మించాయి. నెమ్మది నెమ్మదిగా గోవులసంఖ్య వెయ్యి అయింది. ఒక సత్యాన్ని గమనించిన అతనికి ఆశ్చర్యం కలిగింది. ఒకే ఆంబోతు వీర్యం అనేక జాతులు, వర్గముల గోవుల ధారణ చేయటం వల్ల అనేక రంగుల, రూపముల క్రొత్త ఆవులు తయారయాయి. అదేవిధంగా సృష్టిలో ఏదైతే ఉన్నదో అది బ్రహ్మ యొక్క గర్భమే. అదే ప్రతిప్రాణిలో ప్రస్ఫుటించి వికసిస్తున్నది అనే ఆలోచన వచ్చి అతని మనస్సులో ప్రపంచ సంబంధమైన మోహము, కోరికలు నశించి, మనస్సు బీజ రూపమున పరమాత్మలో కేంద్రితము కావటం మొదలయింది.

ఒకరోజు సాయంకాలం సత్యకాముడు ఆవుల మందను ఒకచోట నుంచి సంధ్యావందనమునకై అగ్నిప్రదీపన చేశాడు. అగ్నిలో సమిధలను వెయ్యటం ప్రారంభించిన వెంటనే అతనికి పరమాత్మ శరీరము అగ్నిమయమనే ఆలోచన వచ్చింది. చింతన చేయగా పృథ్వి, అంతరిక్షము, స్వర్గము, సముద్ర మథనము వల్ల ఉత్పన్నమయ్యే ప్రకాశము, వేడి, దివ్యజ్యోతి, బడబాగ్నిలో ఉపస్థితమై విరాట్ ప్రపంచాన్ని సంచాలన చేస్తాడని గోచరించింది.

రెండవ రోజు సత్యకాముడు ఆవులను తీసుకుని ఆశ్రమానికి తిరిగి వస్తుండగా ఒక హంస ఎదురయింది. హంసను చూస్తుండానే నీర-క్షీర వివేకము గుర్తుకు వచ్చింది. ఈ ప్రపంచములో బ్రహ్మతేజమును అగ్ని, సూర్యుడు, చంద్రుడు, విద్యుత్ రూపములలో ధ్యానం చెయ్యాలి. ఈ విధముగా సత్యకాముడు ప్రకాశపూర్ణ లోకములలో ఉండగలిగే విద్యను సంపాదించుకున్నాడు. బ్రహ్మ ప్రాణ రూపములో వెలుగొందు తున్నాడని తెలుసుకొన్నాడు.

సత్యకామజాబాలుడు ఆశ్రమమునకు తిరిగి వచ్చినప్పుడు అతని ముఖములో అపూర్వ బ్రహ్మతేజము చూచి గౌతమ మహర్షి చిరునవ్వులు చిందిస్తూ, సంతోషముతో ఆయనని హృదయానికి హత్తుకొన్నాడు. విరాట్‌బ్రహ్మను సాక్షాత్కారము చేసుకొని సత్యకాముడు బ్రాహ్మణత్వాన్నే సార్థకము చేశాడు.

– *అఖండజ్యోతి, సెప్టెంబర్ 1993*

## శ్రీ గాయత్రీ శతకం

**87.** ***'గాయనాత్ త్రాయతే ఇతి' కనగ నిదియె***
***అర్థమొసగును 'గాయత్రి' యనగ నెపుదు***
***అట్టి మంత్రమున్ జపియింప హాయిగూర్చు***
***విశ్వ జనయిత్రి గాయత్రి వేదమాత***

*తా:- ఈ మంత్రము గానము చేయు వారిని రక్షించును గాన దీనికి గాయత్రి అని పేరు కలిగినది. భక్తి పూర్వకముగా ఈ మంత్రమును జపించువారికి ఆనంద సౌఖ్యములను కలిగిస్తుంది గాయత్రీమాత.*

**88.** ***గురువు శిష్యుల కుపదేశ పరచుగాన***
***నిదియె యనబడు 'గురు మంత్ర' - మెదలుపొంగ***
***ఆలపించగ నొనగూర్చు నాత్మబలము***
***విశ్వ జనయిత్రి గాయత్రి వేదమాత***

*తా:- గురువు శిష్యులకు వేదజ్ఞానమును కలిగించుటకు ముందు ఈ మంత్రమును ఉపదేశించి బోధించెడివాడు. అందు వలన దీనికి 'గురుమంత్ర'మను పేరు కలిగెను. హృదయం పొంగేలా అనునిత్యం ఆలపిస్తే సాధకునికి ఆత్మబలాన్ని చేకూరుస్తుంది.*

*రచన : సహజ కవి, సాహిత్య రత్న,*
*శతక చతురానన, పద్య కవితాసుధానిధి*
*శ్రీ అయినాల మల్లేశ్వర రావు*

**యుగశక్తి గాయత్రి**
**మాస పత్రిక చదవండి ! చదివించండి !!**

**జీవితం నిరాసక్తంగా అనిపిస్తే పుస్తక పఠనాన్ని వ్యసనంగా చేసుకోండి**

బోధ కథ

# మూడు ప్రశ్నలు

సుప్రసిద్ధ రచయిత టాల్‌స్టాయ్ "మూడు ప్రశ్నలు" అనే శీర్షికతో కథ రాసాడు. కథ సారాంశం ఇది. ఒకానొక కాలంలో, ఒక రాజు ఉండేవాడు. అతని మనస్సులో మూడు ప్రశ్నలు తలెత్తాయి.

1. అన్నింటి కంటే ముఖ్యమైన పని ఏది?
2. అందరికంటే ముఖ్యమైన వ్యక్తి ఎవరు?
3. నిర్ధారించిన పనిని మొదలు పెట్టడానికి మంచి సమయం ఏది?

తన ఈ ప్రశ్నలకు సమాధానం కోసం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యులందరిని పిలిచాడు. కానీ, ఎవ్వరు అతనికి సంతృప్తికరమైన సమాధానాన్ని ఇవ్వలేకపోయారు. మంత్రి సలహా విని అడవిలో ఒంటరిగా నివసిస్తున్న సాధువు దగ్గరకు తన జిజ్ఞాసను తీర్చుకోవడానికి రాజు బయలుదేరాడు. సాధువు కుటీరం దగ్గర పడుతుండగా, తన రక్షణ కోసం వెంట వచ్చిన సైన్యాన్ని, గూఢచారులని అడవిలోనే వదిలేసి తను ఒక్కడే ఒంటరిగా సాధువుని కలవటానికి నిశ్చయించుకున్నాడు.

సాధువు పొలంలో నాగలి దున్నటం చూసి, రాజు మౌనంగా నిలబడి ఉన్నాడు. కొంత సేపటికి సాధువు దృష్టి రాజు మీద పడింది. నువ్వు ఏం పని మీద వచ్చావు అని అడిగాడు? రాజు, తన మూడు ప్రశ్నలను సాధువుకు తెలిపి ఆయన సమాధానం కోసం నిరీక్షిస్తూ ఉన్నాడు. సాధువు సైగ చేసి, రాజుని పిలిచి, తన చేతిలో ఉన్న నాగలికి అతని చేతికి ఇచ్చాడు. రాజు నాగలిని తీసుకొని పొలం దున్నటం మొదలుపెట్టాడు. చూస్తూ ఉండగా సాయంత్రం అయ్యింది, చీకటి పడుతోంది, ఇంతలో ఒక వ్యక్తి పరిగెత్తుకుంటూ సాధువు కుటీరం దగ్గరకు వచ్చి క్రింద పడిపోయాడు. అతని బట్టలు రక్తసిక్తమయ్యాయి. పొట్టలోంచి రక్తం కారుతోంది, సాధువు, రాజు ఇద్దరూ కలిసి అతనికి రక్తం కారకుండా పట్టీ వేసారు. గాయపడిన ఆ వ్యక్తి అలసటతో నిద్రపోయాడు.

ఆ గాయపడిన వ్యక్తి ప్రొద్దున్నే రాజు దగ్గరకు వచ్చి క్షమాపణ అడగడం మొదలుపెట్టాడు. ఇది చూచి రాజు ఆశ్చర్యపోయాడు. రాజు ఆశ్చర్యాన్ని గమనించి, ఆ ఆగంతకుడు తన గురించి చెప్పడం మొదలుపెట్టాడు. ఒక సమయంలో నేను తమ బద్ధ శత్రువుని. మీరు మా తమ్ముడికి ఉరిశిక్ష విధించారు. అప్పటి నుండి ప్రతీకారం తీర్చుకోవటానికి సరైన సమయం కోసం నిరీక్షిస్తున్నాను. మారువేషంతో మీరు సాధువు దగ్గరికి వచ్చిన సంగతి నాకు ముందుగానే తెలిసింది. మిమ్మల్ని చంపటానికి ఇదే అనువైన సమయం అని భావించి పొదల చాటున నక్కి ఉన్నాను కానీ, మీ గూఢచారులు నన్ను కనిబెట్టి పదునైన ఆయుధాలతో నా మీద దాడిచేసారు. ఎలాగో తప్పించుకుని ఇక్కడకు చేరాను. నా బద్ధ శత్రువు అయిన మీరు నాకు ప్రాణదానం చేసారు. మీ పట్ల నాకున్న ద్వేషభావం పూర్తిగా పోయింది. నేను మీ పాదదాసుడిని, కావాలంటే నన్ను శిక్షించండి లేదా క్షమించి వదిలెయ్యండి. గాయపడిన వ్యక్తి మాటలు విని రాజు అవాక్కయ్యాడు. భగవంతుడి అహైతుక కృప వల్లే నేను బతికి బయటపడ్డాను అని అనుకుంటూ మనసులోనే భగవంతుడికి తన కృతజ్ఞతను వ్యక్తం చేసాడు. ఇదంతా చూసి సాధువు నవ్వుతూ ఓ రాజా! నీ ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం దొరకలేదా అని అడిగాడు? రాజు ఏ సమాధానం చెప్పకుండా మౌనంగా ఉండటం చూసి తన సంభాషణని కొనసాగిస్తూ నేను చేసిన పనుల ద్వారా మీ ప్రశ్నలకు నేను ముందరే సమాధానం చెప్పాను. **అన్నింటికంటే ముఖ్యమైన పని మన ఎదురుగుండా ఉన్నది. అందరికంటే ముఖ్యమైన వ్యక్తి మనకు దగ్గరగా ఉన్న మనిషి. అన్నింటికంటే మంచి సమయం ప్రస్తుత సమయం.** మీరు నా దగ్గరికి వచ్చి నేను నాగలితో పొలం దున్నటం చూచి సానుభూతితో నాకు సహాయం చేసారు. నాకు సహాయం చెయ్యకుండా వెనక్కి వెళ్ళిపోయి ఉంటే మీకు ప్రాణ రక్షణ జరిగేది కాదు. అందువల్ల ప్రస్తుతం ముఖ్యమైన వ్యక్తిని నేను, మీ సహాయం నాకు అవసరం కూడా. రెండవ ముఖ్యమైన పని ఆగంతకుడికి సహాయం చెయ్యడం. మంచి సమయం కూడా ఇదే. ఈ ప్రస్తుత సమయాన్ని సద్వినియోగపరచిన కారణంగా శత్రువు కూడా మిత్రుడుగా మారాడు. తన మూడు ప్రశ్నలకు సంతృప్తి కరమైన సమాధానాలు విని రాజు ఆనందపడ్డాడు.

ఈ కథలోని మూడు ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలలో మూడు గొప్ప ప్రేరణలు ఇమిడి ఉన్నాయి. ముఖ్యమైన వ్యక్తి, మంచి సమయం గురించి ఎంతోమంది కలలు కంటూ ఉంటారు. ఆశావహ దృక్పథంతో భవిష్యత్తుకేసి దృష్టిసారిస్తూ ఉంటారు. కాని **అన్నింటికంటే ముఖ్యమైనది వర్తమానం. వర్తమానంలో ఉన్న వ్యక్తి, చేతిలో ప్రస్తుతం ఉన్న పనిని, సమయాన్ని సద్వినియోగ పరిచి ఉజ్వల భవిష్యత్తు అనే స్వప్నాన్ని సాకారం చేసుకొంటాడు. ప్రస్తుతం చేతిలో ఉన్న పనిని పూర్తి ఏకాగ్రతతో పూర్తి చెయ్యడం ప్రస్తుత సమయాన్ని, వ్యక్తులను కూడా సద్వినియోగపరచడం సర్వతోముఖాభివృద్ధికి మూల మంత్రం.**

*అఖండజ్యోతి, ఫిబ్రవరి 1981*
*- అనువాదం: శ్రీమతి ఉషాసుందరి*

**ఇతరుల గౌరవం పొందాలంటే మనలో కొన్ని విశిష్ఠ లక్షణాలు ఉండాలి**

కఠోపనిషత్తు

# భారతీయులు - అమరత్వము

**విశ్వమంతటిలో భారతీయులకి ఒక ప్రత్యేకమైన ఉన్నత స్థానమున్నది. అదేమిటంటే భారతీయులు భౌతిక జగత్తుకన్నా, అంతర్జగత్తుకు ఎక్కువ ప్రాముఖ్యతనిచ్చి, దానిలోని అనేక రహస్యములను శోధించారు. ఆ శోధనా ఫలితములను ప్రపంచమునకు ఎప్పటికప్పుడు అందిస్తూ వచ్చారు. ఆ శోధన యొక్క పరాకాష్ఠగా వారు అమరత్వమును సాధించారు. మృత్యువును అధిగమించారు.**

అలా సాధించారు అన్న దానికి ఉదాహరణ హిమాలయములో అనేకవేల సంవత్సరములబట్టీ ఉంటున్న యోగులు, సిద్ధ పురుషులు, గురువులు. వీరందరు ఆధ్యాత్మికజగత్తులోని మర్మములను భేదించి, ప్రపంచమునకు ఆ రహస్యములను అనేక రూపములలో అందిస్తున్నప్పటికి, ఆ సాధనలలోని రారాజు సాధనైన అమరత్వ సాధన గురించి ప్రత్యేకముగా చెప్పారు. అదే కఠోపనిషత్తు. ఆ కఠోపనిషత్తు ద్వారా వీరు అమరత్వమును ఎలా సాధించాలి అనేది వివరించారు. కఠోపనిషత్తును చదివిన ప్రతివారు అమరత్వమును పొందవచ్చు, పొందాలనేదే హిమాలయములోని గురుసత్తా, యోగుల, సిద్ధపురుషుల కోరిక. కనుక ఆ కఠోపనిషత్తు ద్వారా మీకు అర్థమవ్వవల్సినది ఏమిటంటే భారతీయులు అమరత్వ విద్యను నేర్చుకుని ఉన్నారు అని. వారు దాన్ని నేర్చుకోవడమేకాదు, కొందరు దాన్ని సాధించారు కూడా. అమరత్వమును పొందిన మేము, చనిపోము అని తెలిసిన వ్యక్తులు భారతీయులు. ఆ అమరత్వవిద్యను కఠోపనిషత్తు మనకు పరిపూర్ణంగా తెలుపుతుంది.

**ఈ ఉపనిషత్తులో పంచాగ్నివిద్య ద్వారా అమరత్వమును ఎలా పొందవచ్చో చెప్పబడి ఉన్నది.**

భరతభూమిలో కుండలినీ సాధన యొక్క పరాకాష్ఠ అవధూత విద్య. అది భాగవతములోని ఏకాదశ స్కంధములో చెప్పబడి ఉన్నది. ఈ కుండలినీ విద్య ద్వారా లేక కఠోపనిషత్తులో చెప్పబడిన నచికేతుని యొక్క పంచాగ్నివిద్య అనే సాధనా విధానమును ఉపయోగించుకుని మీరు అమరత్వము వైపుకి వెళ్ళాలి. ఈ ఉపనిషత్తు నేర్చుకుంటే మీకు అమరత్వము రావాలి. అమరత్వమును గురించే భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఈవిధముగా చెప్పాడు.

**అజోఽపిసన్నవ్యయాత్మాభూతానామీశ్వరోఽపి సన్ ।**
**ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥**
**(గీత అ॥4, శ్లో॥6)**

**తాత్పర్యము:** నేను జన్మరహితుడను, నిత్యుడను, సమస్త ప్రాణులకు ఈశ్వరుడను, అయినను నా ప్రకృతిని అధీనములో ఉంచుకొని, నా యోగమాయచే అవతరించుచుందును.

84 సంవత్సరముల వయస్సుగల అర్జునునితో 125 సంవత్సరముల వయస్సుగల శ్రీకృష్ణుడు మహాభారత యుద్ధ సమయములో అన్న మాటలివి. ఐదువేల సంవత్సరముల క్రిందట అర్జునుడికి శ్రీకృష్ణుడు చెప్పిన మాటలు ఈనాడు మనము ఎందుకు చదువుకోవడం? ఎందుకంటే మనకు కూడా ఆ మాటలు ఈనాడు అదేవిధముగా ఉపయోగపడతాయి కనుక చదువుకుంటున్నాము, దానిని గురించి చెప్పుకుంటున్నాము.

### కఠోపనిషత్తు - అమరత్వవిద్య

కఠోపనిషత్తు అమరత్వం అనే విషయమే చెబుతుంది. దీనిలో చెప్పిన సాధనలు చేస్తే మీరు కూడా శ్రీకృష్ణుడు చెప్పినట్లుగానే 'నేను అమరుడిని' అని చెప్పవచ్చు, చెబుతారుకూడా. అది చెప్పగలిగినప్పుడే ఈ కఠోపనిషత్తు మీకు అర్థమైనట్లు. అంతకంటే తక్కువ స్థాయిలో మీరు దీనిలోని సాధనలు చేసినా ఉపయోగము లేదు, ఫలించవు. యోగవిద్య మీకు అంతుబట్టదు. ఈనాడు ఈ యోగవిద్య దాదాపు నాశనమైపోయింది. ఎందుకంటే దీన్ని అభ్యసించేవారు అరుదుగా ఉన్నారు. ఈ యోగవిద్య ఆది కాలములో చెప్పబడినది. క్రమక్రమముగా అది కనుమరుగయింది.

### యోగవిద్య ప్రదాత సూర్యుడు

అనాదిగా అభ్యసింపబడిన ఈ యోగవిద్య ఐదువేల సంవత్సరముల క్రిందటే కనిపించకుండా పోయింది. ఈ మాట స్వయముగా శ్రీకృష్ణుడే పార్థునితో అన్నాడు. ఈనాడు మరి మనము సాధన చేసే యోగం పేరేమిటో దేవుడికి తెలియాలి. యోగవిద్య సూర్యునికి చెప్పబడింది కనుక భౌతికముగా అది లుప్తమైనట్లు కనిపించినా అసలైన యోగం మనకు సూర్యుని నుండే వస్తుంది.

శ్రీకృష్ణుడు నేను ఈ యోగవిద్యను సూర్యభగవానునునికి ఉపదేశించితిని అని అన్నప్పుడు అర్జునుడికి ఇదెలా సంభవము? మనిద్దరము ఈ యుగములో ఇంచుమించు సమవయస్కులుగా పుట్టాముగదా! మరి నువ్వు, నేను ఈ యోగవిద్యను సూర్యుడికి నేర్పాను అంటే నేనెలా నమ్మేది? ఇదెలా సాధ్యము? అని అర్జునుడు జగద్గురువుని అడుగుతాడు. దానికి ప్రతిగా శ్రీకృష్ణుడు ఇచ్చిన జవాబుని మీరు జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి.

**భరించలేని దిగులు ఆవరిస్తే గుడికి వెళ్ళడాన్ని వ్యసనంగా చేసుకోండి**

**బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।**
**తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరన్తప ॥**

**(గీత అ॥4, శ్లో॥ 5)**

**తాత్పర్యము:** ఓ పరంతపా! అర్జునా నాకును నీకును పెక్కు జన్మలు గతించినవి. కాని వాటిని అన్నింటిని నేను ఎఱుంగుదును. నీవెఱుగవు.

శ్రీకృష్ణుడికి తన అనేక జన్మలగురించి తెలుసు. అర్జునుడికి తన జన్మపరంపర గురించి తెలియదు. శ్రీకృష్ణుడికి, అర్జునుడికి ఉన్న తేడా అంతే. **కఠోపనిషత్తులోని ఈ సాధనల వలన మీరు కూడా అనేక జన్మల రహస్యములను చెప్పగలుగుతారు. భూత, భవిష్య, వర్తమాన జన్మపరంపర తెలుస్తుంది.**

ఈ ఉపనిషత్తులోని సాధన మిమ్మల్ని చాలా సులభంగా ఆ స్థితికి చేరుస్తుంది. ఆ స్థితికి చేరడానికి భాగవతము బాగా ఉపయోగపడుతుంది. భాగవతములో చెప్పబడిన అనేక విషయములలో ముఖ్యమైనది ఏమంటే **నువ్వు గనుక ఒక సద్గురువుని ఆశ్రయిస్తే మృత్యువుని దాటిపోతావు.** అంటే భాగవతవిద్య నేర్చుకుంటే అమరత్వము వస్తుంది అని.

యమాచార్యుడు యే విద్యనైతే నచికేతునకు చెప్పి, అతడికి అమరత్వమును ప్రసాదించాడో; ఆ యమాచార్యుడు భాగవత విద్యను నేర్చుకున్న గురువు అని కఠోపనిషత్తులో చెప్పబడిఉన్నది. అందుచేత యముడు భాగవత విద్య పరిపూర్ణముగా తెలిసి ఉన్న చేతనత్వము అని మనకు అర్థమౌతోంది.

### భాగవత సప్తాహ శ్రవణము - ఫలితములు

అయితే భాగవతం మూడు చేతనత్వ స్థితులున్న వారికి, మూడు రకాల చేతనత్వములు కలిగినవారు చెప్పారు అని మనకు శ్రీమద్భాగవతము ద్వారా తెలుస్తోంది. భాగవతము మూడు స్థాయిలలో చెప్పబడి ఉన్నది.

### 1. ధుంధుకారికి గోకర్ణుడు భాగవతము చెప్పుట

ధుంధుకారి అనే ప్రేతము, ఆ స్థితినుండి ముక్తి పొందటానికి గోకర్ణుడు అనే తన సోదరుని ద్వారా భాగవతము వింటాడు. ఆ భూతము వెదురుకఱ్ఱలో దూరి భాగవతమును శ్రవణము చేస్తుంది. ఆ పిశాచరూపు నుండి ముక్తి పొందుతుంది.

'ధుంధుకారినైన నేను విషయవాసనలతో అనేక చెడు పనులు చేసి చివరికి చంపబడ్డాను. నాకు పిశాచరూపు ప్రాప్తించింది. దీని నుండి విముక్తి కోరి నేను నిన్ను ఆశ్రయించాను' అంటాడు ధుంధుకారి, గోకర్ణుడితో.

మనము కూడా ఆత్మయొక్క పుత్రులమే! అయితే ధుంధుకారి లాగ ఇంద్రియములకు లోబడి చెడువైపు ప్రయాణిస్తున్న వారము. అటునుండి దారిమళ్ళించి తిరిగి ఆత్మతత్త్వము వైపు ప్రయాణించాలని కోరుకుంటున్నవారము.

గోకర్ణుడు దీనికి పరిష్కారమేమిటా అని ఆలోచిస్తుంటే అప్పుడు సూర్యుడు గోకర్ణుడికి 'ఏమి చేయాలి? ఎలా చేయాలి?' అనే దానికి భాగవతవిద్యను సప్తాహశ్రవణం చేయి అని మార్గం చెబుతాడు. గోకర్ణుడు సూర్యుడు చెప్పినట్లుగానే భాగవతవిద్యను ధుంధుకారికి వినిపిస్తాడు. దానితో అతను ప్రేతరూపు నుండి విముక్తి చెందుతాడు.

### 2. పరీక్షిత్ మహారాజుకు శుకమహర్షి భాగవతము చెప్పుట

పరీక్షిత్ మహారాజు అర్జునుడికి మనుమడు. కలిపురుషుడిని 36 సంవత్సరములపాటు భూమిమీదకు రాకుండా ఆపిన గొప్ప ధీశాలి. ఆయన ఒకసారి చేసిన చిన్నతప్పుకు శిక్షగా శమీకమహర్షి కుమారుడు శృంగి ఏడురోజులలో తక్షకుని కాటుకు గురై మరణిస్తావు అని శపిస్తాడు. పరీక్షిత్తుకి తాను చనిపోతాను అని తెలిసింది. అయితే అతను ధుంధుకారిలాగా ఇంద్రియాలకు బానిసయై చనిపోబోవటంలేదు. తన మొత్తము రాజ్యమును తన కొడుకుకు అప్పజెప్పి నిష్కాగరిష్ఠుడై మృత్యువును ఆహ్వానించడానికి సిద్ధమౌతాడు. పరీక్షిత్ మహారాజుకు తను తక్షకుని కాటుకు గురియై వారమురోజులలో మరణిస్తాను అని తెలిసినప్పుడు ఏమి చెయ్యాలి? మృత్యువునుండి ఎలా తప్పించుకోవాలి? అని ఆలోచిస్తాడు. శుకమహర్షి ద్వారా భాగవత సప్తాహమును శ్రవణము చేస్తే అమరత్వము ప్రాప్తిస్తుంది అని తెలుసుకొని ఆ శుకమహర్షి ద్వారా భాగవతమును సప్తాహ శ్రవణము చేసి అమరత్వమును పొందుతాడు.

గోకర్ణుడు – ధుంధుకారికి చెప్పినది; శుకుడు – పరీక్షిత్తుకి చెప్పినది అదే భాగవతము. ధుంధుకారి ఇంద్రియాలకు బానిసై ప్రేతస్థితిలో ఉండి భాగవతము విన్నాడు. పరీక్షిత్తు తన సర్వస్వాన్ని త్యజించి, చావుకు సిద్ధపడి విన్నాడు. భాగవతములో తేడా లేదు. ఇద్దరు విన్నది ఒకటే భాగవతము. ధుంధుకారి పిశాచరూపు నుండి ముక్తి పొందితే; పరీక్షిత్తు మృత్యువుని దాటి అమరత్వమును సాధిస్తాడు. నేను చావను అని అర్థమౌతుంది పరీక్షిత్తుకి.

ఈ సంఘటన ఐదువేల సంవత్సరాల క్రిందట జరిగింది. మరి ఇప్పుడది అలా జరగటము సంభవమా?

షిర్డీ దగ్గర తుకారామ్ ఉచ్చలోకములకు సశరీరంగా వెళ్ళిన ప్రదేశము ఉన్నది. అక్కడ ఒక వటవృక్షము, అందమైన మందిరము ఉన్నాయి. దేవదూతలు ఆయనను విమానములో ఎక్కించుకుని తీసుకువెళ్ళిన ప్రదేశము ఉన్నది. ఆయన

**మరీ విసుగ్గా ఉన్నప్పుడు మంచి పాటలను వినండి**

సశరీరముగా ఉన్నత లోకాలకు వెళ్ళాడు. ఈ కాలమేగా అది. అమరత్వము గురించి చెప్పడానికి ఇంతకంటే గొప్ప ఉదాహరణ ఇంకేముంటుంది?

### 3. సనకసనందాదులు - నారదుడికి భాగవతము చెప్పుట

సనకసనందాదులు నారదునికి చెప్పినది కూడా ఈ భాగవతమే. అయితే నారదుడు దేవర్షి, ఆయన అమరత్వమునైతే సాధించాడు కాని జన సామాన్యములో భక్తి, జ్ఞాన, వైరాగ్యములు క్షీణించి, ప్రజలు లక్ష్య రహితముగా జీవిస్తునప్పుడు 'వీరిని దైవీ ప్రణాళికలోకి ఎలా తీసుకురావాలి? దేవతలనుకూడా ఈ దైవీప్రణాళికలో ఎలా భాగస్వాములని చేయాలి? అనే ప్రశ్న వచ్చినప్పుడు సనక సనందాదులు అతనికి భాగవత సప్తాహవిధిని చెబుతారు. దానితో నారదుడు అనేకమందిలో భక్తి, జ్ఞాన, వైరాగ్యములను అంకురింప జేసి వారిని దైవీప్రణాళికకు ఆయత్తం చేస్తాడు. సప్తాహ శ్రవణముతోగాని తను చెయ్యాలనుకున్న పని చెయ్యలేకపోతాడు నారదుడు.

ఒకసారి నారదుడు తీర్థయాత్రలు చేస్తూ యమునా నదీ తటమునకు చేరెను. అక్కడ ఒక అందమైన యువతి, వృద్ధులై అచేతనముగా పడి ఉన్న ఇద్దరు వ్యక్తులకు సేవ చేస్తూ కనిపించింది. ఆ యువతి చుట్టూ వందలాదిమంది స్త్రీలు విసన కర్రలతో విసరుచు పరిచర్యలు చేయుట గమనించాడు. వెంటనే ఆమె ఎవరో తెలిసికోవాలన్న కుతూహలముతో ఆమెను సమీపించి వివరములు అడిగాడు. అందమైన ఆ యువతి తన పేరు భక్తి అని, వృద్ధులై అచేతనముగా ఉన్నది తన పుత్రులైన జ్ఞాన, వైరాగ్యములని చెబుతుంది. అందమైన యువతిగా ఉన్న భక్తి, వృద్ధులై మృత్యు ముఖమున ఉన్న తన పుత్రులు జ్ఞాన, వైరాగ్యములను తీసికొని యమునా నది ఒడ్డునకు వచ్చి అక్కడ కూడా వారి బాధకు విముక్తి లభించక ఏడుస్తూ ఉంటుంది.

అప్పుడు అక్కడ నారదునికి వారు కనిపించారు. భక్తి తన బాధను దేవర్షియైన నారదునికి తెలియజేస్తుంది.ఆమె దుఃఖమును చూసి చలించిన నారదుడు భక్తి పుత్రులైన జ్ఞాన, వైరాగ్యములను తిరిగి ఆరోగ్యవంతులుగా చేస్తానని, ప్రతిఇంట భక్తి, జ్ఞాన, వైరాగ్యములను తిరిగి నిలుపుతానని ఆమెకు మాట ఇచ్చాడు. భక్తి సంతోషించి తను నారదుని హృదయములో సదా నివసిస్తానని, అయితే తన కుమారులను తిరిగి తేజోవంతులను చేయమని ప్రార్థిస్తుంది.

ఆయన జ్ఞాన, వైరాగ్యములకు ఉపనిషత్తులను వినిపిస్తాడు. గీతను చెబుతాడు. వేదాలు చెబుతాడు. వాటిలో కొంచెము చలనము కలిగినను, తిరిగి నీరసముచే అచేతనములగుచున్నవి.

అప్పుడు నారదుడు ఏమి చేయాలి అని ఆలోచిస్తున్నప్పుడు అశరీరవాణి 'నారదా! నీవు ఒక సత్కర్మను ఆచరింపుము, దానిని సత్పురుషులైన మహానుభావులు నీకు చెప్పెదరు, దానితో జ్ఞాన, వైరాగ్యముల నిదుర వదిలి, వారి వృద్ధాప్యము తొలగునని పలికింది.

నారదుడు వెంటనే జ్ఞాన, వైరాగ్యములని వదిలి తీర్థాటనము చేస్తుంటాడు. మార్గమధ్యమున సనకసనందులు కనిపించి 'నారదా! నీవు హరిద్వార్ వద్ద ఆనందతీర్థము అనే స్థలములో భాగవతమును వింటే జ్ఞాన, వైరాగ్యములు తిరిగి పుష్టి చెందుతాయి' అని చెబుతారు. నారదుడు అక్కడకు వెళ్ళి భాగవతమును వింటాడు. ఫలితములు పొందుతాడు.

పై మూడు సంఘటనల ద్వారా మనకు తెలిసినది ఏమంటే భాగవతం మనకు మూడు రకాలుగా ఉపయోగపడుతుందని. అంటే భాగవతమును మీరు మూడు స్థాయిలలో వినవచ్చు. ఇంద్రియాలకు బానిసలై, వాటినుండి బయటపడాలన్నా; లేదు నేను ఇంద్రియాలనుండి విముక్తిని పొందాను, నాకు భౌతిక సుఖాపేక్ష ఏమిలేదు, నేను అన్నీ వదిలేసుకున్నాను, నాకు అమరత్వం రావాలన్నా కూడా భాగవతము వినాల్సిందే. దేవర్షి అయిఉండి కూడా భక్తి, జ్ఞాన, వైరాగ్యములను ప్రజలలో జాగృతము చేయాలన్నా కూడా భాగవతము వినాల్సిందే. అంతటి ప్రాశస్త్యమును కలిగి ఉన్న భాగవతమును ఈనాడు మనము పూర్తిగా మర్చిపోయాము.

శంకరాచార్యులు ఒక మాట చెబుతాడు. అదేమిటంటే **ఆయుః కర్మచ విత్తంచ విద్యా నిధన మేవ చ** (ఆయువు, కర్మ, ధనం, విద్య, మరణం). ఈ ఐదు తల్లి గర్భములో ఉన్నప్పుడే నిర్ణయించ బడతాయి. ఇది భారతీయ ఆధ్యాత్మికత యొక్క పరాకాష్ఠ. ఇది మీ బుర్రలో ఉండాలి. ఉదాహరణకు మీరు చేసే సత్సంగాలన్నీ కూడా తల్లి గర్భములో ఉన్నప్పుడే నిర్ణయించబడ్డాయి. సత్సంగములో చెప్పినవి విన్నాక మీరు వాటిలోని మంచిని ఆచరిస్తారా? లేదా? అన్నది తల్లి గర్భములో నిర్ణయింపబడలేదు. మహాభారత యుద్ధములో పాలుపంచుకోవాలనేది అర్జునుడికి తల్లి గర్భములో ఉండగానే నిర్ణయించబడింది. అయితే యుద్ధము చేస్తాడా? చెయ్యడా? అన్నది మాత్రము నిర్ణయించబడలేదు. మీకు స్వాతంత్ర్యము ఉన్నది. అయితే చేస్తారా? చెయ్యరా? అన్న స్వేచ్ఛ మాత్రమే మీకున్నది తప్ప అంతకుమించి యింకేమీ లేదు.

(సశేషం)

*(డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ మాష్టారి ఉపన్యాసముల నుండి)*
*- లక్ష్మీరాజగోపాల్*

**వెన్నుతట్టి లభించే ప్రోత్సాహం అందరికి అవసరమే**

# మానవ మస్తిష్కం - నేటి కంప్యూటర్

దేవుడు మెదడును సృష్టించాడు, మెదడు కంప్యూటర్‌ను సృష్టించింది. కాని ఎన్నో క్షేత్రాలలో మానవుని మెదడుకంటే కూడా కంప్యూటరే సమర్ధవంతంగా పని చేస్తుంది. అందుకే నేటి యుగం కంప్యూటర్ యుగమైపోయింది. నిజానికి మెదడు, కంప్యూటర్ ఇవి రెండూ ఎలెక్ట్రానిక్ యంత్రాలే, వీటి మధ్య చాలా సామ్యం కనబడుతుంది. మెదడు సజీవమైనది, చైతన్యవంతమైనది. కంప్యూటర్ ఒక యంత్రం మాత్రమే. అందులో మనం ఫీడ్ చేసిన సమాచారం మాత్రమే మనకు అందుబాటులో ఉంటుంది. కాని మానవ మెదడు యొక్క గతివిధులు (Activities) అనంతమైనవి, ఎన్నో ఆయామములు కలిగి ఉన్నవి.



హిలెరీ ప్యూటెనమ్ అనే గొప్ప వైజ్ఞానికుడు ప్రతిపాదించిన అయిడెంటిటీ థియరీ ప్రకారం మెదడు ఒక క్రియాత్మక యంత్రం, అది శరీరమనే పెద్ద యంత్రాన్ని నియంత్రించి నడిపిస్తుంది. శరీరం యొక్క క్రియాకలాపాలన్నీ జీవవిద్యుత్ అయస్కాంత క్షేత్రంలో కొనసాగుతాయని పరిశోధనల్లో తేలింది. కంప్యూటర్ ఒక ఎలక్ట్రానిక్ పరికరం. ఇది డిజిటల్ సమాచారాన్ని స్వీకరిస్తుంది. అది ఏం చేయాలి అనేది ముందే నిర్ధారించబడి ఉంటుంది. దీన్నే ఎలక్ట్రానిక్ డేటా ప్రోసెసింగ్ అని కూడా అంటారు. ఇక్కడ నాలుగు రకాల పనులు జరుగుతాయి. ఇన్‌పుట్, అవుట్‌పుట్, సెంట్రల్ ప్రాసిసింగ్ యూనిట్, స్టోరేజి ఉపకరణము. సెంట్రల్ ప్రోసెసింగ్ యూనిట్‌ని కంప్యూటర్ యొక్క హృదయం, మెదడు అనవచ్చు. ఇదే కంప్యూటర్‌లోని ముఖ్యభాగం. ఈ క్షేత్రంలో ఇన్‌పుట్ చేయడం ద్వారా డేటాని సంగ్రహిస్తారు. ఇక్కడ నుంచి లభించిన సూచనల ప్రకారం అవసరాన్ని బట్టి అవుట్‌పుట్ మారుతుంది. సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్‌లో అరిథ్‌మాటిక్ మరియు లాజికల్ యూనిట్, కంట్రోల్ యూనిట్, మెమరీ ఉంటాయి. ఇక్కడ చాలా రకాల రిజిస్టర్లు కూడా ఉంటాయి. అవి వాటికి అప్పచెప్పిన పనులు చేస్తాయి.

ప్రాసెసింగ్ యూనిట్ సమాచారం ఇచ్చి పుచ్చుకునే పని బస్ (Bus) ద్వారా జరుగుతుంది. ఈ బస్ అనేది తీగల సముదాయం, దీని ద్వారా బిట్స్ ప్రయాణిస్తాయి. కంప్యూటర్‌లో రెండు రకాల స్టోరేజులుంటాయి, ఒకటి క్రియాత్మకమైనది, ఒకటి సహాయకారి. క్రియాత్మక స్టోరేజ్ సెంట్రల్ ప్రోసెసింగ్ యూనిట్ లోపలుంటుంది. ఇదే కంప్యూటర్ యొక్క ప్రాథమిక మెమరి. ప్రోగ్రామ్‌ని నిర్దేశించేది ఇదే అయినా దీని కార్యసామర్ధ్యం పరిమితమైనది. సహాయక స్టోరేజ్ కంప్యూటర్ బయటి పరికరాల్లో ఉన్నా వాటి సామర్ధ్యం అనంతం. శబ్దాలని, వాక్యాలని కంప్యూటర్ అర్థం చేసుకోదు. ఇది కనీసం సున్నా నుండి పది వరకు లెక్క కూడా పెట్టలేదు. '0', '1' అనే అంకెలని మాత్రమే గుర్తిస్తుంది. ఒకసారికి ఒకే అంకెను గుర్తిస్తుంది, అంటే '0' కాని '1' కాని ఏదో ఒకటే సంచాలిత మౌతుంది. ఈ '0', '1' లను కంప్యూటర్ భాషలో బిట్, బైనరి డిజిట్ అంటారు. నాలుగు బిట్స్ కలిసి ఒక నిబిల్ అవుతుంది, ఎనిమిది కలిసి ఒక బైట్ అవుతుంది. కంప్యూటర్‌లో ఎన్నో ట్రాన్సిస్టర్స్ ఉంటాయి. 6 మిల్లీమీటర్ల చిప్‌లో లక్షల సంఖ్యల్లో ట్రాన్సిస్టర్లు ఫిట్ చేయబడి ఉంటాయి. ఇంత చిన్న చిప్‌లో అనేక ఎన్సైక్లోపీడియాల సమాచారాన్ని సంక్షిప్తం చేయవచ్చు.

కంప్యూటర్‌కి ఇన్‌పుట్ (input), అవుట్‌పుట్ (output) వ్యవస్థ ఉన్నట్టే మెదడుతో జోడించబడిన పంచేంద్రియాలు ఇన్‌పుట్ స్వీకరించి స్పందన రూపంలో అవుట్‌పుట్‌ను ఇస్తాయి. మెదడే ఒక సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్. నరాలు, న్యూరాన్లు మెదడు యొక్క ట్రాన్సిస్టర్లు. ఈ న్యూరాన్లు సక్రియంగా ఉన్నప్పుడే సమాచారం అత్యంత వేగంగా ప్రయాణిస్తుంది. కంప్యూటర్లో వైర్లు, ట్రాన్సిస్టర్ల సంఖ్య నిర్ధారించబడి ఉంటుంది, కానీ మెదడులో న్యూరాన్లను లెక్కపెట్టటం తేలిక కాదు.

మెదడులోని న్యూరాన్ల అంతర్ సంబంధాలు అవసరాన్ని బట్టి మారుతూ ఉంటాయి. న్యూరాన్ల చివర్లలో ఉండే డెండ్రైట్స్ (dendrites) అవసరాన్ని బట్టి పెరుగుతూ తరుగుతూ ఉంటాయి.

**మనిషి అసలైన జీవితం నలభై సంవత్సరాల తరువాత ప్రారంభమవుతుంది**

కాని ఈ సౌకర్యం కంప్యూటర్లో ఉండదు. మరో విధంగా చెప్పాలంటే మెదడు అవసరాన్ని బట్టి పరివర్తన చెందే అనంతమైన సామర్థ్యం కలిగిన కంప్యూటర్.

మెదడులోని కార్టెక్స్‌లో 10 అరబ్బుల (1 అరబ్బు = 100 కోట్లు) న్యూరాన్లు ఉంటాయి. వాటి వెనక భాగాలను కూడా కలుపుకుంటే 100 అరబ్బులు దాటిపోతుంది. 1993లో తయారైన కంప్యూటర్లో $10^9$ ట్రాన్సిస్టర్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సంఖ్య ఇంకెంత పెరిగిందో! సూపర్ కంప్యూటర్లో ఇంకా ఎక్కువ ట్రాన్సిస్టర్లున్నా న్యూరాన్లు స్వీకరించ గలిగినన్ని ఇన్‌పుట్లు (inputs), ప్రదర్శించగలిగినన్ని అవుట్‌పుట్లు (outputs) ఇవి ఇవ్వలేవు. సెరిబెలమ్‌లోని పరకింజి (purkinji neurons of cerebellem) కోశికలలోని న్యూరాన్స్‌కు 80,000 సినాప్సిస్ (synapsis)తో సంబంధములు ఉంటాయి. ఒక న్యూరాన్ (neuron) మరో వంద న్యూరాన్లతో ఒకటి నుండి 10 వేల సినాప్సిస్‌లు స్థాపించగలదు. వీటిని లెక్కపెడితే మెదడులో వీటి సంఖ్య ఖరబ్బులు (ఒక ఖరబ్బు = పదివేల కోట్లు) దాటిపోతుంది.

మెదడులో $10^{15}$ సినాప్సిస్‌లు ఉంటాయి. కొన్ని స్థితులలో ఇవి $2\times10^{15}$ అవుతాయి. ఎంత గొప్ప సూపర్ కంప్యూటర్ సంరచనకన్నా ఈ సంఖ్య చాలా ఎక్కువ. మెదడులోని న్యూరాన్లు అన్ని ఒకదానితో ఒకటి సమానంగా సంబంధం కలిగి ఉంటాయి, కాని కంప్యూటర్లోని ట్రాన్సిస్టర్లు వాటి గ్రేడ్లను బట్టి సంబంధం కలిగి ఉంటాయి. సమానాంతర విన్యాసం చాలా లాభదాయకమని విశ్లేషకులు అభిప్రాయపడతారు. ఈ విధమైన సంరచన కంప్యూటర్లలో ఇప్పటి వరకు సాధ్యపడలేదు. సాధ్యపడినా సఫలం కాలేదు. ఒక సర్క్యూట్ పాడైపోతే అది పని చేయడం ఆగిపోతుంది. కాని మెదడులో అలా కాదు. ప్రతిరోజు మెదడులో కనీసం ఒక లక్ష న్యూరాన్లు సమసిపోతాయి. అయినప్పటికి మనిషి వృద్ధాప్యం వరకు మానసికంగా పని చేస్తూనే ఉంటాడు. కార్టెక్స్‌లోని చాలా భాగాల్లో అనేక కార్యాలు చేయగల ఎమర్జెన్సీ వ్యవస్థ కూడా ఉంది.

నేటి కాలంలో కార్య వ్యవస్థకు అత్యవసర పరికరం కంప్యూటర్. ఇది లేనిదే ఏ పని జరగదనిపిస్తుంది. కానీ ఇది మానవ బుద్ధిని అధిగమించగలదా? ఇసుక, ఇనుము లేదా కాపర్‌తో తయారైన చిప్స్‌తో నిండి ఉన్న కంప్యూటర్, మానవ సూక్ష్మ ఆలోచనలకు, సున్నిత భావాలకు, కల్పనలకు సాటిగా నిలవగలదా? కొలంబియా యూనివర్సిటీలోని గొడార్డ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు రావర్ట్ జైస్ట్రో మరియు మీట్ (MEET) కి చెందిన కంప్యూటర్ వైజ్ఞానికుడు మార్విన్ మిన్‌స్కీ ప్రకారం కంప్యూటర్ క్రాంతి ఒకనాడు మానవ మేధస్సును అధిగమించ గలదని అభిప్రాయపడుతున్నారు. మీట్‌కు చెందిన మరో ప్రొఫెసర్ ఎడ్వర్డ్ ఫ్రెడికిన్ మాత్రం క్రాంతి వస్తుంది కాని ఇది బుద్ధికి, ఆలోచనకి లోబడి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

మానవ బుద్ధి నిర్మించిన వస్తువు బుద్ధిని, ఆలోచనని ఎలా అధిగమించగలదు? భౌతిక శాస్త్ర వైజ్ఞానికుడు హైజ్ పైన ప్రకారం కంప్యూటరును మానవ మెదడుతో పోల్చడం అసంభవం. అది మనిషి చేతిలో తయారైన ఒక బొమ్మ. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటికి చెందిన ప్రఖ్యాత గణితవేత్త రోజర్ పెన్రోజ్ రచించిన 'ది ఎంపైర్ ఆఫ్ న్యూ మైండ్'లో మానవ మెదడు విశ్వ చైతన్యంతో సంబంధం కలిగి ఉంటుందని స్పష్టంగా రాసారు. ఏ భౌతిక వస్తువును దీనితో పోల్చలేము. పెన్సిల్వేనియ విశ్వవిద్యాలయ మనో వైజ్ఞానికుడు రోచెల్ జెల్మేన్ 'కోటెడ్ బై హంట్' అనే పుస్తకంలో వికాసానికి అప్రతిమ ప్రమాణం మానవ మెదడని, అది ఈశ్వరుని అద్భుతమైన, ఆశ్చర్యకరమైన సృష్టి అని పేర్కొన్నారు.

రోచెల్ జెల్మేన్ ప్రకారం కంప్యూటర్ ద్వారా ఈ ప్రపంచంలో చాలా పెద్ద పనులు చేయవచ్చు. భౌతిక జీవనానికి ఇది చాలా అవసరం, కానీ మానవ మస్తిష్కంలో నివసించే చైతన్యం దీని కన్నా లెక్కలేనన్ని రెట్లు గొప్పది. తన ప్రత్యేకమైన శైలిలో ఈ చైతన్యం మస్తిష్కంలో తన పని కొనసాగిస్తూ పదార్ధ జగత్తుగుండా ఉచ్చస్తరీయ చైతన్యంలో ప్రవేశించగలదు, మానవజీవితంలో ఈశ్వరుని విభూతులను అవతరింపజేయగలదు.

*– అఖండజ్యోతి, జులై 2000*
*అనువాదం: శ్రీమతి జయలక్ష్మి*



**శ్రీమతి భువన**

## అభినందనలు



**శ్రీమతి రేవతి**

*గాయత్రీ పరివార్ మహిళా కార్యకర్తలైన శ్రీమతి భువన (వి. లక్ష్మీ భవాని) నెల్లూరు జిల్లా మరియు శ్రీమతి రేవతి, కరేడు గ్రామం, ప్రకాశం జిల్లా ఇరువురు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుచూ రెండు జిల్లాలలో 1000 పాఠశాలలను యుగశక్తి గాయత్రి మాసపత్రికకు 2013వ సంవత్సరంనకు చందాదారులుగా చేర్పించారు. వీరిని స్ఫూర్తిగాగొని రాష్ట్రంలోని గాయత్రీ పరివార్ సభ్యులు మరియు ఇతరులు వారి వారి ప్రాంతాలలో పై రీతిలో సంబంధిత పాఠశాలలను వార్షిక చందాదారులుగా చేర్పించవలసిందిగా కోరటమైనది. పై ఆదర్శ ఉపాధ్యాయినిలను గాయత్రీ చేతనాకేంద్రం మనస్ఫూర్తిగా అభినందించుచున్నది.*

**పనుల నుంచి రిటైర్ అవవచ్చు కాని జీవితం నుండి రిటైరవలేం**

పూజ్య గురుదేవుల అమృతవాణి

# దేవతల రహస్యం-2

**గత సంచిక తరువాయి...**

## సంతులానికి చంద్రుడు - పవిత్రతకు గంగ

మిత్రులారా! అయితే ఏం చేయవలసి ఉన్నది? ఆపదల నుండి ఏ విధంగా రక్షించుకోగలగాలి? రక్షణకు ఒకే విధానమున్నది, అది మన బుద్ధిని మనం సరిసమానంగా (సంతులనలో) ఉంచుకోగలుగుట! బుద్ధిని సంతులంగా ఉంచుకో గలిగితే, మనం అన్ని మంచి రోజులను ప్రశాంతంగా గడపవచ్చు. ఇక చెడు రోజులలో కూడా ఆనందంగా నవ్వుతూ గడపవచ్చు. ఇది ఎలా గడపాలి? శంకరుని శిరస్సు మీద చంద్రుని యొక్క ఉద్దేశ్యము, ప్రశిక్షణ కూడా ఇదే! శివుని మస్తిష్కం మీద సంతులనం కొరకు చంద్రరేఖను ఉంచుట జరిగింది. దానిలోని మర్మము ఏమిటంటే, మీ మస్తిష్కాన్ని కూడా శివునివలె స్థిరంగా సంతులంగా ఉంచుకోవలసి ఉంటుంది. దానిలో జ్ఞానగంగ ప్రవహించ గలగాలి! ఎప్పుడు భావనలు వచ్చినా అవి ఉన్నతమైన భావాలుగా రాగలగాలి! ఉన్నత భావాల స్పందనలు మీ మస్తిష్కంలో ఎప్పుడు వస్తాయో, అప్పుడు వాటి స్వరూపాలు కూడా మీ ఎదుట రాగలగాలి! ఇది ఎలా సంభవం? ఇది శివుని శిరస్సు మీద ఉన్న చంద్రవంక స్థితి, గంగ యొక్క ప్రేరణ మరియు శిక్షణ.



## మూడవ నేత్రం

మనకు రేపు ఏమవుతుందో తెలియనే తెలియదు! ముసలి తనంలో ఏమవుతుంది? మనకేమమైనా అవగాహన ఉన్నదా? మరణించాక ఏమవుతుంది? తెలియనే తెలియదు? ఇప్పుడేమవు తుంది? ఇది కూడా మనకు తెలియదు? ఇక భవిష్యత్ గురించి ఏం తెలుస్తుంది? ఏమీ తెలియదు! ఇవాళ-రేపు రకరకాల సుఖాల కొరకు ప్రజలు తమ భావి జీవితాన్ని ఏ విధమైన పాడు పనులతో నాశనం చేసుకొంటున్నారో, దీన్ని ఎవరైనా గమనించగలిగితే, మనిషికి తన మీద తనకే జాలివేస్తుంది. ఎంతగా తమ భావి జీవితాన్ని చెడగొట్టుకుంటున్నారని, తల దించుకునే పరిస్థితి రాగలదు.

మిత్రులారా! మనం ఈనాడు సుఖ-సంతోషాల కొరకు, ఈ నాటి ఆశలు తీర్చుకొనుట కొరకు, మనం మన భవిష్యత్‌ని, మన వృద్ధాప్యాన్ని ఎంతగా బలహీనం చేసుకొంటున్నాము? దీనికి ముందుకు పోవు దారి గురించి మనకు అవగాహన లేదు, మరణం కూడా గుర్తుండదు. పరలోకం కూడా కన్పించుట లేదు! భవిష్యత్ కన్పించుట లేదు, అసలు ఏదీ కన్పించుట లేదు! మీ అందరికి ఈనాటి విషయం మాత్రమే కన్పిస్తుంది! ఇదేమిటి? నాయనలారా, ఇది మూడవనేత్రం! ఇది ఎటువంటి టెలిస్కోప్ అంటే దీనితో మనము సుదూర తీరాల వరకు దర్శించుకోవటమే గాక, చాలా దూరంలో గల అన్ని వస్తువులు చూడగలము.

## ఇదే దివ్య దృష్టి

మూడవ నేత్రం అంటే ఏమిటి? దివ్య దృష్టి! ఇవి ఎలాంటి నేత్రాలంటే, లోపలి లోతులలోకి ప్రవేశించి వాస్తవికత ఏమిటో దర్శించగల శక్తివంతమైనవి. ఉదాహరణ కొరకు పైన మృదువుగా కన్పిస్తున్న ఈ శరీరం ఏమిటి? పాయిఖాన వంటి కుండపై మెరుస్తున్న కాగితం అంటించుట జరిగింది! ఆ కాగితాన్ని చించి చూస్తే లోపల ఏముంచబడింది? లేదు స్వామీ, ఆమె చాలా అందమైన స్త్రీ! గొప్ప సౌందర్యవతి! సుందర రూపమైతే కొంచెము ఆ కాగితాన్ని చించి చూడు! కాగితమంటే అర్థం చర్మమని! ఆ చర్మాన్ని తీసి అప్పుడు చూడు! దీనిలోపల ఏం ఉన్నది? నాయనా! మలమూత్రాలు, రక్తం, ఎముకలు, మాంసం తప్ప ఇందులో ఏమున్నాయి? ఇదే మూడవ నేత్రంతో లోపలికి చూస్తే కన్పించేది!

మిత్రులారా! ఒకవేళ మన మూడవనేత్రం తెరుచుకుంటే అప్పుడేమవుతుంది? అప్పుడు మనకు ఈనాటి విషయం కన్పించినా, లేక కన్పించకపోయినా, మనకు భవిష్యత్ కన్పిస్తుంది!

**"అయిందేదో అయింది" భవిష్య జీవితం ఆనందంగా గడపడం ఎలా అని ఆలోచించాలి**

ఇక అప్పుడు ఉజ్జ్వల భవిష్య నిర్మాణం కొరకు, మనం మన పనులను చక్కపెట్టుకోగలుగుతాము. నాయనా, అదే మూడవ నేత్రం, ఇక్కడ నుండే సమస్తం దర్శనం అవుతాయి. నాయనలారా, ఇక్కడ రెండు ముదులున్నాయి. ఒకదాని పేరు 'పిట్యూటరీ గ్లాండ్' రెండవదాని పేరు 'పీనియల్ గ్లాండ్' ఈ రెండు (గ్రంథులు) తమ చుట్టూ ఒక వలయం తయారుచేసుకొని ఉంటాయి. ఆ వలయాన్నే ఆజ్ఞాచక్రమంటారు. శంకర భగవానుని త్రినేత్రం కేవలం ఇంత మాత్రమే! మీరు శివాత్మను ప్రాప్తించు కోవాలనుకొంటే కనీసం శివభక్తునిగా అవ్వాలనే కోరిక ఉంటే, మీరు మీ త్రినేత్రం తెరుచుకునేలా సాధన చేయాలి.

## స్మశానం - సర్పమాల

ఆయనలో ఎన్నో విషయాలున్నాయి. శంరులు స్మశాసనంలో నివాసముంటారు! స్మశాన భస్మం శరీరమంతా పూసుకొంటారు. కంఠంలో సర్పమును మాలగా ధరిస్తారు. వీరికి అన్నిటికంటే ప్రీతి పాత్రమైన నివాసం స్మశానం. దీని అర్థం ఏమిటి? దీనర్థం మరణం, దాన్నే మీరు మరచిపోయారు! మీరు అన్నింటిని గుర్తుంచుకొన్నారు, కాని ఒక్కటి మాత్రం మరచిపోయారు! దేన్ని మరిచారు? మరణం గురించి మీరు మరచిపోయారు! ఇది ఎంత మరపు అంటే, ఇంక దీనికంటే మరే పెద్ద మరపు ఉండనే ఉండదు! మీరు జీవనాన్ని గుర్తించారు! కాని మరణాన్ని మరచిపోయారు. మనందరి ప్రగతి రథం జీవనం – మరణమనే రెండు చక్రాలతో సాగిపోతూ ఉంటుంది. మీరు దీనిని తప్పక గుర్తుంచుకోండి మృత్యువు మరింత మంచిది. మీరు మరణాన్ని స్వాగతించక తప్పదు, అందువల్ల చావు కొరకు తయారుగా ఉండాలి.

## మృత్యువు కొరకు సిద్ధపడండి

మిత్రులారా! మీరు గనక మృత్యువు కొరకు తయారుగా ఉండకపోతే జీవనం కొరకు చేస్తున్న మీ ప్రయత్నాలన్నీ 'అపూర్ణమే అవగలవు. అసంపూర్తిగా, సమగ్రంగా ఉండవు. సంతులనంగా ఉండవు. మీరు ప్రతిసారీ మరచిపోతూనే ఉంటారు. మీ మతి మరపును అదుపు చేసుకోండి. మృత్యువుని ఎప్పుడు గుర్తుంచుకోండి! "ఓం తతోస్మర్.... శరీరమ్" ఓ... మానవులారా! కాలిపోయే ఈ శరీరాన్ని గుర్తించండి! చితిని జ్ఞాపకములో ఉంచుకోండి. నీ జన్మదినం అయ్యింది, సంతోషం! ఇక ఇప్పుడు మరణించే రోజు కొరకు తయారవ్వండి! లేదు! గురూజీ! జన్మదినపు ఆనందాలను ఆస్వాదిస్తాను! సరే మంచిది జన్మదినపు సంతోషాలు జరుపుకో, తరువాత మరణం నాటి సత్కారం కూడా జరుపుకొనుటకు తయారుగా ఉండు! మహరాజ్‌జీ, నేను మరణపు రోజు కొరకు తయారుకాలేను! అటువంటప్పుడు నీవు శివ ఉపాసకునిగా, ఎట్లా అవగలవు? మరణానికి ఆయన దేవత గదా! మీరు ఏమంటారంటే మేము చావును గుర్తుంచుకోమని! మీకు మరణం గుర్తింపు చేయుటకు తెలుసుకోగోరితే సికిందర్ గురించి తెలుసుకోవలసి ఉన్నది.

## సికిందర్ నుండి నేర్చుకో

మిత్రులారా! మరణించుటకు ముందు ఆయన తన జీవితంలో పోగుచేసిన సంపదను అంతటినీ తెప్పించుకుని తన చుట్టూ ఉన్నవారితో ఆ సంపదనంతటిని తనతోపాటు తీసుకుపోదలచు కున్నట్లు తెలిపారు. ఈ విధంగా ఆయన పలకటం విన్న ప్రజలు వారితో "రాజా! మీరు ఈ సంపదనంతటిని ఏ విధముగా తీసుకు పోగలరు? అవి అన్నీ ఇక్కడే వదిలి వెళ్ళవలసి ఉంటుంది" అని అన్నారు. దానికి సికిందర్ "ఇక్కడే వదలవలసి ఉందా? మేము జీవితమంతా కష్టపడి ఎన్నో కోట్ల సంపదను సంపాదించాము. వాటన్నిటిని ఇక్కడే వదలాలా?" అని అన్నాడు. సికిందర్ దుఃఖానికి అంతులేకుండా పోయి కుమిలి కుమిలి ఏడ్చాడు. ప్రజలు అడిగారు, ఎందుకు దుఃఖిస్తున్నారని ఆయన ఇలా చెప్పాడు "ఈ విషయం ముందే నాకు తెలిసి ఉంటే, మేము మా జీవన గమనాన్ని మరో మార్గంలో మలుచుకోగలిగి ఉండే వాడిని. మేము ఈ విధమైన నీచ బ్రతుకు, లోభిగా జీవించిన జీవితం జీవించే వాడినే కాదు! మేము భగవాన్ బుద్ధుని వంటి మంచి జీవితం గడిపి ఉండే వారం! ఇంకా సుంకరామ్ లాంటి జీవితం గడిపి ఉండే వారం. ఏసుక్రీస్తు వంటి జీవితం గడపగలిగే వారం. మానవుడు సంపాదన మొత్తం తనదేనని, దానిని ఎవ్వరూ లాక్కొనిపోలేరని అనుకున్నాం. కాని ఇప్పుడు మాకు తెలిసింది. ఈ సంపద మాది కాదని, దాన్నిక్కడే వదిలి పోవలసి ఉంటుందని ఇది మాకు ముందే తెలిస్తే ఎంత బాగుండేది. అప్పుడు ఇంకొక రకంగా జీవించేవాడిని".

## ప్రతిక్షణం మృత్యువు నుండి నేర్చుకో

మిత్రులారా! పరీక్షిత్ మహరాజుకు తన మరణం గురించి తెలిసింది. ఏడు రోజుల్లో వారు మృత్యువు కొరకు అత్యంత గొప్ప ఏర్పాట్లు చేసుకొన్నాడు. మీకైతే మరణం గుర్తుకు రావటం లేదు. పరీక్షిత్ లాగా లేక సికిందర్ వంటి విధంగా మీకు చావు జ్ఞప్తికి రావటం లేదు! మరణం గురించి మీకు స్మరణం లేకపోతే,

ప్రతి మనిషి డైరీ వ్రాసుకోవాలి

జీవితంలో ఎన్నడు మంచి పనిచేయలేరు, జీవితంలో మంచి ప్రణాళిక, సఫలం చేయగలగాలంటే మీకు మృత్యువు కన్పించి తీరాలి, మీకు మీ చితి కాలుతున్నట్లు కన్పించగలగాలి. ఇంకా సంచిలో మీ ఎముకలను వేసుకొని, హరిద్వార్‌లోని బ్రహ్మఘాట్‌లో గంగానదిలో కలుపుతున్నట్లు స్మరించగలగాలి. మీ ఈ సుందర దేహం రోజంతా రకరకాల రంగు-రంగుల పౌడర్లతో, క్రీములతో పులుముతూ ఉన్నప్పుడు ఆ శరీరం గుప్పెడు బూడిదగా మారగలదని గుర్తుకురావాలి. భవిష్యత్‌ని గుర్తించలేకపోతే, మృత్యువుని కూడా గుర్తించుకోలేరు! మృత్యువు కొరకు తయారవలేరా? లేదు గురూజీ! కూతురి కొరకు చేయవలసినది ఉన్నది, కొడుకుల కొరకు చేయవలసినది ఉన్నది, కాని ఈ మృత్యువు కొరకు మేమెందుకు తయారు కావాలి? లేదు నాయనలారా! మరణం కొరకు అన్ని విధాలా తయారుకావలసి ఉన్నది! అన్ని ప్రయత్నాలు చేయవలసి ఉంటుంది!

మిత్రులారా! మనకు ఈ శిక్షణాలన్నీ భగవాన్ శంకరుని పూజించుటలో దొరుకుతాయి! మీ ముఖాన్ని అద్దంలో చూస్తే అర్థమైపోతుంది, ఈ ముఖం కూడా ఎప్పటికైనా భస్మం కావల్సిందేనని ఇప్పుడైతే ఇది చాలా అందమైన గొప్ప సుందరమైన శరీరంగా ఉన్నప్పటికి, రేపు గాని మరుసటి రోజుగాని ఇది భస్మము కాక తప్పదు. మీరు మీ జీవితాలను బూడిదగా భస్మంగా మారినట్లు గమనించండి. ఒకవేళ మీరు ఆ బూడిదను, ఆ భస్మాన్ని చూడలేకపోతే, మీరు ఏ ఉన్నతిని చేరుకోలేరు, లేక ఏ మంచి పనిని సాధించలేరు. ఇప్పటివరకు మీరు ఎంత అసహ్యకరమైన, నీచమైన జీవితం జీవించారో ఇంకా ఇంతకంటే పాడు జీవితం, జీవించగలరు, మీ మనసులో మృత్యువు విషయం రానట్లైతే, భస్మ విషయం గురించి గాని, స్మశానం గురించిగాని స్మరణ రానేరాదు! అప్పుడు తెలుసుకోండి శంకర భగవానుని కొరకు మీ ఉపాసన గాని, మీ భక్తిగాని, మీ పూజగాని ఎందుకు పనికి రావని.

## అభిషేకాలెందుకు?

మిత్రులారా! శ్రావణ మాసమంతా వర్షం కురుస్తూ ఉంటుంది. శంకర భగవానుల మీద మనం జలాన్ని పోస్తూనే ఉంటాము. శంకరుల వారికి పడిశం పట్టుకుంటుంది! దగ్గుతూ ఉంటారు! అప్పుడు శంకర భగవానులు అంటారు గదా! నాయనా... కాస్త మందు-మాకులు ఏమైనా ఏర్పాటు చెయ్యి! సరే మహారాజ్ జీ...! మీ కొరకు మందు-మాకు ఏర్పాటు చేయాల్సిందే కాని ఏ మందు చేయాలి? అర్థం కావటం లేదు! ఇలా చెయ్యి... ఏ డాక్టరు వద్దకైనా వెళ్ళి 'కోడోషామరిన్' తెచ్చి ఇవ్వు! వద్దు మహారాజ్ జీ! అది పరదేశపు మందు, మీరు దాన్ని తీసుకోకూడదు. మీరు మన దేశంలో జిల్లేడు పువ్వులు తినండి, ఉమ్మెత్తకాయలు తినండి! అవి విశుద్ధమైన హిందుస్థాని మందులు, ఆయుర్వేద మందులు! ఇవి ఋషులు వాడే మందులు! తమరు వీటిని తినండి, పుచ్చుకొంటే బాగైపోతారు! మంచిది నాయనా, నీవు వీటినే తీసుకొనిరా! భక్తుడుగారు శంకర భగవానుల కొరకు జిల్లేడు పూలు, ఉమ్మెత్త పళ్ళు తీసుకొచ్చి తినిపించాడు! ఇప్పుడు శంకర భగవానుకి తల తిరుగుడు మొదలయ్యింది! అరే-భాయి! కొంచెమేదన్నా తినటానికి త్రాగడానికి ఏర్పాట్లున్నాయా? లేవా? ఒక నెలంతా నన్ను జలంతో స్నానం చేయించావు, కాని తినేటందుకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు! సరే మహరాజ్ జీ, తింటానికి కూడా ఏర్పాటు చేయాలా? ఎలాంటి ఏర్పాట్లు చేయాలి? ఏదైన 'డబల్ రొట్టి' బిస్‌కెట్ తీసుకొనిరా, అలాగే 'బోర్నవిటా' 'హార్లిక్స్' ఇంకా కొంచెం పాలు తీసుకొనిరా! మహరాజ్ జీ, మీరు నాతో హాస్యం చేస్తున్నారు. తమరు వీటిని తినకూడదు. అయితే ఏం తినను? స్వామీజీ! నేను వెళ్ళి మీ కోసం ఎటువంటి ఆహారం తెస్తానంటే, అది మీకే కాదు, మీ ఎద్దుకి కూడా పని జరిగిపోతుంది! దీనితో మీ ఇద్దరి కడుపులు నిండిపోగలవు!

ఏం తెస్తావు? మారేడాకులు తెస్తాను! అలాగా! నీవు మారెడు ఆకులు తెస్తావా? పూరీ, కచోరీ, లడ్డూ, రొట్టె, పప్పు, అన్నము మొదలైనవేవీలేవా? లేదు మహారాజ్‌జీ! మీరు చెప్పినవన్నీ హోటల్‌లో తయారౌతాయి! మీకు తెలియందేముంది స్వామీ. ఈ రోజుల్లో హోటల్స్‌లో ఎట్లా తయారు చేసేది! ఆ పదార్థాలకు ఎలాంటి భరోసా లేదు! మీరు ప్రకృతి పదార్థాలనే స్వీకరించండి! మారేడు ఆకులు. ఆ...ఆకులు మీరు తినవచ్చు, మీ వృషభం కూడా తినవచ్చు. ఔషధం కొరకు జిల్లేడు పువ్వులు, ఉమ్మెత్త ఫలాలు భుజించండి! తరువాత ఏమయ్యింది? శంకర భగవానులు జిల్లేడు పూలను, ఉమ్మెత్త ఫలాలను తిన్నాడు! దాంతో గొంతులో గాయాలయ్యాయి, ఇంకా వారికి బాగా నిషా ఎక్కి తల తిరుగుట మొదలైంది!

## భక్తిని అపహాస్యం చేయకండి

భక్తిని అపహాస్యం చేయకండి! భక్తితో ఆటలాడకండి! భగవాన్‌తో వేళాకోళము చేయుట మంచిది కాదు, ఈ మూర్తిని పరిహాసం చేయుట కొరకు నిర్మించబడలేదు! మీరు చేసే భక్తి పరిహాసం క్రిందకు వచ్చే భక్తి! పెద్ద... వచ్చారు, భక్తి చేసేవారు, భక్తి ఎట్లా చేయాలి? భక్తి చేయటమనేది, ఒకే విధానంగా ఉంది, అదేమనగా మనం భగవంతునితో కలసి వారి వెనుకే నడవటానికి

**అసంతృప్తి కలిగించే విషయాలను నెమ్మది నెమ్మదిగా దూరం చేసుకోవాలి**

ప్రయత్నించాలి. ఇంకా భగవంతునితో అనుసరించుటకు ప్రయత్నించండి! మీ ఇష్టానికి అనుగుణ్యంగా భగవానుడు నడచుట కాదు, భగవంతుని ఆజ్ఞ ప్రకారం మీరు నడుచుటకు ప్రయత్నించండి! నాయనలారా! భగవంతుడు మీ ఇష్టం మీద నడవడు! భగవంతుడు మా మనోభిష్టాలను తీర్చవలసి ఉంటుంది. లేదు స్వామీ! భగవానుడు మా శరణులోకి రావాల్సి ఉంటుంది! లేదు నాయనా! భగవంతుడు మీ శరణులోకి కాదు, మీరే భగవంతుని శరణులోకి పోవలసి ఉంటుంది.

## భగవానుడు చెప్పింది విని ఆచరించండి

"భగవంతుని సంకేతాలను, భగవంతుని రహస్య ప్రేరణను, భగవానుని ఆదేశాలను, మీరు పాటించవలసి ఉంటుంది, మీరు ఆ దారి వెంట నడవవలసి ఉంది! లేదు గురువుగారు! మేము చెప్పేది భగవంతుడే ఆమోదించాలి! ఇంకా మేము హనుమాన్‌జీకి రూపాయి పావలా లడ్డూ కూడా తినిపించాము. ఎవరికి? హనుమాన్‌జీకి! అలాగా... మీరు మాకు లడ్డూ ఇందుకొరకా తినిపించింది? అవును స్వామీ! ఇందుకొరకే మీకు లడ్డూ తినిపించింది. మీరు మా ఆజ్ఞను పాలిస్తారని! మా కోరికలను తీరుస్తారని నోరు మూసుకోండి. నీ మనోకామనను పూర్తి చేయాలా?

మిత్రులారా! ఈ వాస్తవికతను అర్థం చేసుకొని ఏం చేయాలో ఆలోచించండి. ఒకవేళ ఈ వాస్తవాలను అర్థం చేసుకోలేకపోతే మీరంతా ఘోరమైన అజ్ఞానులు! ఇటువంటి అజ్ఞానం అన్ని చోట్ల విస్తరించి పోయింది.

## చివరకు గాయత్రి అంటే ఏమిటో అర్థం చేసుకోండి

మిత్రులారా! మీకు మేము గాయత్రీ ఉపాసన మహత్యాన్ని చెప్తున్నాము! ఇంకా ఏం చెప్పదలచుకొన్నానంటే గాయత్రీ ఉపాసన మీరంతా చేయవలసి ఉందని! గాయత్రీ అంటే ఎలా ఉంటుంది, అందుకు ఏ విధమైన భక్తిని చేయవలసి ఉంటుంది? నాయనలారా! మీరు ఇక్కడ నుండి బయలు దేరండి! దీని గురించి మేము మీకందరికీ ముందుగానే చెప్పాము. గాయత్రీ పూజ చేయమని, గాయత్రీ జపం చేయమని, గాయత్రీ అనుష్ఠానం చేయమని, కానీ అన్నిటికన్నా ముందు ప్రశ్న ఏమనగా, "గాయత్రి అంటే ఏమిటి" మీరు భజన చేసినా, ఏ పూజ చేసినా, ఏ అనుష్ఠానం చేసినా, ఏ జపం చేసినా, ఏ ధ్యానం చేసినా, మాకు మిఠాయి తినిపించినా, మీరు లడ్డూలను పంచినా, ఇంకా మీకు మనసులో ఏవేవి వస్తాయో వాటిని చేసినా కానీ మొదటగా తెలుసుకోవల్సింది అసలు గాయత్రి అంటే ఏమిటని?"

## ఇదొక శక్తి వంటిది, ఒక సంవేదన వంటిది

మిత్రులారా! గాయత్రి అనగా ఏమిటి? ఒక భావ సంవేదన. ఈ లోకంలో రెండు శక్తులున్నాయి. ఒక శక్తి బలం రూపంలో ఉంటుంది. 'ఆటమ్' (atom) నుండి వెలువడి వచ్చేదాన్ని 'ఫోర్స్' (force) అంటారు. ఇది ప్రపంచమంతా, విశ్వమంతా వ్యాపించి ఉన్నది! విద్యుత్ రూపంలో విస్తరించి ఉంది! అదే మన శరీరాన్ని నడిపిస్తుంది! 'ఆటమ్' ని నడుపుతుంది! బ్రైన్‌ని నడిపిస్తుంది. ఈ శక్తితోనే రకరకాల పనులు చేయుటకు వినియోగించ బడుతుంది. ఇది పదార్థపు శక్తిగా ఉంటుంది. ఇక రెండవ శక్తి – అది ఆధ్యాత్మిక శక్తి దానినే మనం 'గాయత్రీ మహాశక్తి' రూపంలో చిత్రించుట జరిగింది! *(సశేషం)*

*అఖండజ్యోతి*

*అనువాదం: జి. చెన్నకేశవరావు*

## శ్రద్ధాంజలి



**జిల్లా వెంకట నారాయణ**

**జననం: 15-06-1939; మరణం: 01-11-2012**

*వరంగల్ జిల్లా వాసియైన శ్రీ వెంకట నారాయణ గారు ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో కార్యకర్తగా చేరి దేశ సేవలందించుతూ, సుశిక్షితుడైన దేశ పౌరునిగా ఎదిగారు. తద్వారా అనేకమంది సుశిక్షిత బావి భారత పౌరులను తయారుచేయుటలో కీలకపాత్ర పోషించారు. అట్లే గ్రామీణ ప్రజలకు వైద్య సేవలందించుటకై ఆర్.ఎమ్.పిగా శిక్షణ పొంది, గ్రామీణులకు ఉచిత వైద్య సేవలందించారు. కుటుంబ కలహాలు మొదలుకొని గ్రామీణుల మధ్య ఉత్పన్న మయ్యెడి కలహాలను, అత్యంత నేర్పుగా, ఓర్పుతో పరిష్కరించి వారికి తలలోని నాలుకలా మెదిలిన బహుముఖ ప్రజ్ఞాశీలి. తదుపరి గాయత్రీ పరివార్‌లో చేరి, చేతనా కేంద్రము, హైదరాబాదు శాఖ ద్వారా సమాజానికి, సంస్థకు బహుముఖ సేవలందించిన ఆదర్శ ధన్యజీవి. అట్టి వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాం.*

**గాయత్రీ చేతనా కేంద్రం, హైదరాబాద్**

**జీవించడం ఒక కళ**

నా వారితో నా మాట

# రండి, ఈ జ్యోతిని ఇంటింటికీ తీసుకువెళదాం

అఖండజ్యోతి పత్రిక ఈ సంవత్సరం వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్నది. ఇంతమంది పాఠకులతో, పరిజనులతో అలరారడమనేది పత్రికకు చాలా గర్వకారణమైన విషయం. (**ఈ పత్రికలలో వచ్చిన వ్యాసాలే తెలుగులో యుగశక్తి గాయత్రి పత్రికలో ఇవ్వబడుతున్నాయి.**) ఇంతమంది పాఠక పరివారముతో సుదీర్ఘ కాలం నుండి నిరంతరం ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా పత్రిక ప్రచురింపబడడానికి కారణం ఒక్కటే. అదేమిటంటే ఈ పత్రిక మహాకాలుని సంకల్పం, ఈశ్వరుని ఇచ్ఛ, దైవీప్రణాళిక. ఇలా ఒకే సత్యాన్ని మూడు వేరువేరు శబ్దాలతో మనం చెప్పుకుంటాము. ఈ వాక్యాలు వ్రాసే చేతులు మానవునివి కావచ్చు కానీ వాటిని నడిపించే చేతన మాత్రం ఇప్పటికి 75 సంవత్సరాలకు క్రిందట ఈ పత్రికను స్థాపించింది. ఇదంతా ఆ పరమ చేతనత్వం చేసిన తపస్సు యొక్క కాంతియే. అఖండజ్యోతి ఈ ప్రకాశము ద్వారానే ప్రజల మనస్సులను సంస్కరించేందుకు, వారిని ముందుకు తీసుకువెళ్ళ గలిగేందుకు ప్రేరణను అందించింది. అఖండజ్యోతిని చదివే పాఠక మహాశయులు, ఈ పత్రికను ఇంటింటికి చేరుస్తున్న సమర్పిత కార్యకర్తలు కూడా సరైన మార్గంలో ఉండి కర్తవ్యనిష్ఠతో నిరంతరం శ్రమించేవారివలె గర్వించవచ్చు.

ఈనాడు కుప్పలు తెప్పలుగా పత్రికలు ముద్రించబడుతున్న పత్రికా ప్రపంచంలో అఖండజ్యోతి తన ఉనికిని అసామాన్యరీతిలో నిలబెట్టుకుంటున్నది. పత్రికను చదివించడం ద్వారా పాఠకులకు మనోల్లాసాన్ని, వినోదాన్ని పంచడం అనేది ఈ పత్రిక లక్ష్యం కాదు. ప్రజల జీవితంలో ప్రాణమును నింపే ఆశయముతోనే ఈ పత్రిక సమస్త సాధనలను ఏకత్రితం చేసుకుంటున్నది. దీని పరిణామం కూడా ఈనాడు మనముందున్నది. కోట్లాదిమంది ప్రజలు నవయుగనిర్మాణము కొరకు ఎంతో ప్రాణప్రదంగా కలిసి వచ్చారు. ఒకవిధంగా చూస్తే వీరంతా ఈ పత్రికకు మానస పుత్రులు, పుత్రికలే. వీరి బలంతోనే కర్మనిష్ఠులైన యుగసైనికుల రూపంలో గాయత్రీపరివార్ నదుంబిగించి కార్యక్షేత్రంలో నిలబడ గలుగుతున్నది.

అఖండజ్యోతి వ్రాయడము, ప్రచురించడంతో ప్రారంభమైన పని అంతటితో ఆగలేదు. పాఠకులు అక్కడినుండి ప్రేరణను పొంది వారు మారడమే కాక ఇతరులను కూడా మార్చేందుకై ప్రచారాత్మక, నిర్మాణాత్మక కార్యక్రమాలు చేయుటలో నిమగ్నమై ఉన్నారు. వ్యక్తి నిర్మాణము, కుటుంబనిర్మాణము, సమాజ నిర్మాణములనే విస్తృతమైన సేవాక్షేత్రంలో వీరు తమదైన ముద్రను వేశారు. పదవి, అధికారము, గౌరవము, జాతి కుమ్ములాటలతో సతమతమౌతున్న ఈనాటిస్థితిలో అఖండజ్యోతి పాఠకులకు లక్ష్యమును గురించి తెలియచేసే మైలురాళ్ళవలె తమ బాధ్యతలను నవ్వుతూ, సంతోషంగా నిర్వహిస్తున్నారు. అఖండజ్యోతి పత్రిక వీరందరికి మానవీయ గౌరవమును నిలుపుకునేందుకై సర్వస్వమును సమర్పించగలిగే ఆలోచనా విధానము, సంస్కారములను అందించింది. వీటిని నింపుకున్న కర్మవీరులైన యుగసైనికులతో ఒక పెద్ద సైన్యం నిలబడింది. వీరు తమ క్రియా కలాపాలతో, తత్పరతతో దేశాన్ని మాత్రమే కాకుండా విశ్వ మానవతనే కుదిపివేశారు. ఈ పరివారాన్ని చూసి అఖండజ్యోతి చాలా సంతోషపడుతున్నది.

ఈ వజ్రోత్సవముతో పాటు మనమంతా మన లక్ష్యములో కొంత భాగాన్ని పూర్తి చేయగలిగాము. అయినా లక్ష్యం ఇంకా దూరంగా ఉంది. దీనిని చేరుకునేందుకై మనం 21వ శతాబ్ది అంతా ఉత్సాహంతో యాత్రలు నిర్వహించాలి. ఒకప్పుడు అఖండజ్యోతి అనేది ఒక ప్రచురణ మాత్రమే, కానీ తరువాత ఒక సంస్థగా రూపుదిద్దుకుంది. ఈనాడు అది యుగాంతరీయ చేతన రూపంలో ఎంతో గొప్ప బాధ్యతను నిర్వహించేందుకై చక్కగా తీర్చిదిద్దబడ్డ ఒక దేవపరివారము. కనుక ఇప్పుడు మనం అఖండజ్యోతిని క్రమశిక్షణతో కూడిన యుగసైనికదళముగా అభివర్ణించాలి. పృథ్విపై స్వర్గావతరణం అనే లక్ష్యాన్ని సాధించేంత వరకు మన లక్ష్యం పూర్తికాదు.

అఖండజ్యోతి పత్రికకు (యుగశక్తి గాయత్రి), మన మిషన్‌కు వసంతపంచమి జన్మదినము. ఇది మన దేవపరివార్‌కు అత్యంత ప్రేరణనిచ్చే పర్వదినము కనుకనే మిషన్‌కు సంబంధించిన మహత్వపూర్ణ నిర్ణయాలన్నీ ఈ రోజే తీసుకోబడతాయి. ఈసారి ఆ సంప్రదాయాన్ని మనం ద్విగుణీకృత ఉత్సాహంతో పాటించాలి. ఈసారి వసంతపంచమి ఫిబ్రవరి14 వతేదీన వచ్చింది. ఈ శుభదినాన్ని పురస్కరించుకొని అఖండజ్యోతి పత్రికకు వజ్రోత్సవం జరుపుకుంటున్నాము. ఈ విశిష్ట సందర్భాన్ని పురస్కరించుకొని అఖండజ్యోతి విశేషసంచికను అందిస్తున్నది. ఈ విశేష సంచికలో

**జీవితం మనలను ఎప్పుడు సర్దుకుపొమ్మని చెప్పదు**

అఖండజ్యోతి యొక్క 74 సంవత్సరాల యాత్రలో విశేష అనుభవాలను, సంస్మరణలను, సాధించిన ప్రగతి వివరాలను, ఎన్నడూ ఎవరికీ చెప్పబడని విషయాలన్నీ దీనిలో తెలియచేయ బడతాయి. ఏ విధంగా చూసినా ఈ విశేషసంచిక ప్రతి ఒక్కరు చదవి, దాచుకోవలసినదిగా ఉంటుంది. అందుచేత పరిజనులు ముందుగానే వారికెన్ని ప్రతులు కావాలో తెలియచేయగలరు. ఈ విశేషసంచికతో పాటు భవిష్యత్తులో పత్రికకు ఇవ్వబోయే రూపు రేఖలను గురించి కూడా కొంతపని చేయాలి. ఇప్పటివరకు ఈ పత్రికను ఒకరు లేదా ఇంట్లోని వారంతా కలిసి చదవుతుండి ఉంటారు. కాని ఇప్పుడు కొత్తగా ప్రణాళికలు వెయ్యాలి.

ఇందుకొరకు అనేక చోట్లా స్వాధ్యాయ మండలులు లేక అఖండజ్యోతి మండలులు (గాయత్రీ ప్రజ్ఞామండలి) ఏర్పాటు చేయాలి. వీటిద్వారా అఖండజ్యోతి (యుగశక్తి గాయత్రి) సభ్యులందరు నియమం ప్రకారం కలిసి సాధన, స్వాధ్యాయం, సత్సంగములతో పాటు అత్యవసర విషయములపై చర్చించేందుకై వీలు కలుగుతుంది. అందువల్ల వారానికి ఒకటి, రెండు రోజులు లేదా వారివారి వీలును బట్టి సమయాన్ని నిర్ధారించుకోవచ్చు. ఈ కార్యక్రమం ముందునుండి జరుగుతున్నప్పటికి ఇప్పుడు మరికొంత వ్యవస్థీకృతరీతిలో చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో స్కూలు, కాలేజీల, విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులను కూడా కలుపుకోవాలి. ఇందువల్ల వారిలో మంచి ఆలోచనలు పెంపొందడమే కాకుండా సమాజం పట్ల బాధ్యతాయుతమైన భావనలు కూడా బలపడతాయి. అంతేకాదు ఔపచారిక (కూడు, గుడ్డ, ఇతర అవసరాల) శిక్షణతో పాటు సంస్కారములనిచ్చే విద్యను నేర్చుకునే అవకాశం కూడా లభిస్తుంది.

అభినవ చేతనత్వమునందు ప్రాణమును నింపుటలో అఖండజ్యోతి, మిషన్‌కు వెన్నెముకవలె పనిచేసింది. ఇకముందు ఈ పత్రిక ద్వారా ఎన్నో పనులు సాధించవలసి ఉన్నది. ఈ పత్రిక పాఠకులు స్వాధ్యాయ, సత్సంగ సాధనలతో పాటు ఆత్మ నిర్మాణము, కుటుంబ నిర్మాణము, సమాజనిర్మాణము వంటి బాధ్యతలు కూడా నిర్వహిస్తారు. ఈ కారణంచేత పాఠకుల సంఖ్యను పెంచాలి. ఈ దిశగా మనం వేసే అడుగులన్నీ మిషన్‌కు మరియు పరమపావన గురుసత్తాకు మనమిచ్చే అసలైన భావభరిత శ్రద్ధాంజలిగా సమర్పితమౌతాయి. టోలీలు తయారుచేసి ఈ దిశగా ప్రయత్నాలు చేస్తే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం సభ్యులసంఖ్య ఖచ్చితంగా పెరుగుతుంది.

ఇది వజ్రోత్సవ సంవత్సరం కనుక ఈ ప్రయత్నాలు ఖచ్చితంగా చేయాలి. పెరిగిన ధరల కారణంగా కాగితం, ప్రింటింగ్, పోస్టేజీలకు అయ్యే ఖర్చు పెరిగినప్పటికి ఈ సంవత్సరం అఖండ జ్యోతి వార్షికచందా పెంచడం లేదు. మా పరిజనులు ఒక కార్యక్రమం తప్పక చేయాలి. ప్రతి ఒక్క అఖండజ్యోతి (యుగశక్తి గాయత్రి) సభ్యుడు పదిమంది చేత పత్రికను చదివింప చేయాలి. ఈ ప్రక్రియలో ఒకటి పదిగా చాలా సహజంగా మారుతుంది కనుక ఈ ప్రక్రియ చాలా ఉత్తమమైనది. పరిజనులు తమ కుటుంబము, తమ పరిధిలో తాము ప్రభావితం చేయగలిగే ప్రాంతాలన్నింటిలో ఎక్కడ మీకు మంచి ఆలోచనాపరులు ఉన్నారనిపిస్తే వారి వద్దకు వెళ్ళి పత్రికను అందించి వారు దాన్ని చదివాక తిరిగి తెచ్చుకునే ప్రక్రియను చేపడితే బావుంటుంది. కొద్దిపాటి వ్యవహారకుశలతను ప్రదర్శించగలిగితే ప్రతి అఖండజ్యోతి (యుగశక్తి గాయత్రి) సభ్యుని వెనుక పదిమంది ఉపపాఠకులు ఉంటారు. ఈ వజ్రోత్సవ సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఈ విధంగా ఉపపాఠకులను తయారుచేస్తామనే సంకల్పం తీసుకోండి.

వసంతఋతువు రాగానే మొక్కలు, వృక్షాలు చిగురు తొడిగి ఫలపుష్పాలనిస్తాయి. ఇప్పటినుండి మొదలు వసంతపంచమి వచ్చే లోపు అఖండజ్యోతి కుటుంబము కూడా ఉద్యానవనంవలె అత్యధికమైన ఫలాలను ఇవ్వాలని కోరుకుంటున్నాము. జరిగిన ప్రయత్నాల గురించి ఆలోచించకుండా జరగబోయే కార్యక్రమాలను గురించి ఒకరిని మించి మరొకరు బాగా చేయాలనే సంకల్పం ఉండాలి. వజ్రోత్సవ సంవత్సరాన్ని ఉల్లాసంగా పూర్తిచేసుకోవాలని ప్రతి ఒక్క పాఠకుని, పరిజనులను కోరుకుంటున్నాము.

*– అఖండజ్యోతి, డిశంబరు 2012*

*అనువాదం: శ్రీమతి వల్లీశ్రీనివాస్*

## దేవ మానవులు

*ఉదారుడైన మాఘుని వద్దకు ఒక యాచకుడు వచ్చి కూతురుకు వివాహం చెయ్యటానికి ఏదైనా సహాయం చెయ్యమంటాడు. తన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అతనికి సహాయం చెయ్యమని మనస్సు తహతహ లాడింది. నిద్రిస్తున్న భార్య చేతులకున్న రెండు బంగారు గాజులు తప్పించి ఇంట్లో ఏ విధమైన సంపద లేదు. మెల్లగా భార్య చేతికున్న ఒక గాజు తీస్తాడు. భార్య కన్నులు తెరచి, పరిస్థితి అర్థం చేసుకుని రెండవ గాజు కూడా తీసి ఇస్తూ "వివాహం ఒక్క గాజుతో ఎలా జరుగుతుంది? అంటూ యాచకుని సాదరంగా పంపుతుంది.*

– ప్రజ్ఞాపురాణం నుండి

**మానవతా విలువలను కాపాడుకుంటూ వ్యక్తిగత శ్రేయస్సుకు విలువ ఇవ్వాలి**



ఆరోగ్యమే మహాభాగ్యం - 26

# హోమియో వైద్య సేవ

## ప్రయాణాలలో వాంతుల నివారణకు హోమియో చికిత్స

కొందరికి ప్రయాణాలంటే అసలు పడవు. బస్సెక్కితే చాలు వాంతులు చేస్తూ ఉంటారు. ఈ సమస్యను ఎలా అధిగమించాలో తెలియక ప్రయాణాలు కూడా మానుకుంటుంటారు. అయితే దీనికి హోమియోలో చాలా మంచి మందులు ఉన్నాయి. బస్సులో, కార్లలో ప్రయాణం చేస్తున్నప్పుడు కొంతమందికి వాంతులు, వికారం, తల తిరగడం వంటి లక్షణాలు కలుగుతాయి. దీనిని మోషన్ సిక్‌నెస్ (motion sickness) అంటారు. కొందరికి షిప్ (Ship)లలో ప్రయాణించేటప్పుడు కూడా ఈ లక్షణాలు కనిపిస్తాయి.

**కారణాలు:** చలనంలో ఉన్న విషయం మెదడు ద్వారా మనకు వివిధ మార్గాలలో తెలుస్తుంది. ఈ సంకేతాలు కంటి ద్వారా, చెవి లోపలి భాగం ద్వారా, శరీరంలోని లోపలి కణజాలాల ద్వారా మెదడుకు చేరుతుంటాయి. నడిచేటప్పుడు ఈ మూడు మార్గాలు మెదడు ఆధీనంలో ఉంటాయి. బస్సులోగానీ, కారులోగానీ ప్రయాణిస్తున్నప్పుడు మెదడు ఈ మూడు మార్గాలను ఆధీనంలో ఉంచదు. ఉదాహరణకి కూర్చుని టివి చూస్తున్నప్పుడు ప్రయాణం చేస్తున్న ఈ దృశ్యం ఏదైనా వచ్చినప్పుడు నాడీ వ్యవస్థలో ఉండే మన కంటి మార్గం ద్వారా అది చలనం అని తెలియజేస్తుంది. కానీ చెవి లోపలి భాగం మాత్రం ఇది చలనం కాదని మెదడుకు తెలియజేస్తుంది. ఇలాంటి సందర్భంలో చలనం లేకపోయినప్పటికీ కొంతమంది మోషన్ సిక్‌నెస్‌కు గురవుతారు.

### హోమియో మందులు

**కాక్యులస్:** తలతిరగడం, వికారం, వాంతులు, తలనొప్పి, మెడనొప్పి, కళ్ళలో నొప్పి, ఆందోళన, సమయం నెమ్మదిగా గడుస్తున్నట్లు అనిపించడం. చల్లని నీటిని ఇష్టపడుతుండటం వంటి లక్షణాలు ఉన్నప్పుడు ఈ మందు ఉపయోగించవచ్చు.

**ఇపెకాక్:** ప్రయాణంలో ఉండే వస్తువులను చూసినప్పుడు వికారం, వాంతులు, తలనొప్పి, తలతిరగడం వంటి లక్షణాలు కలుగుతాయి. కంటినొప్పి, చిరాకు, దాహం తక్కువ. నోరు తడిగా ఉండటం వంటి లక్షణాలు ఉన్నవారు వాడదగిన మందు.

**బెల్లడోనా:** విమానాలలో ప్రయాణించే వారు వాడదగిన మందు. ఎయిర్‌సిక్‌నెస్, వికారం, వాంతులు, తలనొప్పి, తలతిరగడం, ఆందోళన, భయం, పెద్ద పెద్ద శబ్దాలను వినలేకపోవడం వంటి లక్షణాలతో బాధపడుతున్నప్పుడు ఈ మందు ఉపయోగించవచ్చు.

**ఐరిస్‌వర్స్:** ప్రయాణంలో ఉన్నప్పుడు, వస్తువులను చూసినప్పుడు తలనొప్పితోపాటు వికారం, వాంతులు, కళ్ళు మసకగా కనిపించడం, చెవిలో రణగొణ ధ్వని వినిపించడం, తలతిరగడం, ఆకలి తక్కువగా ఉండటం వంటి లక్షణాలున్నట్లయితే సూచించదగిన మందు ఇది.

**కోనియం:** పడుకున్నా తలతిరగడం, తలనొప్పి, వికారం, వాంతులు, తిన్న తరువాత సమస్య ఎక్కువ కావడం, కళ్ళు మసకగా కనిపించడం, చెవులు సరిగ్గా వినిపించకపోవడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు వాడదగిన ఔషధం.

**బ్రయోనియ:** కొంచెం కదిలినా సమస్య ఎక్కువ కావడం, దాహం ఎక్కువగా ఉండటం, మలబద్ధకం, చిరాకు, ఆందోళన, వికారం, వాంతులు, మత్తుగా అనిపించడం, తిన్న తరువాత కడుపు సెన్సిటివ్‌గా అనిపించడం వంటి లక్షణాలు కనిపించినట్లయితే ఈ మందు వాడవచ్చు.

**పెట్రోలియం:** తలనొప్పి, తలతిరుగడం, సముద్రంలో ప్రయాణించేటప్పుడు వికారం, వాంతులు కావడం, కారులో ప్రయాణించేటప్పుడు ఇవే లక్షణాలు కనిపించడం, తలబరువుగా, మొద్దుబారినట్లు ఉండటం, చిరాకు, చలికాలంలో సమస్య అధికం కావడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే ఈ మందు ఉపయోగించ వచ్చు.

**ప్లాటినా:** తలనొప్పి భరించలేనంతగా రావడం, తలపట్టేసినట్లు ఉండటం, మొద్దుబారినట్లుండటం, వస్తువులు ఉన్న దానికంటే చిన్నగా కనిపించడం. చెవిలో రణగొణ ధ్వని వినిపించడం, వికారం, వాంతులు, ఆందోళన, చెవి మొద్దు బారినట్లు అనిపించడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు ఈ మందు వాడవచ్చు. ముఖ్యంగా స్త్రీలకు ఇవ్వదగిన ఔషధం.

**ఆర్నికా:** శరీరమంతా నొప్పులు, తల, మెదడు పట్టేసినట్లు ఉండటం, కండరాలలో నొప్పి, రుమాటిజమ్, సున్నిత స్వభావం, పడుకుంటే సమస్యలు తక్కువ కావడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు ఈ ఔషధం వాడవచ్చు.

**నివారణ:** కారులో కూర్చున్నప్పుడు ముందు సీటులో కూర్చోవాలి. దూరంగా ఉండే ప్రదేశాలను చూస్తూ ఉండాలి. ప్రయాణంలో ఉన్నప్పుడు వెనక సీట్లలో కూర్చోవడం, చదవడం చేయకూడదు. ఘాటుగా ఉండే వాసనలు, మసాలా పదార్థాలను, నూనె పదార్థాలను ప్రయాణానికి ముందు తీసుకోకూడదు. ప్రయాణం చేయాల్సి వస్తే వైద్యులు సూచించిన మందులు వాడాలి.


సలహాల కొరకు సంప్రదించవల్సిన చిరునామా

**డా॥ టి. నీలవేణి,** బి.హెచ్.ఎమ్.ఎస్.
ఆర్.ఎన్.జి. అడ్వాన్స్‌డ్ హోమియో క్లినిక్,
ఇ.నెం. 3-211, యశోద గార్డెన్స్ దగ్గర, శాంతినగర్,
కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500 072.
ఇ-మెయిల్: drneelaveni@gmail.com


*ఈ శీర్షిక హోమియో వైద్య విధానం మీద అవగాహన పెంచుకోవడానికే. దయచేసి స్వంత వైద్యం ప్రయత్నించవద్దని మనవి.*

వృద్ధాప్యం శరీరానికే కాని మనస్సుకు కాదు

వార్తలు

# రాష్ట్రంలో జరిగిన వివిధ కార్యక్రమాలు

## పొన్నూరులో

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగఋషి పండిత శ్రీరామశర్మ ఆచార్య, వందనీయ మాతాజీ భగవతీదేవిశర్మ గార్ల సూక్ష్మ సంరక్షణలో పొన్నూరు గాయత్రీ మందిరము నందు కార్తీక మాస శుభ సందర్భమున తేది 25.11.2012 ఆదివారము నాడు గాయత్రీ లక్ష కుంకుమార్చన, చీరాల వాస్తవ్యులు శ్రీ డి.వి.ఆర్. మూర్తి గారి ఆధ్వర్యమున, తెనాలి వాస్తవ్యులు శ్రీ బొమ్మిశెట్టి నరసింహరావుగారు, వారి సతీమణి శ్రీమతి వరలక్ష్మిగార్లు కుటుంబ సమేతముగా సామూహిక లక్ష కుంకుమార్చన జరిపించినారు. పొన్నూరు గాయత్రీ పరివార్‌వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 54 మంది దంపతులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో

నవంబరు నెలలో విస్తారంగా కురిసిన వానల వల్ల, నీలం తుఫాను వల్ల కష్టాలపాలయిన వారిని ఆదుకోవటంలో తమ వంతుగా విశాఖపట్నం గాయత్రీ పరివార్ పది క్వింటాళ్ళ బియ్యం, వంద కిలోల కందిపప్పు, చింతపండు, 600 కొత్త దుప్పట్లు, బ్రెడ్, బిస్కట్ పాకెట్లు, 300 జతల పాత బట్టలు సమీకరించి మూడు వ్యాన్లలో బయలుదేరి విశాఖ జిల్లా, ఎస్.రాయవరం మండలంలోని పిట్టపాలెం గ్రామం, మత్స్యకార కాలని, బ్రాహ్మణ అగ్రహారం, లింగరాజుపాలెం, ఎస్.సి. కాలనీలలో బాధితులను గుర్తించి సహాయ సామాగ్రిని వారి వారి ఇళ్ళ దగ్గరే అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ అవతారంరాజు, హేమచంద్ర రావు, డా॥ ఉమేష్, అరుణ్‌సింగ్‌గార్ల నేతృత్వంలో శ్రీ సింహాచలం, బంధం కృష్ణ, మోహన్, విజయేంద్రరెడ్డి, మహేష్, శ్రీమతి రాజేశ్వరమ్మ, వసంత కుమారి, రాజ్యలక్ష్మి, శారద, తారకేశ్వరి, పూసం, లీలావతి, భారతి, విజయశాంతి, శ్రీ ధన్‌జీభాయి పటేల్, ప్రవీణ్‌భాయి పటేల్, కె.ఆర్.శర్మ, సంజయ్‌సింగ్, జగదీశ్ అశోఫా, పాత్రికేయ సోదరులు విష్ణు, సత్యనారాయణ, గోవిందరావుగార్లు ఇతోధికంగా సహాయాన్ని అందించారు.

## కోవూరులో

09.12.2012న నెల్లూరు జిల్లా కోవూరు వశిష్ఠ పాఠశాలలో 24 కుండీల గాయత్రీ మహాయజ్ఞము నిర్వహించడమైనది. పాఠశాల కరస్పాండెంట్ కోడూరు రాధికారెడ్డిగారి సౌజన్యంతో నెల్లూరు గాయత్రీ పరివార్ వారి ఆధ్వర్యంలో శ్రీమతి టి.లక్ష్మిభవాని మరియు బి.సురేఖరాణి గారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సుమారు 800 మంది పరిజనులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా మూడు వేల రూపాయల సాహిత్య విక్రయం జరిగింది. యజ్ఞంలో ఉన్న శాస్త్రీయతను, యజ్ఞ కర్మకాండ వెనుక ఉన్న భావనలను సవివరంగా వివరించడం వలన ప్రభావితులైనటు వంటి అనేక మంది వ్యక్తులు నిత్యము గాయత్రీ జపము చేయుటకు సంకల్పం తీసుకున్నారు.

## విజయనగరం జిల్లాలో

2012 నవంబర్ 21న 24 కుండముల గాయత్రీ మహా యజ్ఞము జి.యం.వలస గ్రామంలో కురుపాం గాయత్రీ పరివార్ సారథ్యంలో నిర్వహింపబడినది. దీనిలో శ్రీ శంకరరావు, గురుమూర్తి, గోవిందరాజులు, వెంకటనాయుడు, గణేశ్, సింహా చలం, సోములు, గుంపస్వామి మున్నగువారు పాల్గొన్నారు.

2012 నవంబర్ 24, 25 తేదీలలో పార్వతీపురంలో 54 కుండముల గాయత్రీ మహాయజ్ఞాన్ని గాయత్రీ పరివార్ పార్వతీపురం మరియు కురుపాం శాఖల వారు శాంతికుంజ్ ప్రతినిధి శ్రీ ఉమేష్ శర్మ దంపతుల సారథ్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. దక్షిణ భారత గాయత్రీ పరివార్ ప్రధాన సంచాలకులు శ్రీ అశ్విని సుబ్బారావు ప్రధాన వక్తగా పాల్గొని పరివార్ సభ్యులను ఉత్తేజ పరుస్తూ మార్గనిర్దేశనం గావించారు. దీనిలో సారిపల్లి శివరావు దంపతులు, రామ్మోహనరావు, ఉమా మహేశ్వరరావు, ఈశ్వరస్వామి, వెంకయ్యనాయుడు, ఆదినారాయణ, శంకరరావు, గురుమూర్తి, కోటేశ్వరరావు మున్నగువారు పాల్గొన్నారు.

2012 నవంబర్ 30న హెచ్.కారాడవలస గ్రామంలో ఉదయం పంచకుండీ గాయత్రీ యజ్ఞం, సాయంత్రం 1008 దీపాలతో దీపయజ్ఞం చేశారు. శ్రీయుతులు చంద్ర లక్ష్మీకాంతం, ప్రభావతి, సావిత్రి, లత, జయమ్మ, రమణమ్మ మొదలగువారు సహాయ, సహకారాలందించారు.

## హైదరాబాదులో

సీనియర్ సిటిజెన్స్ కౌన్సిల్ ప్రాంగణము, సంజీవరెడ్డినగర్‌లో 03.12.2012న పంచకుండీ గాయత్రీ యజ్ఞము గాయత్రీ ప్రజ్ఞామండలి, సంజీవరెడ్డినగర్ వారి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యజ్ఞ నిర్వహణలో శ్రీ హనుమంతరెడ్డి దంపతులు మరియు కౌన్సిల్ సభ్యులు పూర్తి సహాయ సహకారములను అందించారు. శ్రీయుతులు వాలయ్యపంతులు, మల్లిఖార్జునగార్లు యజ్ఞ క్రతువును నిర్వహించారు.

**ఒక మంచి వ్యాపకం జీవితంలో కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది**